ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50




శుక్రవారం న్యూఢిల్లీలో ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు ఫొగట్, బజరంగ్ పునియా - '5'లో



### శుభాకాంక్షలు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీశ్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 9వ తేదీ సోమవారం

# బుడమేరును పరిష్కరిస్తా

## కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేం..


తెలుగురాష్ట్రాలకు రూ.3,300 కోట్లు

నిధులపై ఎలాంటి సమాచారం లేదు

వరదనష్టంపై నివేదిక సిద్ధమవుతోంది

బుడమేరు వరద గత ప్రభుత్వ తప్పిదమే

ఇంటింటికి నిత్యావసరకిట్లు అందిస్తున్నాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ.సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చోటు చేసు కున్న విపత్తుపై కేంద్రం అత్యవసరంగా స్పందించి సహాయక చర్యలను అందిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర చరిత్రలోనే కేంద్రం ఇంత త్వరగా వరదలు విలయతాండవం చేసిన పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్ స్పందించి స్వయంగా పరిస్థితులను గమనించారన్నారు.కేంద్ర సహాయచర్యల బృందం ఎంతో త్వరగా రాష్ట్రంలో పర్యటించిందన్నారు.వెంటనే సహాయక చర్యలను అందించడానికి కేంద్రం అంగీకరించిందన్నారు.అయితే కేంద్రం తెలుగు రాష్ట్రాలకు కలిపి రూ.3300కోట్లు విడుదల చేసిందనడంపై స్పష్టత లేదన్నారు.అధికారిక ప్రకటన లేదన్నారు.బుడమేర్లు గండ్లు పూడ్చాలి అదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.వరద ప్రాంతాల్లో సహయక చర్యలపై అన్ని విధాల దృష్టి సారించామన్నారు,వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరదల వల్ల రాష్ట్రంలో 28 మంది చనిపోయారు.ఇళ్ళలో సామాగ్రి నష్టానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నాం తెలుగు రాష్ట్రాలకు కేంద్రం సాయంపై ఇంకా సమాచారంలేదన్నారు. కేంద్రానికి ఇంకా ప్రాథమిక నివేదికలే పంపలేదు.వరద నష్టంపై అంచనాపై శనివారం ఉదయం ప్రాథమిక నివేదిక పంపుతామన్నారు.బాధితులకు సాయంపై కేంద్రంతో మాట్లాడుతున్నాం,ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్ని పరిశీలించామన్నారు. ప్రస్తుతంపైనుంచి ప్రవహం రావడం లేదు.ముంపు ప్రాంతాలన్ని పరిశీలించాను, ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది.ముందు బుడమేరు గండ్లుపూడ్చాలి. ఇదే మాలక్ష్యం, బుడమేరు మూడోగండిని పూడ్చేందుకు >>2



బుడమేరు ముంపులో రాయనపాడు

## ఇంకా తగ్గని ఉధృతి

### బుడమేరు గండిపనులు స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పరిధిలోని అనేక కాలనీల్లో ఇప్పటికీ వరద ఉధృతి తగ్గలేదు. కొన్నిచోట్ల ఇళ్లలోకి వచ్చిన నీరు వెనక్కి తగ్గినా, వీధులు కాల్వలను తలపిస్తున్నాయి. అధిక శాతం జనం ఇళ్లకే పరిమితమయ్యారు. కొత్త రాజ రాజేశ్వరి పేటలోని పేదలు నివసించే కాలనీల్లో మోకాలి లోతులో నీరుంది. పలు అపార్ట్‌మెంట్లు, దుకాణ సముదాయాల చుట్టూ వరద చేరి, బయటకు రాలేకపోతున్నారు. చాలా కుటుంబాల వారు గ్రౌండ్‌ఫ్లోర్ ఖాళీ చేసి పై అంతస్తుల్లో గడుపుతున్నారు. వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు సిబ్బంది యత్నిస్తున్నా, ఇళ్లలోంచి బయటకు రావడం లేదు. సుందరయ్య నగర్, రాజీవ్‌నగర్, వుడాకాలనీ, నందమూరినగర్ కొత్త రాజరాజేశ్వరీపేట, భారత్‌మాతాకాలనీ, కండ్రిక, పాయకాపురం, డాబాకొట్టుసెంటర్ తదితర ప్రాంతాల్లోని వీధుల్లో గురువారం కూడా మంపు తీవ్రత తగ్గలేదు. తమ్మినదుర్గానగర్ నుంచి కొత్త రాజరాజేశ్వరి పేట మార్గంలో ట్రాక్టర్లు, పొక్లెయిన్లు, లారీలపై తప్ప, ద్విచక్ర వాహనాలపై వెళ్లే పరిస్థితి లేదు. నగర శివారు రాయనపాడు వద్ద బుడమేరు ఉధృతి మళ్లీ పెరిగింది. గురువారం రాత్రి 10 గంటల నుంచి గ్రామంలోకి వరద తాకిడి ఎక్కువైంది. దీంతో అక్కడి ఇళ్లు నీట మునిగాయి. రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ట్రాక్‌ల పైకి వరదనీరు చేరింది. బుడమేరు వరద ప్రవాహంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. విజయవాడ నగరాన్ని అతాకుతలలం చేసిన బుడమేరు ముంపు పనుల జలవ >>2

## సహాయ పనులకు బృందాలుగా వెళ్లండి



### అధికారులను ఆదేశించిన డి.సి.ఎం పవన్ కల్యాణ్

### వరద సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచన

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ వరద ముంపు ప్రాంతాల్లో సాగుతున్న సహాయక చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ముంపు ప్రభావంతో ఉన్న గ్రామాలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం, బృందాలుగా వెళ్లి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుద్య నిర్వహణ చేయడంతోపాటు ఎక్కడా నీరు నిలిచిపోకుండా చూడాలని స్పష్టం చేశారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లించడంతోపాటు , డ్రైనేజీలు శుభ్రం చేసి నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. తాగు నీటి సరఫరాల్లో క్లోరినేషన్ ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజారోగ్య విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ రోజు సాయం త్రానికి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



### ప్రముఖ కవి, సినీ రచయిత

## వడ్డేపల్లి శ్రీకృష్ణ కన్నుమూత

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ప్రఖ్యాత కవి, లలిత సినీగేయ రచయిత, సాహితీవేత్త డా. వడ్డేపల్లికృష్ణ ఇకలేరు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు. 1949 జూలై 30న సిరిసిల్లాలో జన్మిం చారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో స్థిరపడ్డారు. 1964 నుండి సాహితీ ప్రస్థానం కొనసాగిస్తూనే ఉన్నారు. సినిమా పాట పద్యం గేయం గజల్స్ విమర్శ వంటి అనేక ప్రక్రి యల్లో చివరిదాకా శ్రమిస్తూనే ఉన్నారు. వృత్తి రీత్యా పోస్టల్ శాఖలోప ఉద్యోగం ఆరంభించి 1978లో తెలుగు లలితగీతాలపై పరిశోధన చేశారు. 1980లో పిల్ల జమీందార్ సినిమాలో పాటల రచయితగా అనేక సినిమాలకు పాటలు రాశారు. సినిమాలకు దర్శకత్వంకూడా చేశారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం లఘుచిత్రానికి అంతర్జాతయ గుర్తింపు, పలు పురస్కారాలు లభించాయి. బతుకమ్మ, రామప్ప రామణీయంలాంటి లఘు చిత్రాలకు నంది పురస్కారాలు లభించాయి. రెండు రోజుల క్రితమే తెలుగు రాష్ట్రాల సినీ రచయితల సంఘం ఆయన్ని జీవితసాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించింది. ఇటీ వల అమెరి కాలో అటాతదితర వేడుకల్లో పాల్గొని ఆరోగ్యం దెబ్బతినడంతో హైదరాబాద్‌కు >>2

## ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఎగువ నుండి వస్తున్న భారీ వరద నీరుకు ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద 12.30 అడుగులకు నీటిమట్టం >>2

## బాధితులకు కిట్ల పంపిణీ

### వర్షం ఉన్నా అందరికి అందిస్తాం: మంత్రులు నాదెండ్ల, అచ్చెన్నాయుడు, దుర్గేష్



వరద బాధితులకు పంపిణికి నిత్యావసర వస్తువుల కిట్‌లను తీసుకుని వెళ్తున్న వాహనాల ప్రారంభకార్యక్రమంలో రాష్ట్రమంత్రులు నాదెండ్ల మనోహర్,అచ్చెన్ననాయుడు,కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితులందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్రమంత్రులు నాదెండ్ల మనోహర్, కింజరపు అచ్చెన్ననాయుడు, కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోంది, వరద ప్రభావిత ప్రాంతాల వారికి ఇంటింటికి నిత్యావసరవస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు నుంచి నిత్యావసర సరుకులు పంపిణీని మంత్రులు ప్రారంభించారు.వీటిని పంపిణీకి తీసుకుని వెళ్తున్న వాహనాలను వారు పచ్చజెండా ఊపి ప్రారంభించారు.వరద ముంపు ప్రాంతాల్లో బాధితులందరికి నిత్యావసరవస్తువులను అందిస్తామని మంత్రులు తెలిపారు.ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు పంపిణీ నూరు శాతం జరిగే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు,కేజీ పంచదార,లీటరు పామాయిల్ సరుకులతో కిట్‌లె బాధితులకు అందిస్తామన్నారు.వర్షం ఉన్నా పంపిణీకి ఇబ్బంది లేకుండా ప్రతి బాధితునికి నిత్యవసర వస్తువులు అందుతాయన్నారు.విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాలన్నింటిలోను పర్యటించామన్నారు.బాధితులకు సహయక చర్యలను అందించినట్లు వివరించారు.అందరి పరిస్థితిపైన,ప్రాంతాల వారిగా అవగాహన ఉందన్నారు.చాలా ప్రాంతాలకు వరద ఉన్న సమయంలో ఆహర పదార్ధాలను డ్రోనుల ద్వారా అందిం చామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆరురోజులవుతున్నా, ఇప్ప టికి వరద సహయక చర్యలను నిద్రాహరాలు మాని పర్య వేక్షిస్తున్నారు.ఆయన వరద బాధితుల పరిస్థితిని గమనించి తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారన్నారు.అయినప్పటికి గాంభీర్యంగా ఉంటూ వరద సహయక చర్యలను పర్యవేక్షిసప్తున్నారు,భద్రతా సిబ్బంది వద్దన్న వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థత ఉండి కూడా వరద సహయక చర్యలను సమీక్షిస్తు న్నారన్నారు.ఈకార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్(చిన్ని)తదితరులుపాల్గొన్నారు. **ప్రతి ఇంటికి మందుల** >>2



ముంపులో ఉన్న కొల్లేరు ప్రాంతం

## ముంపులో కొల్లేరు గ్రామాలు

### లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

### పెరుగుతున్న నీటిమట్టంతో ప్రమాద ఘంటికలు

**కైకలూరు/ఏలూరు,సెప్టెంబర్,6 ప్రభాతవార్త:** బుడమేరు,తమ్మిలేరు గోదావరి వశిష్ట ఉప్పుటేరు ఇప్పుడు కొల్లేరు వరుసగా ఒకదాని వెంక ఒకటి జనాన్ని భయపెడుతున్నాయి.గత రెండు రోజులుగా కొల్లేరు 3.5 అడుగుల నీటిమట్టం పెరిగి కొల్లేరు గ్రామాల్లోకి వరద నీరు వేగంగా చేరుతోంది. దీంతో కొల్లేరు గ్రామాల్లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.కొల్లేరు ఏలూరు మధ్య ప్రధాన కొల్లేరు రహదారులు వరద నీటిలో ఉన్నాయి. కొల్లేరు గ్రామాలకు ప్రధాన రహదారికి మధ్యలో సంబంధాలు తెగిపోవడంతో పడవే ప్రధాన రవాణా సాధనంగా మారింది.ఆక్వా రైతులు గజజగజలాడుతున్నారు. ఎప్పటికప్పుడు వరదలు వర్షాలు అల్పపీడనాలు మీదపడటంతో అధికారులు కూడా ఏమి చెయ్యాలో తెలియడం లేదు. ఒకవైపు సాయం మరోవైపు తమ >>2

## వరదలకు గురై 33 మంది మృత్యువాత

### నాలుగు జిల్లాల్లో అపార పంటనష్టం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వరదలు అనుహ్యంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగించాయి.శుక్రవారానికి ప్రకృతివిపత్తులశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి 33 మంది వరదలకు మరణించారు. ఇద్దరు గల్లంతయ్యారు. ఎక్కువ ప్రాణనష్టం ఎన్టీఆర్ జిల్లాలో జరిగింది.ఈ ఒక్క జిల్లాలో 25 మందిమరణించారు.ఇద్దరు గల్లంతయ్యారు. గుంటూరు జిల్లాలో అయిదుగురు.పల్నాడు ఒకరు మరణించారు.విజయవాడ నగరంలో 9మందిమరణించారు.62424కోళ్ళు,420 పాడి పశువులు మరణించాయి., ఇక131 పవువైద్య శిబిరాలు నిర్వహించి,15092 పశువులకు వ్యాక్సిన్ వేసారు.170పైగా వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉపనదులు మున్నేరు రైతులను >>2

## పాస్‌పోర్టు అంశంపై హైకోర్టులో జగన్ పిటిషన్

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ఏపీ హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

జగన్ లండన్ టూర్ కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినట్లు కోర్టుకు పిటిషనర్ న్యాయవాది తెలిపారు. విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని పాస్ పోర్ట్ కార్యాలయం చెప్పింది. ఎన్‌ఓసి తీసుకోవాలని జగన్‌కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. దీంతో పాస్ పోర్టుకు ఎన్‌ఓసిసి ఇవ్వాలిని పిటిషనర్ కోరారు. ఈ అంశంలో తదుపరి విచారణను హైకోర్టు సామవారానికి వాయిదా వేసింది.






కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ

# ముంపులో కొల్లేరు గ్రామాలు

>> ప్రాంతంలోనే సాయం కోరుతున్న చేతులు ఎలా ఒత్తిడి పెరిగింది. గోదావరి వరద గంట గంటకుపెరగడంతో లంక గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అటు కొందరు ఇటు కొందరు పరిగెట్టక తప్పడంలేదు.పశ్చిమ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమ జిల్లాలోని కొల్లేరు ముంపు ప్రాంతాలను గోదావరి లంక గ్రామాలను పరిశీలిస్తున్నారు. ఉప్పుటేరులో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న గుర్రపుడెక్క,తూడులను యుద్ధ ప్రాతిపదికన శుక్రవారం సాయంత్రంలోగా తొలగించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కైకలూరు మండలం సోమేశ్వరంలో శుక్రవారం ఉప్పుటేరులో వరద ఉధృతిని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, ఇరిగేషన్, రెవెన్యూ,వ్యవసాయ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఉప్పుటేరులో వరద ప్రవాహ స్థితి, గుర్రపుడెక్కను సుమారు 500 మీటర్ల మేర డ్రోన్ల ద్వారా కలెక్టర్,ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు నుండి వరద నీరు ఉప్పుటేరు ద్వారా వెళ్లేందుకు గుర్రపుడెక్క అడ్డంకిగా ఉండడంతో వరద నీటి కారణంగా కొల్లేరు ప్రాంతంలోని పలు గ్రామాలలో వరద నీటి ముంపు నుండి ఇంకా బయటకు రాలేదన్నారు. గురువారం కొంతమేర గుర్రపుడెక్క తొలిగించినప్పటికీ గుర్రపుడెక్క ఉప్పుటేరు సోమేశ్వరంలోని రైల్వే ట్రాక్ వద్ద నిలబడిపోవడంతో వరదనీటి ప్రవాహం వేగంగా సాగడంలేదన్నారు. దీని కారణంగా కొల్లేరు గ్రామాలలో వరద నీరు తగ్గడంలేదని అ దృష్ట్యా అత్యవసరంగా మరిన్ని ప్రొక్లెయిన్లను ఏర్పాటుచేసి యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్కను తొలగించాలని ఇరిగేషన్,రోడ్లు భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమీక్షిస్తున్నారని ఈ రీత్యా సాయంత్రంలోగా గుర్రపుడెక్కను తొలగించాలన్నారు.

**కలెక్టర్,ఎస్పీకి తృటిలో తప్పిన ప్రమాదం:** సోమేశ్వరం రైల్వే ట్రాక్ వద్ద నిలిచిపోయిన గుర్రపుడెక్కను,వరద నీటి ఉధృతిని పరిశీలించేందుకు ట్రాక్టర్‌పై రైల్వే ట్రాక్ వరకు వెళ్లి రైల్వే ట్రాక్‌పై నుండి ఉప్పుటేరును పరిశీలించే సమయంలో అకస్మాత్తుగా రైల్వే ట్రాక్‌పైకి బొకారో ఎక్స్‌ప్రెస్ రావడంతో రైల్వే సిబ్బంది కలెక్టర్,ఎస్పీ,సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ట్రాక్ పక్కన ఉన్న స్థలంలో కలెక్టర్,ఎస్పీ ఉండడంతో ప్రమాదం తప్పింది.కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎన్ఎస్.కె.ఖాజావలి,ఇరిగేషన్ ఎస్ఈ సిహెచ్ దేవప్రకాష్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,డిఎస్పీలు డి.శ్రావణ్ కుమార్,జయసూర్య, తహశీల్దార్ ఉదయ భాస్కర్,కైకలూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ బి.కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

# వరదలకు గురై 33 మంది మృత్యువాత

>> కడగండ్ల పాలు చేసాయి.కృష్ణా,ఎన్టీఆర్ఆర్,గుంటూరు.ఏలూరు జిల్లాల ప్రాంతాల్లో అపారపంట నష్టం జరిగింది.వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత పరిశీలిస్తే రైతు గుండె తర్కుపోయే పరిస్దితులు కన్పిస్తున్నాయి. ఎన్నడులేని రీతిలో కృష్ణా,మున్నేరు .కట్టలేరు.వైరా,ఏనుగువాడు,నల్లవాగుల ముంపులో పంట పొలాలు పూర్తి ధ్వంసమయ్యాయి. ప్రభుత్వ లెక్కల మాట అటుంచితే రైతులు చెబుతున్న సమాచారం మేరకు మాగాణిపైరు 2.50లక్షల హెకార్టుల్లో దెబ్బతింది.మున్నేరు ముంపుకు గురైన తెలంగాణా జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి ఎన్టీఆర్ జిల్లా అంతట పంట చేలు దారుణంగా దెబ్బతిన్నాయి.

ఆకుకూరతోటలు,టమోటో,మిర్చి,వంగ,బెండ తోటలు వేల ఎకరాలు వరద నీటి మునిగి కుళ్ళిపోతున్నాయి.ఈ సీజన్ ఆరంభంలోనే పునాస పంట దారుణంగా దెబ్బతిని బావురుమన్న ఎన్టీఆర్ జిల్లా మెట్టరైతుకు ఈ వరదలు శాపంగా మారాయి. అలుగులు బారిన చెరువులు,కట్టలు తెగిన తటాకాలు రైతును గోడుమని విలపించే విధంగా చేసాయి.పసుపు,జొన్న,మొక్కజొన్న పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి.ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లింది.బంటుమిల్లి, కైకలూరు. కలిదింది. గన్నవరం తదితర ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 623177
2nd Prize Rs.7000/- 11637
3rd Prize Rs.3500/-
09438 21317 31491 33530 42498
51268 62409 84523 97697 97885
4th Prize Rs.200/-
0209 0274 3035 3117 3835
4398 6697 6779 7080 9700
5th Prize Rs.100/-
0001 0040 1632 1900 2634
3050 5008 6402 6849 7641
6th Prize Rs.50/-
0046 1276 4444 5970 7471 8176
0060 1411 4541 6048 7658 8755
0074 1471 4753 6133 7679 8915
0197 1588 4819 6147 7709 8940
0270 1771 4866 6152 7809 8964
0379 2577 4885 6214 7811 8981
0440 2631 4915 6232 8025 9039
0545 3072 4966 6244 8076 9052
0573 3139 5007 6246 8167 9086
0870 3148 5083 6700 8212 9196
0907 3263 5159 6701 8263 9515
1157 3384 5177 6937 8282 9522
1158 3420 5194 6964 8393 9654
1192 3778 5209 6975 8478 9822
1242 3791 5257 7036 8480 9864
1247 3840 5557 7116 8496
1252 4268 5624 7181 8592

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 714007
2nd Prize Rs.7000/- 48372
3rd Prize Rs.3500/-
03404 06735 15847 29506 36135
38581 38758 52841 61353 88041
4th Prize Rs.200/-
1204 2349 2995 4355 4771
6285 6876 7362 9514 9749
5th Prize Rs.100/-
0596 2076 2176 3288 6265
7201 8915 8960 9325 9742
6th Prize Rs.50/-
0048 2041 3754 5167 6518 8312
0137 2073 3820 5168 6712 8321
0446 2201 3993 5193 6750 8395
0567 2206 4056 5325 6961 8603
0620 2368 4288 5515 6966 8873
0812 2537 4298 5593 7015 8987
0859 2612 4420 5688 7054 9038
0882 2621 4437 5691 7134 9156
0967 2672 4451 5810 7139 9172
1011 2719 4472 5811 7342 9270
1112 2891 4500 5981 7379 9388
1153 2970 4506 6012 7452 9508
1313 3031 4547 6047 7484 9743
1398 3061 4605 6086 7491 9829
1580 3163 4759 6164 8003 9901
1865 3525 4762 6269 8197
1645 3668 4981 6517 8275

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 791203
2nd Prize Rs.7000/- 38287
3rd Prize Rs.3500/-
02188 10550 11533 11695 25079
31824 34139 76024 79365 82613
4th Prize Rs.200/-
0301 1552 1910 3214 4091
4896 5019 6023 6504 9838
5th Prize Rs.100/-
1406 1509 1900 1974 2013
2926 2967 4170 6309 9671
6th Prize Rs.50/-
0147 1995 3917 5392 6839 8692
0149 2317 3948 5461 6841 8782
0230 2319 3963 5492 7019 8819
0371 2711 4038 5613 7142 8854
0419 2745 4209 5614 7190 9009
0458 3150 4217 5625 7495 9190
0805 3187 4315 5758 7720 9249
1168 3338 4334 5790 7763 9258
1303 3662 4346 5904 7834 9321
1317 3666 4391 6008 7836 9428
1618 3741 4975 6222 8108 9477
1691 3786 5051 6307 8252 9527
1743 3821 5141 6548 8313 9959
1872 3866 5183 6571 8322 9997
1938 3908 5193 6647 8486
1967 3909 5297 6750 8548

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 326101
2nd Prize Rs.7000/- 91149
3rd Prize Rs.3500/-
06815 11132 32006 40287 69231
70802 71611 75988 80674 88381
4th Prize Rs.200/-
0104 0209 1032 2555 2615
2861 3054 8092 8294 8370
5th Prize Rs.100/-
0445 1470 2577 4300 4826
5559 5881 7359 8303 9648
6th Prize Rs.50/-
0073 2225 3518 5092 6750 8106
0100 2240 3568 5163 6751 8111
0275 2390 3606 5236 6775 8223
0338 2468 3674 5377 6849 8256
0340 2484 3747 5507 6888 8281
0473 2506 3779 5717 6912 8346
0562 2521 3852 5847 7066 8512
0926 2562 4133 5892 7069 8776
1042 2578 4173 6098 7075 8784
1229 2725 4209 6131 7134 9072
1249 2860 4246 6203 7281 9409
1272 2872 4305 6285 7296 9429
1381 2911 4443 6304 7377 9505
1434 2985 4615 6366 7705 9595
1466 2988 4902 6436 7797 9904
1799 3256 4952 6515 7833
1965 3303 5056 6627 7887

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 418745
2nd Prize Rs.7000/- 19301
3rd Prize Rs.3500/-
00920 08871 34155 39774 45990
80990 82473 84018 88547 97138
4th Prize Rs.200/-
2475 4498 5605 5640 5789
6785 6907 7296 7759 8892
5th Prize Rs.100/-
0441 1903 2069 2214 2646
4347 4576 5408 6041 7682
6th Prize Rs.50/-
0128 2039 3325 5043 7146 8587
0190 2059 3329 5052 7186 8602
0362 2234 3470 5263 7217 8968
0480 2275 3554 5364 7267 9029
0597 2298 3747 5784 7290 9105
0753 2408 3780 6044 7301 9174
0765 2767 3889 6315 7479 9351
1152 2844 3962 6492 7600 9378
1262 2908 4676 6611 7775 9458
1338 2943 4683 6774 7779 9572
1437 3075 4727 6909 7783 9640
1478 3147 4897 6976 7906 9740
1584 3173 4904 6987 8032 9824
1680 3213 4906 6991 8102 9909
1739 3233 4913 7028 8267 9942
1806 3238 4952 7048 8404
1841 3298 5013 7074 8506

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 358575
2nd Prize Rs.7000/- 28051
3rd Prize Rs.3500/-
03316 18719 50228 53892 54426
71283 82266 84742 85222 93882
4th Prize Rs.200/-
0397 2035 2220 2460 3909
6046 7005 7123 9852 9938
5th Prize Rs.100/-
0533 0776 1391 3265 5680
5716 6646 7951 9632 9763
6th Prize Rs.50/-
0103 1359 3195 5401 6673 8573
0159 1535 3212 5513 6811 8663
0188 1696 3489 5653 7074 8795
0220 1778 3658 5696 7112 8808
0401 1807 3711 5718 7266 8817
0423 1899 3933 5882 7278 8893
0448 1925 4102 5959 7478 9110
0469 2177 4189 6011 7572 9322
0701 2323 4302 6014 7722 9326
0720 2379 4375 6042 7823 9402
0756 2457 4379 6056 7850 9434
0936 2606 4698 6226 7999 9622
0995 2692 4706 6258 8097 9788
1096 3071 4820 6355 8107 9798
1152 3097 5028 6449 8305 9799
1254 3135 5258 6469 8376
1296 3153 5375 6608 8406

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 635854
2nd Prize Rs.7000/- 16399
3rd Prize Rs.3500/-
03770 19362 19876 24815 30701
60476 69645 71290 76439 90069
4th Prize Rs.200/-
0838 1078 1746 2209 3169
3730 6239 8175 8552 9128
5th Prize Rs.100/-
0105 3268 3884 4064 5026
5655 6071 6538 7531 8580
6th Prize Rs.50/-
0010 2095 3046 4888 6298 8006
0275 2106 3144 4996 6359 8027
0356 2163 3194 5037 6517 8036
0465 2438 3240 5192 6634 8195
0494 2509 3479 5316 6892 8274
0534 2576 3529 5332 6903 8374
0746 2599 3557 5352 6930 8404
0844 2661 3791 5643 7046 8972
1194 2698 3978 5652 7063 8978
1409 2719 3979 5726 7155 9011
1470 2782 3993 5769 7411 9468
1705 2791 4120 5828 7460 9506
1751 2831 4354 5861 7525 9707
1837 2891 4633 5899 7613 9747
1880 2959 4651 5943 7864 9912
1911 2994 4753 6045 7878
2059 2998 4777 6228 8000

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 574792
2nd Prize Rs.7000/- 45415
3rd Prize Rs.3500/-
15313 24431 32918 39658 41669
42788 44290 47980 51645 87429
4th Prize Rs.200/-
0819 1139 1321 2045 2921
3022 4206 8031 8250 9882
5th Prize Rs.100/-
0016 2110 2296 2665 3798
4494 6808 8071 8680 9645
6th Prize Rs.50/-
0216 3325 4259 5477 6929 8525
0556 3393 4264 5516 7010 8627
1270 3428 4286 5633 7081 8727
1361 3481 4398 5652 7238 8853
1410 3507 4447 5676 7387 8934
1447 3604 4502 5699 7457 9014
1539 3704 4626 5797 7475 9033
1815 3706 4675 5870 7518 9180
2070 3761 4787 5880 7575 9186
2259 3831 4798 5958 7631 9194
2307 3846 4802 6012 7771 9266
2438 3927 4806 6242 8072 9456
2558 3946 4893 6469 8136 9839
2703 3988 5012 6485 8279 9915
2727 4042 5210 6588 8412 9939
2732 4061 5335 6679 8426
3163 4237 5475 6900 8521

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 943384
2nd Prize Rs.7000/- 33463
3rd Prize Rs.3500/-
20289 24710 25496 28794 41215
44951 46141 53572 88553 91572
4th Prize Rs.200/-
0066 1094 1882 2414 3196
3307 3896 5000 6326 8257
5th Prize Rs.100/-
0170 0344 2234 2959 3080
3507 6777 8323 8418 8593
6th Prize Rs.50/-
0139 1678 3447 5217 6927 8747
0198 1816 3632 5223 6958 8751
0220 1881 3748 5291 7016 8801
0577 2065 3860 5494 7299 8869
0725 2110 3916 5830 7321 8910
0779 2192 4179 5860 7757 8917
0861 2573 4210 5944 7765 8947
0863 2597 4246 5948 8007 9134
0915 2598 4538 5981 8059 9138
0935 2707 4627 6056 8125 9217
1248 2759 4652 6158 8215 9233
1401 2920 4807 6171 8264 9327
1430 3035 4838 6283 8330 9674
1460 3048 4904 6355 8513 9831
1659 3191 4935 6523 8617 9967
1668 3232 4940 6795 8652
1674 3377 4975 6902 8742

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 815738
2nd Prize Rs.7000/- 77803
3rd Prize Rs.3500/-
06845 10473 15548 22410 27287
49503 55151 61305 69158 90809
4th Prize Rs.200/-
0018 1156 1601 2070 5354
5621 6487 6981 7597 8519
5th Prize Rs.100/-
0434 1452 1504 3162 5972
7237 7413 8342 9067 9356
6th Prize Rs.50/-
0176 1971 3541 5226 6689 8223
0249 2221 3591 5437 6734 8473
0488 2480 3729 5510 6738 8533
0691 2543 3947 5588 6765 8728
0758 2550 4044 5689 7005 8917
0776 2566 4214 5713 7016 9013
0780 2581 4265 5827 7025 9047
0996 2598 4280 5917 7141 9110
1086 2658 4379 6019 7400 9271
1237 2750 4449 6137 7444 9283
1291 2892 4526 6306 7488 9318
1306 2928 4684 6411 7621 9389
1349 2945 4743 6509 7659 9741
1352 3005 4904 6512 7785 9745
1371 3098 4917 6528 7849 9800
1916 3200 4962 6564 7867
1966 3489 5134 6624 7879

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 454687
2nd Prize Rs.7000/- 32838
3rd Prize Rs.3500/-
19881 21796 32511 43529 43711
54323 65328 76465 98294 98711
4th Prize Rs.200/-
0906 1017 1128 5778 6363
6652 7804 8579 8815 9077
5th Prize Rs.100/-
0155 2556 2839 3195 3757
5219 5312 5540 7106 8159
6th Prize Rs.50/-
0110 1606 3105 4581 6947 8251
0201 1679 3153 5182 7042 8313
0257 2323 3155 5305 7063 8358
0259 2353 3179 5310 7341 8383
0261 2358 3244 5403 7360 8549
0440 2373 3289 5944 7415 8682
0463 2378 3361 5958 7424 8823
0794 2379 3396 6291 7454 9412
0799 2491 3630 6402 7480 9432
0925 2538 3673 6421 7497 9520
1004 2574 3712 6427 7616 9701
1188 2665 3825 6509 7624 9767
1397 2688 3947 6512 7646 9781
1475 2722 4216 6566 7901 9842
1485 2740 4245 6650 7974 9932
1523 2742 4444 6863 8008
1540 2978 4518 6921 8214

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 564584
2nd Prize Rs.7000/- 75950
3rd Prize Rs.3500/-
18615 29452 31244 31766 42443
53396 64286 75435 86371 97260
4th Prize Rs.200/-
0805 3436 3503 3591 6327
6746 6750 7500 8860 9015
5th Prize Rs.100/-
1736 4050 4304 4681 4693
6124 6451 7504 8404 9982
6th Prize Rs.50/-
0174 1520 2986 4851 7266 8786
0204 1544 3138 5124 7308 8910
0261 1594 3193 5250 7460 9153
0263 1596 3425 5474 7463 9207
0310 1674 3534 5818 7566 9255
0334 1704 3582 5821 7796 9278
0434 2008 3704 5839 7993 9321
0437 2019 3710 5878 8162 9342
0453 2084 4049 6067 8177 9430
0600 2226 4166 6215 8213 9444
0658 2340 4210 6264 8216 9581
0837 2513 4439 6294 8309 9627
0979 2586 4448 6571 8311 9812
0987 2603 4473 6677 8342 9830
0988 2604 4637 6705 8358 9865
1038 2610 4671 6893 8460
1199 2673 4827 7030 8553

# బుడమేరును పరిష్కరిస్తాం

>> సైన్యం కుడా వచ్చారు.మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వలనే బుడమేరు పొంగిందన్నారు.తమ ప్రభుత్వ హయంలో బుడమేరు అబివృద్ధికికేటాయించిన రూ.500కోట్లు నిధులు దారి మళ్లీంచారన్నారు.బుడమేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు.విజయవాడ నగరం ఇప్పుడిప్పుడే వరద ప్రభావం నుంచి తేరుకుంటుందన్నారు.అన్ని ముంపు ప్రాంతాలకు రవాణా సదుపాయం మెరుగుపడుతుందన్నారు.విజయవాడ నగర సహాయక చర్యలపై మంత్రులు,అధికారులతో ఏపీ చంద్రబాబు శుక్రవారం ఉదయమే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.ఫైరింజన్లతో రోడ్లు,కాలనీలు,ఇళ్ళ శుభ్రతను మరింత వేగవంత చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.వరదలకు ఇళ్ళలో చెడిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను మరమ్మత్తు చేయించేందుకు నిపుణులను పిలిపించాలన్నారు. బుడమేరకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సీఎం చంద్రబాబుకు కాన్ఫరెన్స్‌లో అధికారులు వివరించారు,బుడమేరు గండ్లు పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్‌ఫోర్సు విభాగం పనిచేస్తోంది,.యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టి,ఇప్పటకే రెండు గండ్లను పూడ్చివేసారు.క్లిష్టంగా ఉన్నమూడె గండికి ఆర్మీసహకారంతో పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి.వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యాడసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు.పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని పంపిణీ చేస్తారు.మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం,కిలో కందిపప్పు, కిలో పంచదార,రెండు కిలోల చోప్పున ఉల్లిపాయలు,బంగాళదుంపలు లీటరు నూనె ఉంటాయి,మొత్తం రెండు లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు వీటిని ఏర్పాట్లు చేసారు. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి.ఇంటింటికి వెళ్ళి మందుల కిట్లు ఇవ్వాలన్నారు. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. నిత్యావసర వస్తువుల కిట్లు సరఫరాపై సీఎం చంద్రబాబు అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం వరుసగా అయిదువ రోజు సీఎం చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.కలెక్టర్ కార్యాలయం నుంచి ఎనికేపాడు మీదుగా పొలాల్లోకి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు.కీసరపల్లి ప్రాంతాల్లో వంతెన మీద నుంచి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్న సీఎం. అక్కడి నుండి మరో ప్రాంతానికి పరిశీలనకు వెళ్లిన సీఎం. వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలావరకు వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంది. మరికొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ లేదు. వీటిని విశ్లేషించి రెండు కేటగిరీలుగా విభజించాం. ఇందులో మొదటిది పది రోజుల్లో ఇన్సూరెన్స్ ఇప్పించడం. దీన్నో ప్రధాన బాధ్యతగా పెట్టుకున్నాం. రెండోది ఎవరైతే వ్యాపారాలు చేస్తున్నారో బ్యాంకు రుణాలు తెచ్చుకు న్నవారు గానీ, వారు సొంతంగా డబ్బులు పెట్టుకున్న వారుగానీ చాలావరకు నష్టపోయారు. మొత్తంమీద అధికారులందరూ ప్రతికూల ప్రాంతాల్లోకి సైతం వెళ్ళి ఇబ్బందులను అధికమిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. నీరు బాగా ఉండే ప్రాంతంలో అక్కడి స్టాఫ్ కూడా నిర్వీర్యం అయిపోయింది. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ పెద్ద ఎత్తున అందరూ బాగా పనిచేస్తున్నారు. వారిని అభినందిస్తున్నాను. ప్రజలను కూడా మనస్పూర్తిగా అభినందిస్తున్నా వారి నుంచి కూడా సరైన విధంగా ఫీడ్ బ్యాక్ వస్తోంది. అన్ని సచివాలయాల్లో వచ్చే సమాచారాన్ని తీసుకుని ముందుకెళ్తున్నాం. నిత్యావసర సరుకులు ఇస్తే మేము వంట చేసుకుంటామనే ఫీడ్ బ్యాక్ కొందరి దగ్గరి నుంచి వస్తోంది. దీన్ని కూడా పరిశీలిస్తాం. ఎక్కడైతే నీళ్లు లేవో రేపు ఒక ప్యాకేజీ ఇస్తున్నాం.వరద బాధితుల సహాయార్థం భారీగా విరాళాలు,సేవలు అందిస్తున్న వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకా తగ్గని ఉధృతి

>> నరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.నిమ్మల ముఖ్యమంత్రి చంద్రబాబు స్పూర్తితో రేయింబవళ్లూ వరద నియంత్రణ చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఉత్తేజితులను చేస్తున్నారు. ముంపు నుంచి విజయవాడ నగరం తేరుకునేవరకూ తాను తిరిగి వెళ్లేది లేదంటూ వర్షంలోనూ కాల్వగట్లపైనే గడుపుతున్నారు. బుడమేరు మళ్లింపు కాలువకు మూడురోజుల క్రితం గండ్లు పడిన సంగతి తెలిసిందే. ఎడమగట్టుమూడుచోట్ల తెగిపోగా కుడి గట్టుకు ఏడుచోట్ల గండ్లు పడ్డాయి. ఈనీరంతా విజయవాడ నగరంతో పాటు దిగువనున్న గ్రామాల్లోకి పంట పొలాల్లోకి పోటెత్తుతోంది. ఈ వరద నియంత్రణ చర్యలను బుధవరాం నుంచే మంత్రి రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గురువారం రాత్రికల్లా ఈలప్రోలు, కవులూరు వద్ద గండ్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. ఆనక రాయనపాడు నుంచి సింగ్‌నగర్ వైపు వరద పోటెత్తగా ఆ ప్రాంతంలోని మూడు భారీ గండ్లను పూడ్చే పనుల్లో నిమగ్నమయ్యారు.



బుడమేరు గండ్లుపూడ్చివేత పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల

నీళ్లు బురదకారణంగా అక్కడికి వాహనాలు వెళ్లేపరిస్థితి లేకపోవడంతో సిబ్బందితో కలిసి నడిచి వెళ్లారు. బుడమేరు గండిపూడిక పనుల గురించి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికి రెండు గండ్లు పూడ్చినట్లు తెలిపారు.మూడవ గండిని ఆర్మీసహాయంతో పూడుస్తున్నామన్నారు.తాము చేస్తున్న పనులను సీఎం చంద్రబాబు ,మానవ వనరుల శాఖా మంత్రి నిరంతం పర్యవేక్ష చేస్తున్నట్లు తెలిపారు.

# బాధితులకు కిట్ల పంపిణి

>> **కిట్‌లు:** విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ఇంటికి ఆరు రకాల మందులతో కూడిన కిట్‌లను అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్వా తిరుమల కృష్ణబాబు తెలిపారు.వీటితో పాటు ఆరోగ్య సమస్యలు రాకుండా ఏలా స్పందించాలనే అంశంపైన,వస్తే తీసుకోవాల్సి న చర్యలపైన కరపత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు.జర్వం,జలుబు, డయేరియా, ఒంటి నోప్పులకు అత్యవసర మందులతో కూడిన కిట్లు రూపొం దించామన్నారు. ఏ అనారోగ్యానికి ఏ మందులు వేసుకోవాలో కరపత్రంలో తెలియజేస్తున్నామన్నారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో 80వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయన్నారు.

105 రకాల మందులు,ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఆసుపత్రులు, వైద్యకళాశాలల సహకారంతో 26అదనపు శిబిరాలు ఏర్పాటు చేసామన్నారు.


# కన్నుమూత

>> వచ్చి ఆస్పత్రిలో చేరారు. నెలరోజుల చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. నిన్న మళ్లీ ఇబ్బంది అనిపించడంలో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. వడ్డేపల్లికృష్ణ డా. సినారె ఇష్టపడ్డ రచయిత. పదివేలకుపైగా లలితగీతాలను పరిశీ లించి పిహెచ్‌డి పూర్తిచేశారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఆయన వందలాది లలితగీతాలు ప్రసారమయ్యాయి. వడ్డేపల్లి 40కిపైగా నృత్య రూపకాలు రాశారు మరెన్నో పుస్తకాలు ప్రచు రించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కృష్ణ జయజయహే తెలంగాణ నృత్య రూపకాన్ని రచించి రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలు మంచి పేరుప్రఖ్యాతులు సాధించారు. ఆయన కుటుంబ సభ్యులు అమెరికా నుండి రావాల్సి ఉండగా డా. వడ్డేపల్లికృష్ణ అంత్యక్రియలు ఆదివారం నిర్వ హించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన భౌతికకాయం నిమ్స్‌లోని మార్చురీలోనే భద్ర పరిచినట్లు తెలిసింది.

# వరదలకు భారీగా నష్టపోయిన తెలుగురాష్ట్రాలు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాలు భారీగా నష్టపోయాయి.భారీ వర్షాలకు,వాగులు,వంకలు,ఉపనదులు కట్టలు తెగి ప్రవహించాయి.ప్రధానంగా కృష్ణనదితో పాటు ఉప నది విశ్వరూపం చూపింది.దీంతో తెలంగాణాలో నల్గొండ,ఖమ్మం.వరంగల్ జిల్లాలకు భారీ నష్టం వాట్లింది.పంట నష్టం,ఆస్తినష్టం,జరిగింది.రోడ్లు వంతెనలు తెగి రాకపోకలు దెబ్బతిన్నాయి.ఈ నష్టం అంచనాలకు అందనిస్దాయిలో ఉంది.ఇక ఏపీలో విజయవాడ నగరంపై కృషనది,బుడమేరు కలిపి విరుచుకుని పడ్డాయి.విజయవాడ అనుహ్యంగా దెబ్బతిన్నది,ఇప్పటికి ఈ నగరం శివారు ప్రాంతాలు ముంపులో ఉన్నాయి,.ఎన్టీఆర్,కృష్ణా జిల్లాలో భారీ ప్రాణనష్టం జరిగింది.గుంటూరు,ఏలూరు జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా కన్పించింది.ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు కేంద్రం బృందం తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. .ఈ పర్యటనలో వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించింది.వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్ బి రోడ్లు 3.756 కిలోమీటర్ల పొడవునా దెబ్బతిన్నాయని తేలింది. పంచాయితీ రాజ్ రోడ్లు 348 కి.మీ దెబ్బతిన్నాయి. విజయవాడతో సహా వివిధ పట్టణాల్లో 533.57కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయని గుర్తించారు. 33 మంచినీటి పథకాలు దెబ్బతిన్నాయి. 1,69,370 హెక్టార్లలో వ్యవసాయ,19,453 హెక్టార్లలో ఉద్యనపంటలు ముంపుకు గురయ్యాయి. 46.22 హెక్టార్ల ఆక్వా చెరువులు దెబ్బతిన్నాయి. 275 పశువులు,59.975 కోళ్ళు మృత్యువాతపడ్డాయి. 403 మత్సాకార బోట్లు పూర్తిగా,26 పాక్షికంగా దెబ్బతిన్నాయి.414 వలలు పాడయ్యాయి. ఐదు రోజుల్లో విజయవాడలో 339 రైళ్ళు రద్దు కాగా,181 రైళ్ళను దారి మళ్ళించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. విజయవాడ సహా ఎన్టీఆర్,గుంటూరు,కృష్ణా,ఏలూరు,పల్నాడు జిల్లాల్లో 214 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయగా,45,369 మంది పునరావాసం పొందుతున్నారు. 158 వైద్య శిబిరాల్లో సేవలందిస్తున్నారు. 344 మంది గర్భిణులను వైద్యశాలలకు తరలించారు. 50 ఎన్డీఎర్ఎఫ్,నేవీ బృందాలు,ఆరు హెలికాప్టర్లు,228 బోట్లతో పాటు 315 మంది గత ఈతగాళ్ళు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే



**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** విజయవాడ పరిసరాల్లో వరద ముంపు ప్రాంతాల్లో ఏపీ సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే చేపట్టారు. బుడమేరు డ్రైన్ కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బుడమేరు ప్రవాహాలు, ముంపు, గండ్లు పడిన ప్రాంతాల పరిశీలన చేపట్టారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది ప్రవాహాన్ని సీఎం పరిశీలించారు.

## వారం - వర్జ్యం

తేది : 07-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
చవితి సా.5.37,
చిత్త మ.12.33
వర్జ్యం సా.6.50-8.38,
దు.ఉ.6.03-7.41,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.30-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాలవారికి విదేశ పర్యటనలు వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** ఎంతటివారినైనా మాటలతో ఆకట్టు కుంటారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి.

**కన్య :** సన్నిహితుల సాయంతో ముందడుగేస్తారు. వృత్తి-వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**తుల :** సంతానం విదేశాలలో విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత కలిసివచ్చే కాలం. వాహనాల కొనుగోలు.

**ధనుస్సు:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తుసేకరణ.

**మకరం:** జీవిత భాగస్వామినుండి ఆస్తి లాభం పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మీనం :** ఎంతటి పనినైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. వృత్తి - వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 08-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.7.58,
స్వాతి మ.3.30,
వర్జ్యం రా.9.42-11.28,
దు.సా.4.42-5.31
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలిగిస్తుంది. ధనలాభం.

**మిథునం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చర్చలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. పనులు పూర్తి.

**కన్య :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. విలువైన వస్తు - ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరటచెందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మీనం :** ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

>> చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కె. కాశీ విశ్వేశ్వరరావు జారీ చేశారు. బ్యారేజీ నుండి 175 గేట్లను ఎత్తి 10.52 లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు వదులుతున్నారు. 3 ప్రధాన పంట కాలువల ద్వారా 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాగా భద్రాచలం వద్ద ఉదయం 8గంటలకు 43.20 అడుగులకు గోదావరి నీటిమట్టం తగ్గింది.



డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లు

## డ్రోన్‌ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లు : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు గాను యాంటీ ల్వారా ఆపరేషన్లను డ్రోన్ల సహాయంతో చేయమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆధునాతన పరికరాలను వినియోగించి దోమల సమస్యలను అరికట్టేందుకు కార్పొరేషన్ డ్రోన్ల సహాయంతో యాంటీ లార్వా ఆపరేషన్లను వరద ప్రభావిత ప్రాంతాల్లో చేస్తున్నట్లు ఈ సందర్భగా ఆయన తెలిపారు.

# ఉచిత ఇసుక పారదర్శకంగా అమలు చేయాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుకను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. శుక్రవారం రాజంపేట మండలంలోని ఆర్.బుడుగుంటపల్లె ఇసుక క్వారీని బాలరాజు పల్లె వద్ద మంత్రి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలిసి వాహణాలకు జెండా ఊపి ఇసుక సరఫరాను ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రభుత్వం ఇసుక సరఫరాను ప్రజలకు అందజేసేందుకు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఇసుక ప్రజలకు అందించేందుకు నిర్వహణ ఛార్జీలు మాత్రమే డిపోల ద్వారా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక నిర్వాహకులు ప్రజలకు సరఫరా విశయంలో సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల కారణంగా ప్రస్తుతం ఇసుక లభించక ప్రజలు కొంతకాలం ఇబ్బంది పడిన విశయం వాస్తవమే అన్నారు. జగన్ సర్కార్ అరాచకం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఉన్నా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్ప సాహసోపేతమైన నిర్ణయం అని కోనిడారు. అన్నమయ్య జిల్లాలో మొదటి ఇసుక రీచ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి, మైనింగ్ ఏడీ రవికిరణ్‌లు పాల్గొన్నారు.



బాలరాజు పల్లెలో ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాజంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇసుక రీచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్ట టీడీపీ నేతలు సన్మానించారు. ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా ఒంటిమిట్ట మండలంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెల్లారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని కొమర వెంకటనరసయ్య పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో రామదాసు, మోదుగుల నరసింహులు, మామిళ్ల ఈశ్వరయ్య, ఆదినారాయణ, దేవిల్ల బాలమునయ్య, కృష్ణయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## అక్టోబర్ 4నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు - బుక్‌లెట్ ఆవిష్కరణ



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు... కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి తొమ్మిదిరోజులు ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు రూపొందించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను శుక్రవారం సాయంత్రం తిరుమలలో విడుదల చేశారు.

అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభ మవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. 8వతేదీ గరుడసేవ, 12న చక్రస్నానం ఉంటుంది.

## భక్తిభావం ఉట్టిపడేలా తిరునామధారణ

**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను భక్తుల్లో మరింత ఇనుమడింపజేసేందుకు భక్తులు తిరునామం తిలకధారణ చేసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల్లో తిరునాధారణపై గతనెలలో 'వార్త'దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై నిదానంగా స్టడీచేసిన అధికారులు భక్తులకు ఉచిత తిలకధారణ జరిగేలా చూస్తామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఏటిసి కూడలి వద్ద క్యూలైన్‌లలోకి చేరుకునే భక్తులకు శ్రీవారిసేవకులు తిరునామధారణ చేయించారు. తిలకధారణ కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీదర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు. తొలుత ఇఒ శ్యామలరావు, అనంతరం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తిలకధారణ చేసుకున్నారు.



# గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే

### పోలవరం పరిహారం ఇప్పించాలని బాధితుల వినతి, అండగా ఉంటానని భరోసా



వరద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**చింతూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది.దాంతో విలీన మండలాలైన చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక మండలాల్లో అనేక గ్రామాలు జలదిగ్బంధలో చిక్కుకున్నాయి.పరిస్థితి తెలుసుకున్న రంపచోడవరం యంయల్ఎ శిరీషదేవి శుక్రవారం ముంపు మండలాల్లో పర్యటించి వరద భాధితులను పరమర్శించారు.భారీ వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చుటంతో కూనవరం-వి.ఆర్.పురం మధ్య ఉన్న గోదావరి-శబరి సంగమం వద్ద శబరినది ఎగపోటు వేసింది.శబరి నదికి ఉపనదులైన అనే వాగులు, నదుల్లోకి వరదనీరు ఎగబాకుతుంది.దాని కారణంగా ముంపు మండలాల్లోని దాదాపు 30 గ్రామాలు జల దిగ్బందంలో చిక్కు కున్నాయి, రహదారులు నిటమున గటంతో భాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోయాయి. ఆటోలు, బస్సు లు, కారు,బండ్లు తిరిగే రోడ్లపై పడవలు తిరుగుతున్నాయి. కమ్ముకుంటున్న కారుమబ్బులు, పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.నాట్లేసిన వరి పొలాలు నీటమునిగిపోయాయి.నారు కూళ్ళి పోయే పరిస్థితి దాపురించింది.దాంతో ఏ గ్రాములో చూసిన రైతుల ముఖాల్లో విషాదఛాయలతో నిశబ్ద వాతావరణం నెలకొంది.ముంపునకు గురైన విలీన మండలాల్లోని వరరామచంద్రాపురం, కూనవరం మండలాల్లోని పలు ముంపు గ్రామాల్లో రంపచోడవరం యంయల్ఎ శిరీషదేవి వరద భాధిత కుటుంబాలను పరమర్శించటానికి కూనవరం,వి.ఆర్.పురం మండలాల్లోని వరద ముంపు గ్రామాలకు లాంచీలో చేరుకున్నారు.ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలను ఆమె ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలలను ఆమె అగిడి తెల్సు కున్నారు.ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని,ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను ఆదుకోవటానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగాన్ని సిద్దంగా ఉందని ,అండగా ఉంటానని భుజం తట్టి ఆమె హామి ఇచ్చారు.యంయల్ఎ ఏ ఇంటికి వెళ్ళి పలకరించినా అమ్మ మాకు పోలవరం ప్యాకేజి ఇప్పించండి అనే మాటలే వినపడ్డాయి.తమకు ప్యాకేజి ఇప్పించి ఇక్కడ నుండి పంపించాలని,ప్రతి ఏడాది వరదలతో అవస్థలు పడుతున్నామని,పోలవరం బ్యాక్ వాటర్‌తో మొత్తం మునిగిపోయి వ్యవసాయం మొత్తం కుదేలు అయ్యిందని,జూన్ నుంచి సెప్టెంబర్ చివర వరకు బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వస్తుందని,తమ దీన పరిస్థితిని గమనించి ప్రభుత్వం దృష్టికి పరిస్థితిని తీసుకోని వెళ్ళి ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని ప్రజలు యంయల్ఎ శిరీషదేవిని అభ్యర్ధించారు.

## ప్రతి గంటకు బ్లీచింగ్ పౌడర్‌ను వేయాలి: విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** పారిశుధ్య నిర్వహణ సక్రంగా జరుపుతూ ప్రతి గంటకు బ్లీచింగ్ ఫౌడర్‌ను వేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన సర్కిల్-1 పరిధిలో ఉన్న సితార సెంటర్లో 41 నుండి 45వ డివిజన్ వరకు పర్యటించి పరిశీలించారు. లేబర్‌కాలనీ చెక్ సెంటర్,వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్‌లో వరదల వల్ల నిల్చిపోయిన నీళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి సమస్య గురించి తెలుసుకున్నారు. సర్కిల్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్‌తో మాట్లాడి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గంటకు బ్లీచింగ్ వేస్తూ పారిశుధ్య నిర్వహణ సక్రంగా జరిగేటట్లు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్డీఎంఒ ఓబులేసు,ఎఇ ఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఇడి టిక్కెట్ భక్తులకు తిరుమలలో వసతి కల్పించండి

### -'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు

**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు తిరుమలలో వసతి పొందే సౌకర్యం కల్పించాలని తెలంగాణానుండి మోహన్‌బాబు కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందిస్తూ అధికారులతో చర్చించి పరిశీలిస్తామన్నారు. విశాఖపట్నంనుండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో గదులు పొందిన వారికి శ్రీవారిమెట్టువద్ద స్కానింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. ఇందుకు సమాధానంగా సాను కూలంగా పరిశీలిస్తామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో" డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. పలువురు భక్తులు తమతమ సూచనలు, సలహాలు, ప్రశ్నలు తెలిపి సమాధానాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌నుండి మాలతి మాట్లాడుతూ ఆన్‌లైన్ రేడియో ద్వారా ఉదయం,సాయంత్రం భక్తిపాటలు ప్రసారం చేయండని తెలిపారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందిస్తూ పరిశీలించి తగిన విధంగా ఏర్పాట్లుచేస్తామనా న్నారు. విశాఖనుండి రమణమ్మ మాట్లాడుతూ శ్రీవారి కల్యాణానికి గృహస్థభక్తులతో బాటు పెళ్లయిన పిల్లలను అనుమతినిస్తారా అని అడిగారు. దీనిపై ఇఒ సమాధానంగా పెళ్లికాని పిల్లలకు 300 రూపాయలు టిక్కెట్ ద్వారా అనుమతినిస్తారని, పెళ్ళయిన పిల్లలను అనుమతించరని తెలిపారు.



## ఖైరతాబాద్ వినాయకుని మరిపించే రీతిలో శ్రీకాళహస్తిలో ఏర్పాట్లు: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాబోవు వినాయకచవితి సందర్బంగా ఖైరతాబాద్ వినాయకుని మరిపించే రీతిలో ఏర్పాటు చేస్తామని శాసనసభ్యుడు



బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన లక్ష్మీకామాక్షి కళ్యాణ మండపంలో వినాయక చారిటబుల్ ట్రస్టు ద్వారా అందించే ఉచిత వినాయక విగ్రహాల కార్యక్రమాలకు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ట్రస్టు నిర్వాహాకులు సురేంద్రకుమార్‌రెడ్డి సుమారు పాతికేళ్ళ నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది మందికి ఉచితంగా వినాయక ప్రతిమలను అందిస్తున్నారు. రెండు అడుగుల నుంచి 12 అడుగుల ఎత్తుగల విగ్రహాలను ఆయన అందిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఈ ఏడాది కూడా ఉచిత పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ప్రతిమలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా అందించుటకు నిర్ణయించారు.ఈ నేపధ్యంలో ముఖ్యఅతిధిగా వచ్చిన ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలకు ఎ నలేని ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వినాయక చవితికి పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయక ఆలయాలకు దేవస్థానం నుంచి సారె అందించే కార్యక్రమాలు నిర్వహించటం పండగలపై గుర్తింపుకు నిదర్శనం అన్నారు .శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది వినాయక చవితిసంబరాలను 9 నుంచి 11 రోజులు నిర్వహించటం గమనించదగ్గ విషయం అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోనూ, ఆధ్యాత్మిక పరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికా బద్దంగా ముందడుగు వేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి నియో పుటకు తాము తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు.తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పలు సంస్కరణలతో పాటు నిధులు సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధిస్తున్నామన్నారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుద్యానికి ప్రాధాన్యత ఇస్తూ రూ.59లక్షలు సాధించి ఏళ్ళ తరబడి సిల్టుతో నిండిన ఓటేరుకాలువ పరిశుభ్రతను చేపట్టామన్నారు. నియోజకవర్గంలో తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి ప్రశాంత వాతావరణం కోరుకునే వారని ఆయన ఆశయ సిద్దికి కృషి చేస్తానన్నారు. వినాయక ట్రస్టు నిర్వాహాకులు సురేంద్రకుమార్‌రెడ్డి అన్నారు.



## భోగాపురం విమానాశ్రయం 40 శాతం పనులు పూర్తి

### ప్రపంచంలోనే అత్యున్నత ఎయిర్‌పోర్టుగా తీర్చిదిద్దుతాం

**భోగాపురం (విజయనగరం), సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శర వేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని, విమానాశ్రయ నిర్మాణాన్ని ఆరు నెలల ముందే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల స్థితిగతుల గురించి అధికారులను, జిఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రణ్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ పోర్టు ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం, స్థానికులు నుంచి కూడా సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత నెలలో పరిశీలించే సమయానికి సుమారు 36% పనులు జరిగాయని, ప్రస్తుతం దాదాపు 40 శాతం వరకు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక నమూనాతో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోందన్నారు. దేశంలో పౌర విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, పదేళ్ల క్రితం 74 ఎయిర్ పోర్టులు ఉండగా, ప్రస్తుతం 157కి పెరిగాయన్నారు. భవిష్యత్‌లో వీటి సంఖ్య 400కు చేరుతుందన్యానరు. ప్రకృతి విపత్తులను కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధ్యతా రాహిత్యంగా, రాజకీయం చేస్తున్నారన్నారు. నష్టాన్ని అంచనా వేసిన వెంటనే వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఈ పర్యటనలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి, జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఎస్పీ వకుల్ సిందాల్, జిఎంఆర్ సీఈఓ మనోమే రాయ్, సిడివో ఎం.కోటేశ్వరరావు, ఆర్డిఓ ఎం.వి. సూర్యకళ, తహశీల్దార్ సురేష్, ఇతర అధికారులు, జిఎంఆర్, ఎల్ అండ్ టి సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంపై తిరుపతిలో కేసు నమోదు

### బాధిత మహిళ ఫిర్యాదుపై హోటల్‌లో సిసిటివి పుటేజీల పరిశీలన - గుండెపోటుతో చెన్నైలో చికిత్స

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై ఈస్టు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. సెక్సువల్ వేధింపులకు గురిచేసి,శారీరకంగా అనుభవించి తనపై అఘాయిత్యం చేశాడని బాధిత మహిళ ఫిర్యాదుపై తిరుపతి ఈస్టు సిఐ మహేశ్వర్‌రెడ్డి క్రైమ్ నంబర్ 430/2024 కేసు నమోదు చేశారు. తిరుపతిలోని ఆ హోటల్‌లో వీరిద్దరూ పలు మార్లు రావడం, గదిని అద్దెకు తీసుకోవడం ఆ తరువాత వెలుపలకు పోవడం వంటివాటిపై ఆధారాల కోసం హోటల్‌లోని సిసిటివి పుటేజీలను ఈస్టు పోలీసులు సేకరించారు. ఈ ఆధారాలతో కేసు నమోదు చేసి తదుపరి విచారణకు చర్యలు తీసుకోనున్నారు. కాగా ఎమ్మెల్యే ఆదిమూలంను ఇప్పటికే బాధిత మహిళ తెలుగుదేశంకు చెందని నేత ఫిర్యాదుతో ఆయనను టిడిపి అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో ఆయనపై అత్యాచారం కేసు నమోదు కావడంతో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే అతనిని కుటుంబసభ్యులు చెన్నైలోని అపోలా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాధిత మహిళ ఆరోపణలు చేసిన మేరకు తిరుపతిలో ఆ హోటల్‌ను తనిఖీచేసిన ఈస్టు డిఎస్పీ వెంకటనారాయణ, ఈస్టు సిఐ మహేశ్వరరెడ్డి తదుపరి చర్యలుకు ఉపక్రమించనున్నారు. ఇప్పటికే ఈ కేసులో ఆయనను పార్టీ సభ్యత్వంనుండి, ఎమ్మెల్యేగా కూడా రాజీనామా కోరే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బాధ్యతగల ప్రజాప్రతినిధిగా ఆదిమూలం నిర్వాకంపై తెలుగుదేశంపార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: మంత్రి పార్థసారధి

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని 32,52 డివిజన్లలో శుక్రవారం రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారధి పర్యటించి బాధితులకు ఆహారం పాలు పంపిణీ చేశారు. అలాగే ఫైర్ ఇంజిన్ నీటితో పరిసరాలను శుభ్రం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ నిరంతరం జరగాలని కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని మందులు, ఇతర మెడికల్ కిట్లతో వైద్య బృందాలు సిద్దంగా ఉండాలని మంత్రి పార్థసారథి వైద్య అధికారులను ఆదేశించారు.



విజయవాడలో వరద సహాయక చర్యల్లో మంత్రి కొలుసుపార్థసారథి


**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్**
(భారత ప్రభుత్వం గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ)

**ఖాళీల భర్తీ ప్రకటన**

విపత్తు నిర్వహణల యొక్క జాతీయ సంస్థ, దక్షిణాది క్యాంపస్, ఈ క్రింది కాంట్రాక్చుయల్ స్థానాలకు అర్హులైన అభ్యర్థులను కోరుతోంది.

| క్ర.సం. | స్థానం యొక్క పేరు | వేతన సంబంధిత బాండ్ (రూ.) |
|---|---|---|
| 1 | కన్సల్టెంట్ (IT) | 75,000/- - 1,00,000/- నెలకు |
| 2. | జూనియర్ కన్సల్టెంట్ (హాస్టల్) | 50,000/- - 65,000/- నెలకు |
| 3. | జూనియర్ కన్సల్టెంట్ (ట్రైనింగ్) | 50,000/- - 65,000/- నెలకు |

అభ్యర్థులు నియామక వివరాలు మరియు సమాచారం వెబ్‌సైట్ **https://nidm.gov.in** వద్ద పొందవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 18.09.2024, 23.59.59 గం.లు.

CBC 19107/11/0011/2425 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, NIDM



**SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)
SMFG India Credit
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.

**డిమాండ్ నోటీసు**

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") క్రింద మరియు ఏర్పాట్లు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 ("ది రూల్స్") చట్టం క్రింద దిగువ సంతకందారుడు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) (SMFG ఇండియా క్రెడిట్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు చట్టం సెక్షన్ 13(12) నిబంధన 3తో చదువబడే క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు) సంబంధిత నోటీస్(లు)లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ అందుకొన్న తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్(లు) జారీ చేసారు. దిగువ సంతకందారుడు, రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీస్(లు) యొక్క సర్వీస్ తప్పించుకొంటున్నాడు(ర)నే కారణం నమ్ముతుండడంతో నిబంధనల ప్రకారం నోటీస్ యొక్క సర్వీస్‌ను జిగురు అంటింపు మరియు ప్రచురింపచేయడం చేస్తున్నారు. డిమాండ్ నోటీస్(లు) యొక్క విషయాలు ఈ దిగువ పేర్కొనబడిన విధంగా:

| రుణగ్రహీత పేరు(లు) | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | తనఖా స్థిరాస్తి యొక్క వివరణ |
|---|---|---|
| 1) శ్రీ మురళీ కృష్ణ కిరాణా మరియు జనరల్ స్టోర్స్ 2) జుత్తుక శ్రీ మురళీ కృష్ణ 3. జుత్తుక శ్రీ వెంకట సత్యసాయి నాగలక్ష్మి 4) జుత్తుక విజయ సత్య పల్లవి | 29 ఆగస్టు, 2024 రూ.26,08,741.85/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనిమిది వేల ఏడు వందల నలభై ఒకటి మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) 29 ఆగస్టు, 2024 నాటికి | ఆస్తి యొక్క యజమాని-శ్రీమతి జుత్తుక విజయ సత్య పల్లవి భర్త జుత్తుక చంద్రారావు. అసెస్‌మెంట్ నం.271, ఇ.నం.2-85 కలిగిన ఒక నివాసిత గృహం మరియు పడమర వైపు ఉన్న ఆస్తి స్థలం యొక్క ఎక.0.05 సెట్లు=0.020 హెక్టార్లు యొక్క విస్తీర్ణం, ఎక.0.15 సెంట్లు యొక్క పూర్తి విస్తీర్ణంలో నుండి జిరాయితీ రివిజన్ ఎస్.నం.6-6, తోటపేట గ్రామ పంచాయతీ ఏరియా, మరియు తోటపేట గ్రామం, ద్రాక్షారామ-S.R.O, రామచంద్రాపురం మండలం, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యొక్క ప్రస్తుత పరిధిలోని పూర్వపు తూర్పుగోదావరి జిల్లా యొక్క పరిధిలోని S.R.O-ద్రాక్షారామ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.1786/2003. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: జుత్తుక వెంకట రమణ యొక్క భూమి, పడమర: జుత్తుక చంద్రారావు యొక్క భూమి, ఉత్తరం: జుత్తుక శ్రీను యొక్క భూమి, దక్షిణం: 11 అడుగుల సిమెంట్ రోడ్. |

రుణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించునది ఏమనగా డిమాండ్ నోటీస్(లు) అనుసరించి అందులో పేర్కొనబడిన దానిలోని డిమాండ్ మొత్తాన్ని, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ధర మరియు ఖర్చులు చెల్లింపు యొక్క రియలైజేషన్ తేదీ వరకు చెల్లించవలసినదిగా తెలుపడమైనది. రుణగ్రహీత(లు) SMFG ఇండియా క్రెడిట్ ఒక సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకొన్న రుణ సౌకర్యం రుణగ్రహీత(లు)చే తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినందున స్థిరాస్తి/ఆస్తులు సెక్యూర్డ్ రుణం అని గుర్తించి గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దేశిత సమయంలో, వారి రుణబాధ్యతను నిర్వర్తించడంలో ఒకవేళ విఫలమైతే, SMFG ఇండియా క్రెడిట్ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించే హక్కు ప్రకారం సెక్యూర్డ్ ఆస్తి(లు) స్వాధీనం చేసుకొనుట, చట్టం క్రింద ఆస్తి దాని విక్రయం ద్వారా బదిలీ లేదా చట్టం క్రింద అందుబాటులోని ఏ ఇతర రెమిడీ ఉపయోగించడం అందులోని నిబంధనలు ప్రకారం మరియు చెల్లింపు రియలైజ్ వరకు అపరిమిత హక్కు కలిగి ఉన్నట్లుగా తెలియజేయడమైనది. SMFG ఇండియా క్రెడిట్, ఆస్తి విక్రయం లేదా బదిలీ హక్కు అమలుపరిచే ముందుగానే, సెక్యూర్డ్ ఆస్తి(లు)ని అటాచ్ మరియు లేదా సీల్ చేసే అధికారం కూడా కలిగి ఉంది. సెక్యూర్డ్ (ఆస్తి(లు) విక్రయానికి సంబంధించి SMFG ఇండియా క్రెడిట్, ఇతర చట్టం క్రింద అయినా అందుబాటులో ఉన్న అన్ని ఇతర రెమిడీలు ప్రకారం స్వతంత్రంగా మరియు అదనంగా రెమెడీ అనుసరించి తనఖాపెట్టిన ఆస్తుల విలువ చెల్లింపవలసిన బకాయిల చెల్లింపుకు సరిపోకపోయినట్లయితే మిగిలిన రుణబకాయిలను వసూలు చేసుకోవడానికి SMFG ఇండియా క్రెడిట్‌కు ప్రత్యేకంగా చట్టపరమైన చర్యలను చేపట్టడానికి హక్కు కలిగి ఉంది. రుణగ్రహీత(లు) దృష్టికి చట్టం యొక్క 13(8) సెక్షన్ ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందగల కాల లభ్యత మరియు తదుపరి చట్టం యొక్క సెక్షన్ 13(13) వలన రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని/ఆస్తుల విక్రయానికి లేదా ఎటువంటి విక్రయ బదిలీలు, లీజు లేదా ఏమైనా (సాధారణ వ్యాపార వ్యవహారాలు తప్ప) SMFG ఇండియా క్రెడిట్ యొక్క ముందు రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ అసెట్స్‌పై వ్యవహరించడం నిషేధించడమైనది. SMFG ఇండియా క్రెడిట్‌కు విరుద్ధంగా వర్తించినట్లయితే సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద అటువంటి నేరాలకు శిక్ష అనుభవించక తప్పదు. డిమాండ్ నోటీస్ యొక్క కాపీ దిగువ సంతకందారుని వద్ద అందుబాటులో ఉంచడమైనది మరియు రుణగ్రహీత(లు) కావాలనుకొంటే కాపీని కార్యాలయ సాధారణ పనివేళలలో ఏ రోజైనా పొందవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 07.09.2024 సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)


శరీరకంగా కాని, మానసికంగా కాని, నైతికంగా కాని, ఆధ్యాత్మికంగా కాని ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.

-సోక్రటీస్

# భారత్‌కు హెచ్చరిక!


బంగ్లాదేశ్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం అక్కడి కొన్ని ప్రధాన పార్టీలు పాకిస్థాన్, చైనాలతో సంబంధాలను బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. నెలరోజుల కిందటివరకూ భారత్‌తో సన్నిహితంగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు చైనా, పాకిస్థాన్‌లతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని కోరుకుంటున్నది. అందుకుగాను ఇటీవలి కాలంలో ఆదేశంలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాలే ఊతం ఇస్తున్నాయి. బంగ్లాదేశ్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ ఈనెల తొలినాడే తాత్కాలికమంత్రి నహిద్ ఇస్లాంతో భేటీ అయ్యారు. ఈ భేటీ కేవలం 1971నాటి సమస్యను పరిష్కరించుకునే విషయమై నహిద్ ఇస్లాంతో సయ్యద్ అహ్మద్ చర్చలుజరిపారని కథనాలు కూడా వెలువడ్డాయి. 1971నాటి యుద్ధం కొన్నేళ్లుగా ఈరెండు దేశాలమధ్య ప్రధాన సమస్యగా ఉన్న సంగతి తెలిసిందే. అంతకు ముందే పాక్‌ప్రధాని షాబాజ్ షరీఫ్ తాత్కాలిక అధినేత మహ్మద్‌యూనస్‌తో మాట్లాడారు. బంగ్లా విముక్తిపోరాటం తర్వాతనే బంగ్లాకు స్వాతంత్య్ర లభించింది. స్వతంత్ర దేశంగా ఏర్పాటులో భారత్ ఆనాడు కీలక భూమిక పోషించింది. బంగ్లాదేశ్ ఏర్పాటును ఆనాడు తీవ్రంగా వ్యతిరేకించిన చైనా ఇప్పుడు బంగ్లాదేశ్‌వైపు అడుగులు వేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా నిషేధిత సంస్థగా ఉన్న జమాత్ ఎ ఇస్లామిపై తాత్కాలిక ప్రభుత్వం నిషేధం ఎత్తివేసింది. హసీనాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరిగిన పోరాటంలో ఆనాడు ఈ సంస్థ విద్యార్థులు కీలకంగా పనిచేసారు. దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న వాదన బలంగా వచ్చింది. భారత్‌లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జమాత్ ఎ ఇస్లామి పొరుగుదేశంలో హిందూ వ్యతిరేక అల్లర్లను రెచ్చగొట్టింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా పనిచేసే సంస్థ అనిముద్రపడింది. దీనికితోడు బంగ్లాదేశ్‌లో సంభవించిన వరదలకు భారత్ కారణమని తమ దేశానికి ఇష్టంలేని పనులు గతంలో భారత్ చాలా చేసిందంటూ సంస్థ అధినేత షఫీక్ ఉర్ రెహమాన్ అన్నారు. బంగ్లాదేశ్ పాలకులు ఇకపై భారత్‌ను వదిలించుకుని అమెరికా, చైనా, పాకిస్థాన్‌లతో బలమైన సంబంధాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు కూడా. హసీనా ప్రభుత్వం వైదొలిగిన తర్వాత బంగ్లాదేశ్‌లో చైనా, పాక్‌లకు అనుకూల విధానాలు అమలవుతున్నాయనే వాదన బలంగా ఉంది. హసీనా హయాంలో చైనా కంటే భారత్‌తోనే సంబంధాలకు ఎక్కువప్రాధాన్యం ఇచ్చారు. గత జులైలో హసీనా తన చైనా పర్యటనను మధ్యలోనే ముగించుకుని వచ్చేసారు. తీస్తా ప్రాజెక్టుపై భారత్ చైనాలు ఆసక్తితో ఉన్నాయని, అయితే ఆప్రాజెక్టు భారత్ పూర్తిచేయాలని కోరుకుంటున్నట్లు కూడా ఆమె ప్రకటించారు. సహజంగానే చైనాకు హసీనా ప్రకటన నచ్చలేదు. వీటికితోడు చైనా రాయబారి జమాత్ నేతలతో భేటీ కూడా భారత్ వ్యతిరేక కోణంనుంచే చూడాల్సి వస్తోంది. ఆనాడు బంగ్లాదేశ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన చైనా పాకిస్థాన్‌లతోపాటు జమాత్ కూడా వ్యతిరేకించింది. జమాత్ కూడా చైనాలో జరుగుతున్న ఉయ్‌గర్ ముస్లింల ఊచకోతను పక్కనపెట్టి చైనాకు మద్దతివ్వడమే మిటని కొందరు బంగ్లా కాముకులు కొత్తవాదన తెచ్చారు. ఇప్పుడు తాత్కాలిక సారధి మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వపరిస్థితి కూడా డోలాయమానంగా ఉంది. అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులు భారత్‌కు, మహిళలకు, హిందూ వాదులకు ప్రజాస్వామ్యానికి తీవ్ర వ్యతిరేకమని ప్రఖ్యాత రచయిత్రి తస్లీమా నస్రీన్ వ్యాఖ్యలు ఇప్పుడు నిజమనిపిస్తున్నాయి. నిజానికి హసీనా కాలంలో బంగ్లాదేశ్ పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు లేవు. తమ దేశ సార్వత్రిక ఎన్నికల్లో పాక్ హైకమిషన్ జోక్యం చేసుకుంటున్నదన్న ఆరోపణలు కూడా వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వం నుంచే పాక్, చైనాలవైపు అడుగులు పడితే భారత్‌కు కొంత ఇబ్బందికర సమస్యలేనని చెప్పాలి. ద్వైపాక్షిక అంశాల భేటీతోపాటు సరిహద్దుల నుంచే మళ్లీ చొర బాట్లకు ఈ రెండు దేశాలు బంగ్లాలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని తరచూ అల్లర్లను ప్రోత్సహిస్తాయన్నది నిర్వివాదాంశం. మాజీ ప్రధాని హసీనా హయాంలో హింసాత్మక మతసంస్థలపై వేటువేసారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తాత్కాలిక ప్రభుత్వ చర్యలు సవ్యదిశలో లేవు. రానురాను బంగ్లాదేశ్ మరో పాకిస్థాన్‌గా మారిపోతున్నదని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు స్వేచ్ఛగా బంగ్లాలో ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయని ఊహించలేం. ఒకవేళ జరిగినా కచ్చితంగా చైనా, పాకిస్థాన్‌లో తెరవెనుక జోక్యం మరింత తగా పెరిగిపోతుంది. అలాంటి సందర్భంలో భారత్‌కు పొరుగుదేశం నుంచే ముప్పు ఎదురవుతుందని సులువుగా ఊహించుకోవచ్చు. ఈ తరుణంలో ఇప్పుడు అమెరికా వంటి దిగ్గజ దేశాలు జోక్యం చేసుకుని బంగ్లా పరిస్థితిని చక్కదిద్దుతాయా లేక బంగ్లాదేశ్‌పై ఈ దేశాలు ఆంక్షలు విధిగా ప్రకటిస్తాయా అన్నది కాలమే సమాధానం చెప్పాలి. పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌తో స్వాతంత్య్రం వచ్చిన పుట్టి నుంచి పటిష్టమైన స్నేహబంధంతో భారత్ కొనసాగుతోంది. ప్రధానులు ఎంత మంది మారినా మైత్రీబంధానికి ఢోకాలేదు. ఇదేవిధానం ఇప్పుడున్న పరిస్థితుల్లో బంగ్లాలో కొనసాగుతుందా అన్నది ప్రశ్నార్థకమే. అందువల్లనే మారుతున్న బంగ్లా పరిస్థితులను నిశితంగా పరిశీలించాల్సిన తక్షణావసరం భారత్‌కు ముంచుకొచ్చింది. చొరబాట్లను కట్టుదిట్టంగా అరికడుతున్న భారత్ ఇరుగు పొరుగుతో సత్సంబంధాలను పునః సమీక్షించుకోవాల్సిన తక్షణావసరాన్ని బంగ్లాదేశ్ పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయనడంలో సందేహంలేదు.

మన ప్రవర్తనలో ముందుగా మార్పువస్తే సహజంగానే ప్రపంచంలో మార్పు వస్తుంది.



షేక్ స్పియర్

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### విద్యారంగం ప్రక్షాళన

రాష్ట్రంలో ఎందరో పేదలు విద్యకు దూరం అవుతున్నారు. విద్య భారం అయింది. కార్పొరేట్ స్కూల్స్ వచ్చి గవర్నమెంట్ స్కూల్స్‌ను నెమ్మదిగా దెబ్బతీశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రక్షాళన చేయడానికి సిద్ధపడుతుంది. ఇది ముమ్మాటికీ గొప్ప నిర్ణయం. మన విద్యావ్యవస్థలో అనేక లోపాలున్నాయి. వాటిని నిర్మూలించాలి. కానీ ముందు పేదలకు ఉచితంగా విద్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, పదోతరగతి వరకూ సర్కారు ఇవ్వాలి. ప్రైవేట్ బడుల ఫీజులను నియంత్రించాలి. ప్రభుత్వ పాఠశాలలో తగిన సదుపాయాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### చేనేత పార్కులను ఏర్పాటు చేయాలి

చేనేత పార్కులను తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ప్రారంభించాలని ప్రధాని తలపెట్టిన ఈ పథకం విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. కాకతీయుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన వరంగల్ ధర్రీలు, పల్లవుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన కాంచిపట్టు లాంటివి చారిత్రక నేపథ్యాలుగా తోస్తుండగా భౌగోళికంగా ఉన్న కృష్ణ, కావేరి, సరయు, ఛాంబల్ నది తీరాలు పొడుగుపింజ పత్తి అంటే ఏడూ గింజల పత్తి పండించడానికి సహాయ కారిగా ఆ భూములు నిలుస్తున్నాయి. అంతమాత్రమే కాదు తెలంగాణలోని పోచంపల్లి నుండి గద్వాల్ నారాయణ పేట వరకు అది ఒక చేనేత కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి విస్తృతమైన అవకాశాలు కలిగిన గనిగా ఆ ప్రాంతం నిలుస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### సమయం వృథా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్లు శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృథా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకోని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. వ్యసనాలను పాతిపెట్టాలి. కృషిని ఎక్కుపెట్టాలి.

-కె.నారాయణ, హైదరాబాద్

### నీటిలో కరిగే విగ్రహాలను పూజించాలి

నిరంకుశ, వినాయకుడి ప్రతిమను తయారు చేయడం నుంచి పూజించడం, నిమజ్జనం చేయడం దాకా అంతా ప్రకృతి కేంద్రంగా జరుగుతుంది. అంటే సంప్రదాయ పూజ పద్ధతిలో 'రీసైకిల్' అనే ఒక పర్యావరణ నియమం మనకు స్పష్టంగా కనబడుతుంది. కానీ ప్రస్తుతం సమాజంలో వినాయక చవితి పండుగ జరుపుకొనే విధానం పర్యావరణ విధ్వంసం కలిగించే విధంగా ఉంటున్నది. మట్టితో తయారు చేసిన ప్రతిమలకు బదులుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనే విష రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ఆనవాయితీగా మారిపోయింది. ఈ పద్ధతిని విడనాడి మట్టిలో నీటిలో కరిగే వాటిని పూజిస్తాం.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్రప్రభుత్వం చేతులెత్తేసిందని చెప్పవచ్చును. ఎక్కడా నిబంధనలప్రకారం వీటివినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు వీటిని చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కేవాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్లు లాంటి చిన్న చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూఉన్నారు. వీటిలో కూడా అధికారుల చేతివాటంస్పష్టంగాకనిపిస్తుంది. ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉండడం వల్ల అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థంకావడం లేదు.

-ఎస్.జైనుల్లా, రాయచోటి

### తల్లిదండ్రులే మానసిక నిపుణులవ్వాలి

నేటి సమాజంలో తల్లిదండ్రులు కేవలం పిల్లల సంరక్షకులుగా మాత్రమే కాకుండా, వారిమానసిక నిపుణులుగా కూడా మారవలసిన అవసరం ఉంది. పిల్లల శారీరక, మానసిక, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. సమాజంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, భావోద్వేగాలు, ఆలోచనా విధానం సరిగ్గా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పిల్లల ప్రవర్తన, డబ్బుల వినియోగం, ఆరోగ్యం, స్నేహితులు, ఇంటర్నెట్ వాడకంవంటిఅంశాలను గమనించాలి.

-బి. సురేష్, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ చిలుక జోస్యం?

**ఎవరెన్ని చెప్పినా, ప్రజలకు, ముఖ్యంగా రైతులకు వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే విశ్వాసం పెరిగిపోతున్నది. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశీలన కేంద్రాలపై జోకులు వేసుకునే పరిస్థితులకు దిగజారిందంటే ఊహించుకోవచ్చు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా కేంద్ర పెద్దలు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను, వాతావరణ పరిస్థితులను సాధ్యమైనంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉండేవిధంగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి.**

దామెర్ల సాయిబాబ

రూపం, వేషం, భావం కంటే చెప్పేమాటలు ఎంత వరకు విశ్వసనీయంగా ఉంటాయనేదాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపై కానీ నమ్మకం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయం అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువల పెరుగుతుంది. సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది మంది ప్రజలకు ప్రధానంగా రైతుల జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందించాల్సిన వాతావరణ పరిశీలన కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశంలో కోట్లాది మంది రైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడం లేదు. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైన సమాచారం ఇవ్వడంతో విఫలమవుతున్న మాట వాస్తవం. ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాల పట్ల రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతోమంది అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సమగ్రమైన, సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్నప్రశ్న. ప్రధానంగా రుతుపవనాలను, వర్షపాతాలను, వాయుగుండాలను అంచనా వేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఏదో కొన్ని సందర్భాల్లో తప్ప వారు చెప్పేమాటలకు, వేసే అంచనాలకు జరుగుతున్న దానికి పొంతన లేకుండాపోతున్నది. గతవారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో కురిసిన, కురుస్తున్న కుంభవృష్టి గురించి అంచనాలు వేయడంలో విఫలమయ్యారనేచెప్పొచ్చు. వాతావరణ శాఖేకాదు ఇంజినీరింగ్ విభాగం కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. గోదావరి, కృష్ణా నదుల ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక పరివాహక ప్రాంతాల్లో గత రెండునెలలుగా కురిసిన వర్షాల కారణంగా ఆ రాష్ట్రాల్లోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులే కాదు తెలుగు రాష్ట్రాల్లోని శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, తదితర ప్రాజెక్టులన్నీ ఆగస్టు చివరి వారం నాటికే నిండుకుండలా కళకళలాడుతున్నాయి. వర్షాకాలం మరో మూడు నెలలు ఉంది. అల్పపీడనాలు, వాయు గుండాలు, తుఫాన్లు ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయి. వీటి ద్వారా వచ్చే వర్షాలు, వరదల ద్వారా వచ్చే నీరు సముద్రం పాలుకావాల్సిందే. ఇప్పటికే వేలాది టిఎంసిల నీరు సముద్రునిపాలైంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా ఉండాలి. ఎగువప్రాంతం నుండి ప్రాజెక్టులో వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనా వేసు కొంటూ నీటిని కిందికి వదులుతూ ఇరవై నాలుగు గంటలు మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. భారీ ప్రాజెక్టులే కాదు పెద్దపెద్ద చెరువులు, చివరకు చిన్ననీటి వనరుల విషయంలో కూడా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఒక్కసారిగా ఎగువ నుండి వరద ప్రవాహం పెరిగితే ప్రాజెక్టును కాపాడుకుంటూ నీటిని కిందకి వదలాలి. అలా వదిలేముందు ముంపు ప్రాం తాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ఇవన్నీ అధికారులకు తెలియని విషయాలేమి కాదు. అయినా తరుచుగా విఫలమౌతున్నారు. ఇష్టానుసారంగా నాలాలు, నదుల ఒడ్డున ఆక్రమణలు కూడా ఇందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడు జరిగిన వరదల బీభత్సానికి ఇలాంటి కారణాలే కన్పిస్తున్నాయి. నదుల్లోని, వాగుల్లోని ప్రవాహాన్ని అడ్డుకుంటూ అక్రమంగా ఇళ్లు, కాలనీలు నిర్మిస్తే ఆ నదులు, వాగులు ఇళ్లల్లోకి వస్తాయనే పెద్దల నాటి మాట ఇప్పుడు రుజువు అవుతున్నది. మరో ఐదారురోజులు వర్షాలు పడే అవకాశాలున్నాయి అంటూ వాతావరణ శాఖ తన సహజ ధోరణిలో ప్రకటనలిచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిపోయింది.

## ఒక్క మాట

20.5సెంటీ మీటర్లు మించి ఉంటే అత్యంత భారీ వర్ష సూచన చేసే రెడ్‌ఎలెర్ట్ హెచ్చరికలు జారీచేయాలి. 11.5 సెంటిమీటర్లు పైన ఉంటే ఆరెంజ్ ఎలెర్టు, 6.4సెంటీ మీటర్లు పైనా ఉంటే ఎల్లో ఎలెర్ట్ జారీచేయాలి. గత శనివారం రాత్రి కొన్ని ప్రాంతాల్లో రికార్డుస్థాయిలో 50 సెంటీ మీటర్లు దాటి కుంభవృష్టి, మరోపదిచోట్ల 30 సెంటీమీటర్లు దాటి వర్షంకురిసినా అంచనా వేయలేకపోయారు. ఫలితంగా ముందుగా సమాచారం రాకపోవడంతో ప్రజలనుఅప్రమత్తం చేయకపోవడం భారీనష్టాన్ని చవిచూడాల్సివచ్చింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోల్‌కతా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్ర నష్టాన్ని కలిగించడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందింది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, ఎండలు రుతుపవనాలు వర్షపాతాలు వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కతా కేంద్రంగా వాతావరణ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఆ తర్వాత అది అంచలంచెలుగా అభివృద్ధిచెంది దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. అందుకోసం యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయితే ఇందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదని కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనం ఉపయోగిస్తున్న రిగ్రషన్ మోడల్ కొన్ని పరిమితుల్లో పనిచేస్తుందని వారు అంటున్నారు. దీర్ఘకాలిక అంచనాలకు కొంతమేరకు ఉపయోగపడినా స్వల్పకాలిక అంచనాలకు మాత్రం దీని ద్వారా ఏ పరిస్థితుల్లోనూ రూపొందించలేమనే వారి వాదన. అమెరికా లాంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే అంచనాలను అందిస్తున్నాయి. ఇలాంటి ఎన్నో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరిజ్ఞానంతో కాలం గడుపుతున్నారు. రుతుపవనాల గమనం వర్షపాతం విషయంలో భారత వాతావరణ విభాగం కచ్చితమైన సమాచారం ఇవ్వలేకపోతుందనే విషయం గతంలో పార్లమెంటులో కూడా బాధ్యత కలిగిన పాలకపెద్దలే అంగీకరించారు. 1988 నుండి 2012 వరకు పాతికేళ్లలో వెలువడిన దీర్ఘకాలిక రుతుపవనాల వర్షపాతం అంచనాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు పన్నెండేళ్లలో మాత్రమే కచ్చితమైన సమాధానాలు వెలువడ్డాయని స్వల్పకాలిక ప్రశ్నకు సమాధానంలో పార్లమెంటులో మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులను అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక, గణాంక విధానాల్లో అంచనాలు వేస్తున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది. కొన్నివేల వాతావరణ కేంద్రాల నుంచి విశ్లేషణలు సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతి. చాలావరకు స్వల్పకాలిక అంచనాలకే తోడ్పడుతుంది. గణితశాస్త్ర ఆధారంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనావేసేది సంఖ్యాత్మక పద్ధతి. ఈ పద్ధతిని 1940 నుంచి అనుసరిస్తున్నప్పటికీ ఆ తర్వాతకాలంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రస్తుత వాతావరణానికి సంబంధించి నిర్దిష్ట వివరాలను భారీఎత్తున సేకరించి వాతావరణాన్ని కచ్చితంగాఅంచనా వేయవలసి ఉంటుంది. ఇక గణాంక పద్ధతులను సంఖ్యాత్మక పద్ధతిలో అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయవచ్చు అంటున్నారు. అమెరికా తదితర దేశాల అనుభవాలు ఈ వాదాన్ని బలపరుస్తున్నాయి. అమెరికా జాతీయ వాతావరణ కేంద్రం చిన్నస్థాయి కంప్యూటర్లను ఉపయోగిస్తుండగా ఐరోపా కేంద్రం ఐబిఎం వ్యవస్థ ద్వారా అద్భుత ఫలితాలను సాధిస్తుంది. ఈ కాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడి వాయువ్య దిశగా పయనించి వర్షాన్ని ఇస్తాయి. అందులో కొన్నితుఫాన్‌లుగా కూడా మారుతాయి. ఎవరెన్ని చెప్పినా, ప్రజలను, ముఖ్యంగా రైతులను వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపైనమ్మకాలు సన్న గిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే విశ్వాసం పెరిగిపోతున్నది. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశీలన కేంద్రాలపై జోకులువేసుకునే పరిస్థితులకు దిగజారిందంటే ఊహించుకోవచ్చు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా కేంద్రపెద్దలు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను, వాతావరణ పరిస్థితులను సాధ్యమైనంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉండేవిధంగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. ●

# అసమానతలను పెంచి పోషిస్తున్న నిరక్షరాస్యత!

బి.మధుసూదన్ రెడ్డి

విద్యావంతులు నాయకత్వం వహించే సమాజం సుస్థిర సమగ్రాభివృద్ధి దిశలో పయనిస్తుంది. విద్యతోనే అన్ని సమస్యలకు సమాధానాలు దొరుకుతాయి. పేదరిక నిర్మూలనలో విద్యపాత్ర వెలకట్టలేనిది. ప్రపంచ దేశాల తొలి ప్రయత్నం అక్షరాస్యత రేటును పెంచడం అవుతుంది. అక్షరాస్యులకు ఉన్నత విద్య గొడుగును కల్పిస్తే కుటుంబాల జీవనశైలిలో సమూల మార్పులు చోటు చేసుకుంటాయి. విద్యకు తొలిమెట్టు అక్షరాస్యత మాత్రమే. నిరక్షరాస్యత సమాజం నిశిధిలో మగ్గినట్లే. అక్షరాస్యతను విస్తరిస్తే విద్యాకుసుమాల సుగంధం సమాజంలో వ్యాపిస్తుంది. దేశ సమగ్రాభివృద్ధి అక్షరాస్యత రేటుతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచ వయోజనుల అక్షరాస్యత రేటు 86 శాతం (పురుషుల్లో 90శాతం, స్త్రీల్లో 83 శాతం) ఉండగా భారతదేశ అక్షరాస్యత రేటు77.7శాతంగా (పురుషుల్లో 86 శాతం, స్త్రీల్లో 67శాతం) నమోదు అయింది. ప్రపంచదేశాల్లో 15-24 యేళ్ల యువతలో అక్షరాస్యత రేటు 92 శాతంగా ఉంది. ఉన్నత విద్యలో చేరుతున్న భారత యువతకు సంబంధించిన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఈఆర్) 27.1 శాతంగా ఉండగా, ప్రపంచ దేశాల్లో అత్యధికంగా టెర్షరీస్థాయి విద్య ఆస్ట్రేలియాలో 67 శాతంగా నమోదు అయింది. ప్రపంచంలోని 145 పేద అల్పాదాయ, మధ్యఆదాయవర్గ దేశాల విద్యారంగాలకు అభివృద్ధి చెందిన దేశాలు చేయూతను ఇవ్వాలి. విశ్వ విద్యకు, ఆరోగ్య కల్పనకు పెద్ద పీట వేయాలి. సామాజిక ఆర్థిక ప్రగతి, పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు, అధిక జనాభా, శాంతిసామరస్యాల జీవనం లాంటివి విద్యతోనే పరిష్కరించబడతాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 జాబితాలో 4వ లక్ష్యంగా నాణ్యమైన విద్యకు పెద్ద పీట వేశారు. ఐరాస ఎజెండా 2030కి సంబంధించిన 2021 నివేదిక ప్రకారం కొవిడ్-19 కల్లోలం విద్యారంగాన్ని అత్యంత ప్రభావితం



చేసిందని తేలింది. విద్యకు విఘాతం కలిగితే అన్ని రంగాలపై దాని దుష్ప్రభావం పడుతుంది. పేదలు, అల్పఆదాయ వర్గాల పిల్లల విద్యార్జన కుంటుపడింది. ప్రపంచవ్యాప్తంగా గత పది యేళ్లలో (2010-19) సెకండరీ విద్య పూర్తి చేసిన యువత 46శాతం నుంచి 53శాతానికి పెరిగారు. 2010లో ప్రాథమిక విద్య70 శాతం ఉండగా, 2018లో 84 శాతానికి పెరిగింది. 2030నాటికి 89శాతానికి చేరవచ్చని ఐరాస అంచనా వేస్తున్నది. కరోనావిపత్తుతో 2030నాటికి 200మిలియన్ల ప్రపంచ బాలలు పాఠశాల విద్యకు కూడా దూరంగా ఉంటారని అంచనా. నేటికీ 65శాతం పాఠశాలల్లో మాత్రమే కనీస వసతులు కల్పించబడి ఉన్నాయి. నిరంతర విద్య కల్పనతోపాటు నైపుణ్య శిక్షణలను పెంపొందించే కృషి జరగాలి. విద్యారంగంలో లింగ వివక్ష మరింత దుష్ప్రభావాన్ని చూపుతున్నది. బాలికలకు విద్యను అందిస్తే అనంతర కాలంలో కుటుంబమే విద్యావంతుల కోవెల అవుతుంది. మహిళా సాధికారతకు మహిళా విద్య ప్రధాన ఆయుధం కావాలి. పాఠశాలలు లేకపోవడం, వసతుల లేమి, బాలికలకు టాయిలెట్స్ కొరత, విద్యుత్ కనెక్షన్ లేకపోవడం, ఆధునిక ఐసిటి వనరుల లేమి, నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, పేదరికం, అధిక జనాభా లాంటి ప్రతికూలతలు విద్యావ్యాప్తిని నిరోధిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధికి దోహదపడే అంశాలుగా పేదరిక నిర్మూలన, ఉచిత విద్య కల్పన, వైద్య ఆరోగ్య వసతులు, సామాజిక రక్షణ, ఉద్యోగ ఉపాధుల కల్పన, వాతావరణ ప్రతికూల మార్పులను తగ్గించడం లాంటి చర్యలు తీసుకోవడం మరువరాదు. అందరికి నిర్బంధ పాఠశాల విద్య ఉచితం చేయాలి. వృత్తి నైపుణ్యాలు అందించే విద్య ప్రణాళికలు వేసి కార్యరూపం ఇవ్వాలి. ఉన్నత విద్యలో జిఈఆర్‌ను క్రమంగా పెంచేలా చర్యలు తీసుకోవాలి. విశ్వం కుగ్రామమైన ఈ డిజిటల్ యుగంలో దేశాల మధ్య అసమానతలు ప్రపంచ మానవాళికిప్రతిబంధకాలు కానున్నాయి. విద్యతోనేవిశ్వకళ్యాణం కలుగుతుందని, మానవాళి సంక్షేమానికి విద్యఉత్తమ ఉపకరణమని తెలుసుకొని అందరుపిల్లల్ని, యువతను విద్యావంతులుగా మార్చేమహాయజ్ఞంలో అందరం భాగస్వామ్యంకావాలి. ●

# బాధితులను ఆదుకోవాల్సిన తరుణమిదే!

పుల్లూరు వేణుగోపాల్

ఏకధాటిగా కురిసిన వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేశాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. విలయ తాండవం చేసిన వరదలతో రోజువారి కూలీలు, చిన్నాచితక ఉద్యోగాలు, వ్యాపారాలతో బతుకుబండి నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులతోపాటు మరెందరినో వరదలు అత్యంత దారుణంగా దెబ్బతీశాయి. చెరువులకు గండ్లు పడడంతో ముంపు ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. కొట్టుకుపోయిన రోడ్లు జలవిలయానికి అద్దంపడుతున్నాయి. రాకపోకలు లేక జనజీవనం స్తంభించిపోయింది. ఆహారం, తాగునీరు, నిత్యావసరాల కోసం బాధితులు అల్లాడుతున్నారు. ఎటుచూసినా కట్టుబట్టలతో మిగిలిన ప్రజలు, కూలిపోయిన ఇండ్లు, చెరువులను తలపిస్తున్న పంటపొలాలు, కూలిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన రహదారులు వరదల్లో కొట్టుకుపోయిన వాహనాలు, విపరీతమైన పశు నష్టం, బట్టలు, బియ్యం, వంటసామాగ్రి, టీవీలు, వాషింగ్ మిషన్లు, ఫ్యాన్లు ఇతర వస్తువులన్నీ వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఎటు చూసినా బురదతో నిండిన ప్రాంతాలే. రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు 20మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. భారీ వరదల కారణంగా భవిష్యత్తు ఉన్న ఒక యువ సైంటిస్ట్, ఆమె తండ్రి అసువులు బాశారు. వరద బీభత్సం ప్రజల కంట కన్నీరు మిగిల్చింది. అయిన వారిని కోల్పోయిన వారు కొందరైతే కట్టుబట్టలతో మిగిలిన వారు మరికొందరు. విద్యార్థుల ఉద్యోగుల ధ్రువపత్రాలు, పట్టాలు, బ్యాంకు దస్త్రాలు, వైద్య రిపోర్టులు అన్నీ కూడా వరదలో కొట్టుకుపోయి బాధితులను కలవరపెడుతున్నాయి. ఆస్తి పత్రాలు, భూముల పట్టాదారు పాసుపుస్తకాలు, విద్యార్థుల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు అన్ని కొత్తవి ఇచ్చేలా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. ఇప్పటికే ప్రజలు రకరకాల జ్వరాలతో ఆస్పత్రుల తిరుగుతున్నారు. ఈ వరద దెబ్బకు మరిన్ని అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉంది. పారిశుధ్యం పడకేయకుండా చూసుకోవాలి. వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి అంటు రోగాలు ప్రబలకుండా చూసుకోవాలి. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లు అంచనాలున్నాయి. ప్రజల ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆస్తులు ముఖ్యంగా రహదారులు, చెరువులు నీటిసరఫరా, వంతెనలు రైల్వేలు, విద్యుత్ రంగాలకు కూడా అపారమైన నష్టం జరిగింది. వరద బాధితులను



ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. ఇది మానవత్వం చూపాల్సిన సమయం. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, కార్పొరేట్‌సంస్థలు, కార్పొరేట్ హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థలు, సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు, వ్యాపార సంస్థలు ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాల్సిన సమయమిది. ఇప్పటికే ఉద్యోగ సంఘాలు, ఇతర సంఘాల వారు పెద్దఎత్తున విరాళాలు సమర్పిస్తున్నారు. మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఎడతెరిపిగా కురుస్తున్న వర్షాలను లెక్క చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అధైర్యం వద్దు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యనే ఉంటూ వారికి మనోధైర్యం కల్పిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వరదబాధితులకు పునరావాసం కల్పించడమే కాకుండా వారికి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తూ సర్వశక్తులు ఒడ్డుతూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, వైద్యశిబిరాల ఏర్పాటు మొదలైనవి యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల తక్షణ అవసరాలు తీర్చేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేస్తున్నవి. మృతుల కుటుంబాలకు, పంట పశునష్టాలకు, బాధిత కుటుంబాలకు తక్షణ అసవరాలకు ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో భారీవర్షాల వలన సంభవించిన నష్టం అపారం. చెరువులు, నదులు నాళాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వలన వరద వెళ్లే మార్గం లేక ఇళ్లను ముంచేసింది. దీనికి అందరూ బాధ్యులే. రాజకీయ పార్టీలు ఒకరిని ఒకరు నిందించుకోవడం మానుకొని బాధితులను ఆదుకోవాలి. ప్రభుత్వానికి అండగా నిలవాలి. అన్ని పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి సహాయచర్యల్లో నిమగ్నం కావాలి. ఇప్పటికైనా జలప్రవాహానికి అడ్డుగా ఉన్నఅక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో అక్రమనిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుంటే ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. అన్నిచోట్ల ప్రజలు తమ జిల్లాల్లో హైడ్రాను అమలు చేయాలని కోరుతున్నారు. వరదల నివారణకు ప్రభుత్వాలు శాశ్వతచర్యలు తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం కోరినట్టు కేంద్రం వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగు సహాయ సహకారాలు అందించి బాధితులను ఆదుకోవాలి. నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వరదబాధితులకు ఆపన్నహస్తం అందించడం కనీసధర్మం. ప్రతి ఒక్కరూ విధిగా ఉదారంగా వారికి సహాయపడాలి. సహాయ చర్యల్లో ప్రభుత్వానికి తమవంతు తోడ్పాటును అందించి, వీలైనంత తొందరలో ప్రజాజీవనం గాడినపడేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ●

# భారత్-సింగపూర్ బంధం మరింత బలోపేతం

## ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నతీకరించుకున్న భారత్

**సింగపూర్, సెప్టెంబరు 6:** భారత్-సింగపూర్ బంధం మరింత బలపడనుంది. ద్వైపాక్షిక సంబంధాలను ఇరు దేశాలు తాజాగా 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఉన్నతీకరించుకున్నాయి. సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సేవల రంగాలకు సంబంధించి నాలుగు కీలక అవగాహన ఒప్పందాలను (ఎంఒయులు) కూడా కుదుర్చుకున్నాయి. సింగపూర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనవేళ గురువారం ఈ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఆ దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నంలతో మోడీ విడివిడిగా భేటీ అయ్యారు. పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారితో విస్తృతంగా చర్చలు జరిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి సింగపూర్ మద్దతు ప్రకటించింది.

**అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తి:** ప్రగతి పథంలో సింగపూర్ ప్రస్థానాన్ని లారెన్స్ వాంగ్‌తో సమావేశంలో మోడీ కొనియాడారు. అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికీ సింగపూర్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశీయంగా అనేక సొంత సింగపూర్‌లను తయారు చేసుకోవాలని భారత్ కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ దిశగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తుండటం సంతోషాన్నిస్తోందన్నారు. అనుసంధానత, డిజిటలైజేషన్, ఔషధాలు- ఆరోగ్య సేవలు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, రక్షణ, భద్రత, విద్య, కృత్రిమ మేధ (ఎఐ), ఫిన్‌టెక్, శాస్త్ర సాంకేతికత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార స్థాయిలను మోడీ, వాంగ్ సమీక్షించారు. సింగపూర్‌ను ఢిల్లీకి కీలక భాగస్వామిగా ప్రధాని అభివర్ణించారు. భారత్‌లో ఆ దేశ పెట్టుబడులు 16వేలకోట్ల డాలర్ల వరకు ఉన్నట్లు గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు ప్రవాహం మరింత పెరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.



**భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు:** సింగపూర్‌లోని పలు ప్రముఖ కంపెనీల సిఇఒలు, పలువురు వ్యాపారవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశంలో మోడీ పాల్గొన్నారు. భారత్‌లో విమానయానం, ఇంధనం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వారితో అన్నారు. వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విమానయాన రంగంలో దేశీయంగా ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని.. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు భారత్‌కు 100కుపైగా కొత్త విమానాశ్రయాలు, మరిన్ని విమానయాన సంస్థలు అవసరమని తెలిపారు. వచ్చే కొన్నేళ్లలో భారత్‌లో రూ.5లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు పెడతామని సింగపూర్ కంపెనీలు తాజాగా హామీ ఇవ్వడం విశేషం.

**తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం**
సింగపూర్‌తో సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం కోసం ఆ దేశంలో తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని భారత్ ఏర్పాటు చేయనున్నట్లు మోడీ ప్రకటించారు. ఈ తరహా కేంద్రం ప్రపంచంలో ఇదే మొట్టమొదటిది అవుతుందని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు సింగపూర్‌లో 'ఇన్వెస్ట్ ఇండియా' కార్యాలయాన్ని స్థాపిస్తామని కూడా ప్రధాని చెప్పారు.



# వినేశ్‌ఫొగట్, పునియాకు కాంగ్రెస్ తీర్థం

## ఖర్గే సమక్షంలో చేరిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న హర్యానాలో రాజకీయ వేడి పెరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కూడా పెరిగాయి. ప్రముఖ రెజ్లర్లు వినేశ్‌ఫొగట్, భజరంగ్‌పునియాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇద్దరూ ఒలింపిక్‌క్రీడాకారులే. గత ఏడాది రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా లేవనెత్తిన నిరసనల్లో వీరు కీలకంగా వ్యవహరించారు. శుక్రవారం సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ అభిమతాన్ని స్పష్టంచేసారు. 30ఏళ్ల ఈ కీలక రెజ్లర్లు ఫొగ్, పూనియాలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చక్‌దే ఇండియా, చక్‌దే హర్యానా మా ప్రతిభ కగలిగిన ఛాంపియన్లు వినేశ్ ఫొగట్; భజరంగ్‌పూనియాలను కలిసాను. ప్రపంచంలోనే భారత్‌ను గర్వకారణంగా నిలిపిన వీరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అంటూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

**రైల్వే ఉద్యోగానికి రాజీనామా:** కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొన్ని గంటలముందే వినేష్ ఫొగట్ తన రైల్వే ఉద్యోగానికి రాజీనామాచేసారు. ఉత్తరరైల్వేలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ పోస్టుకు వ్యక్తిగత కారణాలను చూపిస్తూరాజీనామాచేసారు. తన రాజీనామా పత్రాన్ని సోషల్ మీడియాలోపోస్టుచేసారు. రైల్వేలకు సేవలందించడం తనకు జీవితంలో గుర్తుండిపోతుందని ప్రస్తుతపరిస్థితుల్లో తన జీవితాన్ని రైల్వే సేవలనుంచి వేరుచేసుకోవాలని భావిస్తూ రాజీనామా పత్రాన్ని సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. 50 కిలోల విభాగంలో ఫైనల్స్ వరకూ వెళ్లిన ఫొగట్ బరువు కారణంగా అనర్హత వేటుకు గురయిన సంగతి తెలిసిందే. తీవ్రమన స్థాపానికి గురయిన ఫొగట్ రెజ్లింగ్‌కు రిటైర్మెంట్‌కూడానరపకటించింది. గత వారంలోనే ఆమె హర్యానా పంజాబ్ శంభు సరిహద్దుల్లోకి వచ్చిన తర్వాత ఆమె రైతులకు సైతం తన మద్దతును తెలిపింది. హర్యానా బిడ్డగా తాను రైతులకు మద్దతునిస్తానని ఆమె ప్రకటించింది. రైతుల ఆందోళన 200 రోజులకు చేరిం దని, మీహక్కులు నెరవేరాలని, మీ లక్ష్యం సిద్ధించాలని తాను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.మనం కూడా భారత పౌరులమేనని మనవాణి వినిపించడం రాజకీయంకాదని, ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకోవాలని కోరారు.

**కాంగ్రెస్‌కు మంచి బూస్ట్**
అంతర్జాతీయంగా పేరుపొందిన రెజ్లర్లు భజరంగ్ పూనియా, వినేశ్ ఫొగట్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆ పార్టీకి బూస్ట్ ఇచ్చినట్లయిందని నేతలు చెపుతున్నారు. రైతుల మద్దతు కూడా పొందుతామని హర్యానా బ్లాక్‌లో కాంగ్రెస్ భావిస్తోంది. 2014నుంచి హర్యానాలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు రైతుల మద్దతు ఎంతో మేలుచేస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. అలాగే ఇండియా కూటమి మిత్ర పక్షం ఆప్‌తో కూడా చర్చలు జరిపేందుకు మరింత మార్గం ఏర్పడుతుందన్నారు. ఆప్ పది స్థానాలు కావాలని కోరుతుంటే కాంగ్రెస్ పార్టీకే వలం ఐదు సీట్లుమాత్రమే ఇస్తామని చెపుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఐదు లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న తర్వాత కాంగ్రెస్‌పార్టీకి హర్యానాలో అధికారం ఖాయం అన్న ధీమా పెరిగింది.

**పొగట్, పునియా రాజీనామాలకు రైల్వేలు బ్రేక్**
కాంగ్రెస్‌లో చేరిన ఒలింపిక్స్ రెజర్లు రాజీనామాలకు రైల్వేలు మెలికపెట్టాయి. వారి రాజీనామాలను ఇప్పటివరకూ ఆమోదించలేదని, కనీసం పరిశీలనలోకి కూడా తీసుకోలేదని చెపుతున్న రైల్వే అధికారులు వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాల రాజీనామాలు ఆమోదించేంతవరకూ వారు ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హులుకాదని చెపుతున్నారు. దీనితో రాజకీయాల్లోకి రావాలన్న పూనియా, ఫొగట్‌ల లక్ష్యానికి రైల్వేలు బ్రేకులు వేసినట్లయింది. ఇప్పటివరకూ వారి రాజీనామాలు ఆమోదించలేదని, అలాంటప్పుడు ఎన్నికల్లో పోటీ ప్రసక్తి రాదని అధికారులు స్వయంగా కొందరు వెల్లడించారు.

# కుటుంబ పెద్ద మహిళకు సాలీనా రూ.18 వేలు

## డిగ్రీ నిరుద్యోగులకు ప్రయాణభత్యంగా మూడువేలు

## యేడాదికి మహిళలకు రెండు ఉచిత సిలిండర్లు

## జమ్ముకాశ్మీర్‌లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో

**శ్రీనగర్,సెప్టెంబరు 6:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకుగాను భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదలచేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం జమ్ములో ఈమేని ఫెస్టోను విడుదల చేసారు. అభివృద్ధి, భద్రత ఆర్థికవృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బిజెపి స్పష్టంచేసింది. జమ్ముకాశ్మీర్‌లో సుస్థిరత ప్రగతికి బిజెపి కట్టుబడి ఉంటుందని వెల్లడించింది. కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా 18 వేల రూపాయలు ఇచ్చేందుకు మా సమ్మాన్‌యోజన అనేపథకం తీసుకువస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ప్రగతి శిక్షా యోజన కింద కళాశాల విద్యార్థులకు ట్రావెల్ అలవన్స్‌గా ఏటా 3వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన కింద జమ్ముకాశ్మీర్‌లో ఐదు లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లు, లాప్‌టాప్‌లు ఇస్తామని వాగ్దానంచేసింది. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ 370వ అధికరణం రద్దు చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో శాంతి, ప్రగతి సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మౌనంగా నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభంలేదని, నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను అంగీకరిస్తున్నారా లేదా అనేది రాహుల్‌గాంధీ దేశ ప్రజలు, జమ్ముకాశ్మీర్ ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. 370 అధికరణం అనేది గతచరిత్ర అని ఎట్టిపరిస్థితుల్లోను పునరుద్ధరణ జరగదని చెప్పారు. అధికరణం 370 కారణంగానే జమ్ముకాశ్మీర్‌యువకులు హింసవైపు మళ్లారని ఆయన గుర్తుచేసారు. బిజెపికి జమ్ముకాశ్మీర్‌తో చారిత్రక బంధం ఉందన్నారు. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులుచేసిన కృషిని గుర్తుచేసారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటినుంచి జమ్ముకాశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేం నిరంతరం ప్రయత్ని స్తున్నామని కశ్మీర్ భారత అంతర్భాగమని ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుందని, కాశ్మీర్ భారత అభివృద్ధిలో భాగంగా ఉంటుందని, అందుకు బిజెపి ధృడసంకల్పంతో ఉందన్నారు.





# 30యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడని అరెస్ట్ వారెంట్!


**పాట్నా, సెప్టెంబరు 6:** 34 యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడనే కేసులో ఓ కానిస్టేబుల్‌పై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారి చేసిన అరుదైన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1990లో బీహార్‌లోని సహర్సా రైల్వేస్టేషన్‌లో అప్పటి కానిస్టేబుల్ సురేశ్ ప్రసాద్ సింగ్ విధులు నిర్వర్తించేవాడు. 1990 మే 6న స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పై కూరగాయల మూటను తీసుకువెళుతున్న సీతాదేవి అనే మహిళను ఆపి, రూ.20 లంచం ఇవ్వాలని సురేశ్ ప్రసాద్ డిమాండ్ చేశాడు. ఆమె అతడికి డబ్బులు ఇస్తున్న సమయంలో అప్పటి రైల్వేస్టేషన్ ఇన్‌ఛార్జి కానిస్టేబుల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో అతడిని అరెస్ట్ చేశారు. అయితే 1999లో ఆ కానిస్టేబుల్ బెయిల్ తీసుకుని పరారయ్యాడు. దీంతో అతడికి బెయిల్ రద్దు చేసి, అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. నిందితుడు తప్పుడు చిరునామా, వివరాలు ఇవ్వడంతో అతడి ఆచూకీ పోలీసులకు దొరకలేదు. మాజీ కానిస్టేబుల్‌ను అప్పటి నుంచి పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంతో ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరు పరచాలని ముప్పైనాలుగు యేళ్ల తర్వాత స్పెషల్ విజిలెన్స్ జడ్జి సుదేష్ శ్రీవాస్తవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ని ఆదేశించారు. పోలీసు శాఖలో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తున్న సమయంలో తాజాగా ఈ కేసుపై కోర్టు దృష్టి సారించినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా సావిత్రి జిందాల్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత సంపన్న మహిళ సావిత్రి జిందాల్ హర్యానా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొన్నాళ్లక్రితం వరకు ఆమె బిజెపి టికెట్‌తో హిస్సార్ నుంచి బరిలోకి దిగుతారని భావించారు. కానీ ఇటీవలే కమలం పార్టీ 67 మంది అభ్యర్థులతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో హిస్సార్ నియోజకవర్గం ఉన్నా, సావిత్రికి ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఆ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కమల్‌గుప్తాకు కేటాయించింది. ఆయన గత రెండుసార్లుగా అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. బిజెపి ప్రకటన తర్వాత ఆమె జిందాల్ చౌక్‌కు చేరుకోగా భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ హిస్సార్ నా ఇల్లు. అక్కడి ప్రజల గోడును వినాల్సిన బాధ్యత నాపై ఉంది అని పేర్కొన్నారు. తాను బిజెపిలో చేరలేదని, కాంగ్రెస్‌ను వీడలేదని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. తన కుమారుడు, కురుక్షేత్ర ఎంపి నవీన్ జిందాల్ ఆధ్వర్యంలో కురుక్షేత్రలో జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదులో తాను పాల్గొనలేదని వెల్లడించారు. తాను బిజెపి సీనియర్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయంతో ఆగ్రహంగా లేనని పేర్కొన్నారు. ఇదే తన చివరి ఎన్నికలని ఆమె ప్రకటించారు. బిజెపి హయాంలో చాలా పనులు చేసినా ఇంకొన్ని మిగిలే ఉన్నాయని వెల్లడించారు. ఈసారి విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పనులు మొత్తం పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి టికెట్ ఇచ్చిన కమల్‌గుప్తాకు స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శి తరుణ్‌జైన్ నిరసన వ్యక్తం చేశారు. తన ఇంట్లో సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేశారు. ఈసారి నియోజకవర్గ ప్రజలు ఆయన డిపాజిట్ గల్లంతు చేస్తారని పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామిక కుటుంబానికి చెందిన సావిత్రి జిందాల్ ఆస్తిమొత్తం ఆగస్టు 21 నాటికి 39.5 బిలియన్ డాలర్లు. వీరి కుటుంబానికి పలు రంగాల్లో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈమె కుమారుడు నవీన్ జిందాల్ ప్రస్తుతం బిజెపి ఎంపిగా ఉన్నారు.



# కర్ణాటకలో 'కొవిడ్' స్కాం కలకలం.. కీలక పత్రాలు గల్లంతు!



**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటకలో మరో కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. కొవిడ్ సమయంలో కోట్లాది రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీ ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కీలక పత్రాలు కనిపించకుండా పోయినట్లు ఆ కమిటీ గుర్తించింది. దీనిపై కేబినెట్‌లో చర్చించిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిజెపి హయాంలో చోటు చేసుకున్న ఈ అక్రమాలపై చర్యలకు సిద్ధమవుతోంది. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ముడా స్కామ్ ఇబ్బందిపెడుతోంది. ఆయన భార్య పార్వతమ్మ పేరిట మైసూర్ ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు, విజయనగరంలో స్థలాలు కేటాయించింది. సిఎం మౌఖిక ఆదేశాలతో మైసూరు నగరాభివృద్ధి సంస్థ అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని బిజెపి ఆరోపించింది. ఈ తరుణంలో బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై తాజా నివేదిక వెలువడింది. కేబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించిన సిద్ధరామయ్య కొన్ని కీలక విషయాలను గుర్తించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వందల కోట్లు దుర్వినియోగం, కొన్ని కీలక పత్రాలు మిస్ అయ్యాయని కమిటీ గుర్తించిందని సిద్ధూ ఆ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే కొవిడ్ సమయంలో రాష్ట్రం వెచ్చించిన సొమ్ము మొత్తం విలువ రూ.13 వేల కోట్లు. కానీ దానిని అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. అందులో రూ.1,000 కోట్లు స్వాహా అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇచ్చిన ప్రాథమిక నివేదికకు రానున్న ఆరునెలల్లో తుదిరూపు ఇవ్వనున్నారు. ముడా స్కామ్ వచ్చిన తరుణంలోనే కొవిడ్ కుంభకోణం నివేదిక వచ్చిన తరువాత మీడియా అడిగిన ప్రశ్నపై న్యాయశాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. ముడా వ్యవహారంపై విమర్శలు రాబట్టి రెండు నెలలు కూడా కావడం లేదు. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీని ఏడాదిక్రితం ఏర్పాటు చేశారు. అసలు రెండింటిని ఎలా పోలుస్తారు. ఇది దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు.

# కెన్యాలో భారీ అగ్నిప్రమాదం.. స్కూల్ హాస్టల్‌లో అగ్నికీలలకు 17 మంది విద్యార్థులు సజీవదహనం



**నైరోబి, సెప్టెంబరు 6:** కెన్యాలోని నైరోబీలో నైరె కౌంటీ పట్టణంలో ఓ పాఠశాల హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ విషాద ఘటనలో 17మంది విద్యార్థులు సజీవదహనం కాగా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. హాస్టల్ భవనంలో ఆకస్మాత్తుగా చెలరేగిన మంటలు భవనం మొత్తాన్ని చుట్టుముట్టడంతో ఈ పెనువిషాదం చోటుచేసుకుంది. హిల్‌సైడ్ ఎండరాషా ప్రైమరీ పాఠశాల హాస్టల్ భవనంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ అగ్నిప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణమని ప్రాథమిక విచారణలో చెబుతున్నా, పాఠశాల యాజమాన్యం, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీకుంటామని అన్నారు. ఈ అగ్రిప్రమాదంపై దర్యాప్తు నివేది కను కోరిన కెన్యా ప్రభుత్వం, ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించింది. మరోవైపు ఈ అగ్నిప్రమాదంలో హాస్టల్ మొత్తం బూడిద కాగా, మృతులు, క్షతగాత్రుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**2017 నాటి ప్రమాదం:** నిజానికి కెన్యాలోని ఏదైనా బోర్డింగ్ స్కూల్‌లో ఇంత భారీ అగ్నిప్రమాదం జరగడం మాములు విషయం కాదు. విద్యార్థులు చాలా సంవత్సరాలు బోర్డింగ్ పాఠశాలల్లో ఉంటారు. ఇలాంటి సమయాల్లో ప్రమాదాలు జరగడం అంటే ఆలోచించాల్సిన విషయమని నిపుణలు అంటున్నారు. 2017లో నైరోబీలోని ఒక ఉన్నత పాఠశాలలో ఇదే విధమైన అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు 10 మంది విద్యార్థులు సజీవదహనమయ్యారు. తాజాగా జరిగిన ప్రమాదం అప్పటి ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది.

# అమ్మా.. నాకు డబ్బు వద్దు: చెదిరిన కూతురి కల..

## కన్నీరు పెట్టిస్తోన్న కోలకతా డాక్టర్ తల్లి పోస్టు

**కోల్‌కతా, సెప్టెంబరు 6:** తమకు పుట్టిన ఆడపిల్లను మహాలక్ష్మి అనుకుంది ఆ కుటుంబం అమ్మాయికి ఖర్చు ఎందుకు అనే ఆలోచన లేకుండా నచ్చిన చదువు చదివించారు. ఒకవైపు ఉన్నత విద్యనభ్యసిస్తూ మరోవైపు వైద్యసేవలు అందిస్తోన్న ఆ బిడ్డను చూసి మురిసిపోయింది ఆ తల్లి. పేదలకు సేవ చేయాలన్న తన కూతురి ఆరాటానికి ఉప్పొంగిపోయింది ఆ తల్లి. కానీ ఓ మృగాడి కామవాంఛకు ఆమె కలలన్నీ చెదిరిపోయాయి. పోలీసుల దర్యాప్తు విపక్షాల విమర్శలు దేశమంతా ఆందోళనలు వీటన్నింటి మధ్య బెంగాల్ డాక్టర్ తల్లి వేదనంతా వెళ్లగక్కింది. ఒక లేఖ రూపంలో తన కుమార్తె గురించి వెల్లడించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ తల్లి రాసిన లేఖ ఇప్పుడు వైరల్‌గా మారింది. మమ్మల్ని ఒంటరిని చేసి, మధ్యలో వదిలేసి వెళ్లిపోయిన ఆ డాక్టర్ తల్లిని నేను. ఈ టీచర్స్ డే సందర్భంగా నా కుమార్తె తరఫున ఉపాధ్యాయులందరికీ సెల్యూట్ చేస్తున్నాను. చిన్నప్పటి నుంచి నా బిడ్డది ఒకటే కల. డాక్టర్ కావాలని ఆరాటపడేది. తనలో ఆ స్ఫూర్తిని నింపింది మీరే. మీలాంటి గొప్ప టీచర్లు తనకు తారసపడటంవల్లే తన కలను నెరవేర్చుకోగలిగింది అంటూ ఉపాధ్యాయులకు వందనాలు చెల్లించుకున్నారు ఆ తల్లి. అలాగే ఓ సందర్భంలో తన కుమార్తెతో జరిపిన సంభాషణను పంచుకున్నారు. అమ్మా నాకు డబ్బు వద్దు. నా పేరు ముందు చాలా డిగ్రీలుండాలి. సాధ్యమైనంత ఎక్కువమంది రోగులకు వైద్యం అందించాలి అంటూ నాతో చెప్పేది. ఆ ఘోరం జరిగిన రోజు కూడా ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లి ఎంతో మంది రోగులకు సహాయం చేసింది. కానీ ఆమె విధుల్లో ఉండగానే హత్య చేశారు. ఆమె కలలను గొంతునొక్కి చిదిమేశారు. నా బిడ్డకు న్యాయం కావాలి అంటూ ఆ తల్లి చేసిన అభ్యర్థనతో ప్రతి హృదయం చెమ్మగిల్లుతోంది. ఇదిలా ఉంటే వైద్యరాలిపై హత్యాచార ఘటనకు కోల్‌కతాలో జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి తండ్రి మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచీ ప్రయత్నించారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా మమ్మల్ని అనుమతించలేదు. పోస్టుమార్టం పూర్తయ్యేంతవరకు పోలీస్‌స్టేషన్‌లోనే వెయిట్ చేయించారు. ఆ తర్వాత మృతదేహాన్ని మాకు అప్పగిస్తుండగా ఓ సీనియర్ పోలీస్ అధికారి మా వద్దకు వచ్చి డబ్బులు ఆఫర్ చేశారు. మేం దాన్ని తిరస్కరించాం అని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఈ లేఖవచ్చింది.






# బిజెడి ఎంపి సుజిత్‌కుమార్ రాజీనామా

## వెనువెంటనే బిజెపిలో చేరిక

**భువనేశ్వర్, సెప్టెంబరు 6:** ఒడిశాలోని బిజు జనతాదళ్ రాజ్యసభ సభ్యుడు సీనియర్ బిజెడి నాయకుడు సుజిత్‌కుమార్ తన ఎంపి సభ్యత్వానికి రాజీనామాచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌కడ్ ఆయన రాజీనామాను ఆమోదించారు. రాజీనామా చేసిన తర్వాత వెంటనే సుజిత్‌కుమార్ ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపిలో చేరారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇతర పార్టీ సీనియర్ల సమక్షంలో ఆయన కాషాయ తీర్థం తీసుకున్నారు. అయితే బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ సుజిత్ కుమార్‌ను పార్టీనుంచి బహిష్కరించారు. అంతకుముందు మమతా మొహంతా కూడా ఇదే విధంగా రాజీనా మాచేసారు. అయితే బిజెపి టికెట్‌పై ఇటీవల ముగిసిన ఉపఎన్నికల్లో మళ్లీ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఒడిశాలో రాజ్యసభ ఎంపిల రాజీనామాల్లో సుజిత్‌కుమార్ రాజీనామా రెండోదిగా చెప్పుకోవచ్చు.

# కమలాహారిస్‌కు విరాళాల వెల్లువ..

## ఆగస్టులో ట్రంప్ కంటే రెట్టింపు!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌కు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30 లక్షల మంది దాతల నుంచి 36.1 కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్‌ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13 కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

# మంత్రి లోకేష్ చొరవతో ఆక్వా రైతుల సమస్య పరిష్కారం

## - పసిఫిక్ మహాసముద్రం నుంచి తల్లిరొయ్యలు రప్పించేలా సరఫరా సంస్థతో చర్చలు

**మంగళగిరి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా పేరుకుపోయిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి యువనేత నారా లోకేష్ సమస్య ఏదైనా కావచ్చు...వ్యక్తిగతమైందైనా, సంస్థాగతమైందైనా..తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత విభాగాలతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు.గత రెండేళ్ళుగా సుమారు 20వేల మంది రొయ్య రైతులు ఎదుర్కొంటున్న ఓ జటిలమైన సమస్యను తన దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించి నాయకుడంటే ఇలా ఉండాలంటూ శెహబాష్ అన్పించుకున్నారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు రెండు రకాల రొయ్యలను ప్రధానంగా పండిస్తున్నారు.ఒకటి వనామీ రకం కాగా,రెండోది మోనోడాన్ బ్లాక్ టైగర్ రకం,ఆక్వా రైతులు తమకు అవసరమైన సీడ్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఎఎ (కోస్టర్ అక్వాకల్చర్ అథార్టీ) చే గుర్తించబడిన హేచరీస్ నుంచి కొనుగోలు చేస్తారు.మన రాష్ట్రంలో రైతులకు సీడ్ సరఫరా చేసేందుకు వైష్ణవి హేచరీస్ సంస్థ గుజరాత్ లో బిఎంసి ని ఏర్పాటుచేసింది.అక్కడకు పసిఫిక్ సముద్రం నుండి పిపిఎల్ స్థాయి తల్లిరొయ్యలు దిగుమతి చేసుకొని,వాటిని స్థానిక హేచరీలకు పంపి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రొయ్య రైతులకు మోనోడాన్ టైగర్ సీడ్ సరఫరా చేస్తున్నారు.మోనోడాన్ టైగర్ రకానికి అమెరికా,యూరప్,గల్ఫ్‌లో డిమాండ్ ఉన్న కారణంగా ఈ రకం రొయ్యల సాగుకు దక్షిణ కోస్తాలోని ప్రకాశం,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల ఆక్వా రైతులు మొగ్గుచూపుతున్నారు.ఈ రకం రొయ్య 10కౌంట్ వరకు వచ్చే అవకాశముంది,ఈ రకం 30కౌంట్‌కి రూ.410లు ధర లభిస్తుండగా, 10కౌంట్‌కు గరిష్టంగా రూ.1000ల వరకు ధర పలుకుతుంది.ఇదిలా ఉండగా మోనోడాన్ రకం రొయ్య సీడ్‌ను సరఫరా చేసే వైష్ణవి హేచరిస్ వారు గుజరాత్ బిఎంసీలో పెంచిన తల్లి రొయ్యల నుండి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రైతులకు సరఫరా చేయడం వల్ల సరిగా కౌంట్ రాక రైతాంగం నష్టపోతున్నారు.పసిఫిక్ మహా సముద్రం నుంచి నేరుగా తల్లిరొయ్యలను ఇక్కడకు తెపి ్పంచి,స్థానిక హేచరీస్ ద్వారా సీడ్ తయారు చేసి ఇవ్వాలని,దీనివల్ల మంచి కౌంట్ లభిస్తుందని స్థానిక రైతులు ఎప్పటినుంచో కోరుతున్నారు.గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు.ప్రకాశం జిల్లా రొయ్య రైతుల సంఘం అధ్యక్షుడు గోపినాథ్ మెయిల్ ద్వారా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు.మంత్రి లోకేష్ వెంటనే స్పందించి ఫిషరీస్ అధికారులను ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో ఫిషరీస్ కమీషనర్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పసిఫిక్ మహా సముద్రం నుంచి తల్లిరొయ్యను తెప్పించి,స్థానికంగానే సీడ్ తయారుచేసి ఇక్కడి రైతులకు ఇచ్చేందుకు అంగీకరించారు.అంతేకాక ప్రకాశం జిల్లాలో ఇటీవల సరఫరా చేసిన సీడ్ సరిగా లేకపోవడంతో నష్టపోయామని రైతులు చెప్పడంతో మత్స్యశాఖ కమీషనర ,సంబంధిత అధికారులను అక్కడకు పంపించారు.



ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు, పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్

# అనంతలో హోరాహోరీగా దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

## - అర్ధసెంచరీలో రాణించిన శ్రేయస్స్ అయ్యర్, పడిక్కల్

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్ ్స విలేజ్ ప్రధాన మైదానంలో జరుగుతున్న ఇండియా–సి, డి జట్ల మధ్య మ్యాచ్ శుక్రవారం హోరాహోరీగా సాగింది. ఇరు జట్ల బౌలర్లు పోటాపోటీగా రాణిస్తుండటంతో మూడో రోజే ఫలితం వెలువడే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

**రాణించిన ఇంద్రజిత్.. ఇండియా–సికి స్వల్ప ఆధిక్యం :** ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా–సిజట్టు 48.3 ఓవర్లలో 168 ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగతా ఆరు వికెట్లను ఇండియా సి జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 149 బంతులు ఎదుర్కొన్న బాబా ఇంద్రజిత్ 9 బౌండరీ సహాయంతో 72 పరుగులు చేశారు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 16 పరుగులు వచ్చాయి. ఇండియా డీ జట్టు బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష్ జైన్2 అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

**ఇండియా జట్టు–డి జట్టు తడబాటు :** ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడింది. ఇండియా సిలెప్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు తీసి, ఇండియా–డీను కట్టడీ చేశారు. 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్న సుతార్, పడిక్కల్, శ్రీకర్‌భరత్, సరాన్ష్‌జైన్, అర్ష్‌దీప్‌సింగ్, రికీబుయిలను పెవిలియన్‌కు పంపారు. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లు తీసి రాణించారు. దీంతో ఇండియా–డీ జట్టు ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్,

దేవదత్ పడిక్కల్ అర్ధ సెంచరీలతో జట్టుకు గౌరవ ప్రదమైన స్కోర్ నందించే ప్రయత్నం చేసినా మిగతా బ్యాట్స్‌మెన్‌లు విఫలం కావడంతో డీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు,

ఒక సిక్సర్ సహాయంతో 54, పడిక్కల్ 70 బంతుల్లో 8 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రికీబుయి 44 (5 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశారు. ఇండియా–డి జట్టు 202 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన నీరజ్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏజిఎం)గా నీరజ్ అగర్వాల్ బాధ్యతలు చేపట్టారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలోని రైల్ నిలయంలో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. 1987 ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ ( ఐఆర్ఎస్ఈ) బ్యాచ్‌కి చెందిన దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగపు ముఖ్య పరిపాలన అధికారిగా పని చేశారు. భారతీయ రైల్వేలో తన ఉద్యోగ ప్రస్తానాన్ని పశ్చిమ రైల్వేలో నుంచి ప్రారంభించిన ఆయన భారతీయ రైల్వేలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డెడికేట్ ఫ్రైట్ కారిడార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కె–రైడ్ (కర్ణాటక ప్రభుత్వానికి చెందిన జెవి) వంటి కంపెనీలలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. దక్షిణ రైల్వే, నైరుతి రైల్వే, తూర్పు మధ్య రైల్వే, దక్షిణ మధ్య రైల్వే వంటి వివిధ జోన్లలో సేవలను కొనసాగించారు. అలహాబాద్‌లోని డిఎఫ్‌సిసిఐఎల్‌కు చీఫ్ ప్రాజెక్ట్ ్స మేనేజర్‌గా న్యూ ఢిల్లీలోని డిఎఫ్‌సిసిఐఎల్‌కు జనరల్ మేనేజర్‌గా, న్యూ ఢిల్లీలోని ఎంఆర్‌టిఎస్‌కు చీఫ్ ఇంజినీర్‌గా, తూర్పు మధ్య రైల్వే హాజీపూర్‌లో సీనియర్ డిప్యూటీ జనరల్



దక్షిణ మధ్య రైల్వే అదనపు జీఎం బాధ్యతలు చేపట్టిన నీరజ్ అగర్వాల్

మేనేజర్‌గా, బెంగుళూరులోని కె–రైడ్‌కు డైరెక్టర్‌గా, నైరుతి రైల్వేలో చీఫ్ ప్రాజెక్ట్ ్స డైరెక్టర్‌గా కీలకమైన పదవులలో ఆయన నిర్వహించారు. నీరజ్ అగర్వాల్, అమెరికాలోని ప్రఖ్యాత సంస్థలైన మాక్స్‌వెల్ స్కూల్ ఆఫ్ సిటిజన్‌షిప్ అండ్ పబ్లిక్ అఫైర్స్ సిరక్యూస్ నుంచి పబ్లిక్ పాలసీపై అంతర్జాతీయ దృక్పథంపై శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొంది విస్తారమైన పరిపాలనా చతురతను కలిగి ఉన్నారు. గుర్గామ్ ఎండిఐ నుంచి మ ఆనవ వనరులలో పనితీరు నైపుణ్యం, ఐఎస్‌బి మొహాలీ నుంచి ఎంటర్ ప్రైజ్ రిస్క్ మేనేజ్‌మెంట్, ఐపిఈ, హైదరాబాద్ నుంచి టెండర్లు, ఒప్పందాల వ్యూహాత్మక నిర్వహణ, ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి శీతాకాలంలో హై స్పీడ్ రైళ్లను నడిపే అంశంపై ఐఎస్‌బి మొహాలి నుంచి వ్యూహాత్మక నిర్వహణ, బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్ ద్వారా ప్రజా స్వామ్యంలో భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మెగా ప్రాజెక్టు నాయకత్వమిలన్, పారిస్, బార్సిలోనాలో డిఎఫ్‌సిసిఐఎల్ నుంచి ఎలక్ట్రిక్ మాడ్యూల్‌పై అంతర్జాతీయ శిక్షణ, ఐఎసిఎ వియన్నా, ఆస్ట్రియాలో యాంటీ కరప్షన్, ఎథిక్స్, కెపాసిటీ బిల్డింగ్ మొదలైన ఉత్తమ అభ్యాసాలపై కోర్సులను పూర్తి చేశారు. నీరజ్ అగర్వాల్ బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ (సివిల్)ని రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల నుంచి పూర్తి చేశారు. బోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్స్ ఆఫ్ టెక్నాలజీ డిగ్రీని, బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యూయేట్ ప్రోగ్రామ్‌ను కూడా పూర్తి చేశారు.

# జగనే ఒక విపత్తు : మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** రాష్ట్రానికి జగనే ఒక పెద్ద విపత్తు అని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.మానవ తపి ్పదం వల్లనే వరదల వల్ల పెద్దఎత్తున ఆస్తి,ప్రాణ నష్టం జరిగిన విషయం వాస్తవమని,ఆ మానవ తప్పిదానికి ప్రధాన కారణం జగన్ రెడ్డినేనని అన్నారు.ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో సాగునీటి ప్రాజెక్టులన్నింటిని గాలికొదిలేశారన్నారు.ఈ ప్రాజెక్టులకు జగన్‌రెడ్డి తట్ట మట్టి కూడా వేయలేదన్నారు. ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదన్నారు.దాని ఫలితంగానే మ్యాన్ మేడ్ డిజాస్టర్స్ జరుగుతున్నాయని,ఆ మ్యాన్ జగన్‌రెడ్డినే అన్నారు.2019 ఆగస్టులో చంద్రబాబు ఇల్లు ముంచడానికి ప్రకాశం బ్యారేజ్‌లో నీటి ప్రవాహాన్ని అడ్డుకోని జగన్‌రెడ్డి మానవ తప్పిదానికి పాల్పడ్డారని అన్నారు.2021లో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 44మంది చనిపోయి వేలాది మంది నిరాశ్రయులవడానికి కారణం జగన్ ఇసుక మాఫియానే కారణమన్నారు.2023డిసెంబర్‌లో గుండ్లకమ్మ ప్రాజెక్టులో రెండో గేటు కొట్టుకుపోవడం,2023ఆగస్టులో పోలవరం గైడ్ బండ్ కుంగిపోవడం వంటివన్నీ జగన్ చేసిన మాన తప్పిదాలేనని మంత్రి అనగాని అన్నారు.బుడమేరుకు గండ్లు పడి విజయవాడ మునిగిపోవడానికి కూడా జగన్ రెడ్డినే కారణమన్నారు.బుడమేరు కాలువలను కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడిన వైసీపీ నేతలు,జగన్‌రెడ్డినే విజయవాడకు వచ్చిన విపత్తుకు కారణమన్నారు.బుడమేరు నుంచి వరద నీటిని కృష్ణానదికి తరలించేందుకు 2017లో టిడిపి ప్రభుత్వం 150కోట్లు ఖర్చు చేసిందని,కానీ జగన్ ప్రభుత్వం మాత్రం వచ్చిన వెంటనే పనులు ఆపేసిందని,దీనివల్లే వరదల వల్ల విజయవాడ మునిగిపోయిందన్నారు

# గుంతకల్లు-రాయ్‌చూర్ పాసింజర్ రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు,జిల్లాల మీదుగా ప్రతిరోజు గుంతకల్లు–రాయచూర్–గుంతకల్లు మధ్మ తిరిగే డెమో ప్రత్యేక పాజింసర్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 డెమో ప్రతే ్యక పాసింజర్ రైలు గురువారం నుంచి ఈ నెల 08 వరకు రద్దు చేశారు. అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07800 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 06 శుక్రవారం (నేటి) నుంచి ఈ నెల 09 వరకు రద్దు చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,50,000 విరాళం అందించిన సర్వోదయ ట్రస్టు

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం విజయవాడ ఆధ్వర్యంలో గాంధీ విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సర్వోదయ ట్రస్ట్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,50,000 విరాళం అందించింది. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి సంబంధిత చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్ట్ ప్రెసిడెంట్ డా.జివి మోహన్‌రాఉ కాలనీ, అజిత్ సింగ్ నగర్ వంటి ప్రాంతాల్లో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం తరపున ఏర్పాటైన ట్రస్టు సభ్యులు భాధిత ప్రజలకు ఆహార పొట్లాలు అందించారని పేర్కొన్నారు.

# నిత్యావసర వస్తువులు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరేలా చర్యలు : విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బిఆర్టీఎస్ రోడ్డులో నిత్యావసర సరుకుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ వ్యాన్లు,ఇతర వాహనాలను విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం పరిశీలించి, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిత్యావసర సరుకులైన 25 కిలోల బియ్యం,రెండు కిలోల బంగాళా దుంపలు,రెండు కిలోల పంచదార,ఫామాయిల్ ,రెండు కిలోల కందిపప్పు,ప్రతి సచివాలయం పరిధిలో వాహనాల సహాయంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు చేరేలా చర్యలు తీసుకున్నారు.

# వరద బాధితులకి శ్రీచైతన్య భారీ విరాళం

## రూ. 2 కోట్లను సిఎం చందబ్రాబుకి అందజేసిన డైరెక్టర్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని వరదబాధితులకి తామున్నామంటూ శ్రీచైతన్య విద్యా సంస్థలు ముందుకొచ్చి భారీ విరాళం అందించాయి. రూ. 2 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధికి అందించి తామున్నామంటూ అభయహస్తం అందించారు. రూ. 2 కోట్ల భారీ విరాళాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరక్టర్లు శ్రీధర్, నాగేంద్రలు శుక్రవారం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అందజేశారు. ఏపీలో తుఫాన్ సృష్టించిన విలయంతో విజయవాడ అతలాకుతలం అయింది. ఎక్కడ చూసినా ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి. ఇలాంటి వితపత్కర పరిస్థితుల్లో మీకు మేము అండగా ఉన్నామంటూ శ్రీతన్య విద్యా సంస్థలు వరదబాధితులకి విరాళాలను అందించాయి. ఈ సందర్భంగా డైరక్టర్స్ శ్రీధర్, నాగేంద్ర మాట్లాడుతూ నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకి అందించడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించడంలోనూ మేము సైతం అంటూ మరోసారి ముందుకొచ్చినట్టు తెలిపారు. ఇలాంటి దారుణమైన పరిస్థితుల నుంచి విజయవాడతోపాటు వరద ముంపుకు గురైన ప్రాంతాలు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే శ్రీచైతన్య బృందం సహాయక చర్యల్లో పాల్గొంటూ వరద బాధితులకి ఆహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

# పశు సంవర్ధక శాఖ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు అత్యవసర సమీక్ష

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావం, అధిక వర్షాల ప్రభావం, ఎక్కువగా ఉన్న ఆరు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి జరిగిన నష్టం పై సమీక్ష, అధిక వర్షాల కారణంగా ఇప్పటి వరకు 126 పశువులు 318 గొర్రెలు, మేకలు మృతి చెందినట్లు ప్రాథమిక నివేదిక.



పూర్తి స్థాయిలో నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు. విజయవాడ ముంపు ప్రాంతాల్లో పశువుల కళేబరాల తొలగింపు మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు.

# వరద బాధితులకు 40 టన్నుల టమోటా సరఫరా

## - టమోటా మండి ఓనర్స్, ట్రాన్స్‌పోర్టు వారిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74 ఏళ్ల వయస్సులో కూడా నిత్య యువకుడిలా పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వతు సాయంగా టమోటా మండి ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. అనంతపురం మార్కెట్ నుంచి 40 టన్నుల టమోటాను ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. ఈ టమోటాను విజయవాడకు రవాణా చార్జీలు లేకుండా తీసుకెళ్లేందుకు లారీ ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా వాహనాలను విజయవాడకు పంపారు. సునీత జెండా ఊపి వాహనాలను లాంఛనంగా పంపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ9.. కనివిని ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలు వచ్చి, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారన్నారు. బాధితుల్ని ఆదుకునేందుకు టమోటా మండి ఓవనర్స్ ముందుకు రావడంపై ఆమె అభినందించారు. అలాగే రవాణా సౌకర్యం ఏర్పాటు చేసిన లారీ, ఐచర్ వాహనాల అసోషియేషన్ సభ్యుల్ని కూడా అభినందించారు. ఇంకా చాలా మ ంది వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. వీరిని ఆదుకునేందుకు చంద్రబాబు గత ఐదు రోజులుగా అక్కడే ఉన్నారన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ.. బాధితులను ఆదుకుంటు న్నారన్నారు. 74 ఏళ్ల వయస్సులో జేసిబిలు, ట్రాక్టర్లు ఎక్కి ఆ ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం ఇంత సాయం చేస్తుంటే ప్రతిపక్షాలు ఇలాంటి వరదల సమయంలో కూడా బురద రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మీ ముఖ్యమంత్రి క్షేత్రస్థాయికి వెళ్లకుండా విమానాల్లో పర్యటించిన విషయం మరువద్దని సూచించారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా ర ఆజకీయాలు మానుకోకపోతే ప్రజలు క్షమించరని సునీత హితవు పలికారు.

# వరద బాధితులందరికీ రేషన్ అందేలా విధులు నిర్వహించాలి : పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** గత ఆరు రోజులుగా విజయవాడ నగరంలో నీట మునిగిన ప్రాంతాల లోని ప్రజలందరికీ రేషన్ అందించాలని,సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఈ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లోని భాధితులకు రేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి.రాజశేఖరబాబు సిబ్బందిని ఆదేశించారుఏ. సదరు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ప్రదేశాలలో



ఆయన అధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అంతేకాక లోతట్టు ప్రాంతాల లోని ప్రజలను బోటుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకవసరమైన ఆహారం,మంచినీటి సదుపాయాలను స్వయంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు.

# నేటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న వినాయకచవితి, 8న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 16న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 17న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 27న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 7న వినాయక చవితి, 8న ధ్వజారోహణం,హంసవాహనసేవ, 9న బంగారు నెమలివాహన సేవ, 10న మూషికవాహన సేవ, 11న బంగారు చిన్నశేష వాహనం, బంగారు పెద్ద శేశవాహనసేవ, 12న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 13న గజవాహన(ఏనుగు)సేవ, 14న రథోత్సవం, 15న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 16న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 17న అధికార నందివాహనసేవ, 18న రావణ బ్రహ్మ వాహనసేవ ఉంటాయి.

# పుంగనూరు స్త్రీనిధి నిర్వహణల్లో మొత్తం గోల్‌మాల్

## - పలు సంఘాలలో లెక్కలు తేలని లక్షలు - పదిహేను సంఘాలలో అరకోటికిపైగా స్వాహా

**పుంగనూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** పుంగనూరు మండల పరిధిలో స్వయంసహాయక సంఘాలకు చెందిన స్త్రీనిధి నిర్వహణలు మొత్తం గోల్‌మాల్ వ్యవహారంగా మారిపోయింది. గత నాలుగునెలలుగా ఇదే పరిస్థ్ ితి నెలకొన్నప్పటికీ, వీటిపై ఆరా తీసే అధికారి,చర్యలు తీసుకునే నాథుడు లేకపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండంలో మహిళా సమాఖ్యల అధ్యర్యంలో నడుస్తున్న వందలాది సంఘాలలో ప్రతినెలా రుణజమ జరుగుతుంది. అయితే,పాతరుణాలు, జమాచెల్లింపులు,కొత్తరుణాల వ్యవహారంలో ఆరితేరిన సంఘమిత్రలను కొందరిని ఉపయోగించుకుని ఏపిఎం భారీఎత్తున నగదుస్వాహాకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. గత ఏడాదిగా గుట్టుచప్పుడు కాకుండా నడస్తున్న ఈవ్యవహారంలో తనకు సహకరించని కొందరు సంఘమిత్రలను తొలగించేసిన ఏపిఎం రవికుమార్ తనకు సహకరించే సంఘమిత్రలతో ఎంతో చాకచక్యంగా నిధులు స్వాహాచేసారిన బాధితులు ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా పనిచేసిన పుంగనూరు ప్రాంతం నుంచి బదలీపై వెళ్లిపోయి మళ్ళీ గత ప్రభుత్వంలో కాళ్ళుచేతులు పట్టుకుని ఇదే మండలానికి వచ్చిన తరువాత సంఘమిత్రలను బెదిరించి సంఘాల ద్వారా నిధులు భారీఎత్తున ఉపయోగించుకున్నట్లు వెల్లడౌతోంది. ఇటీవల సింగిరిగుంట సంఘాల తనిఖీలో వెలువడిన నిజాల ద్వారా రూ.6.5 లక్షలు నిధులు దారిమళ్ళాయిని తెలుస్తోంది. ఇలాంటి సంఘాల సభ్యులకు తెలియకుండా అక్రమమార్గంలో లాగేసినట్లు తెలుస్తోంది.

# మంచినీటి సరఫరా చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో పాలేటి వరద తాకిడికి గురై మంచినీటి సరఫరాకు వాటిల్లిన అవరోధాలను అధిగమించేందుకు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చెయ్యాలని జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి శుక్రవారం మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌ను ఎంఎల్‌ఏ రాజగోపాల్ పరిశీలించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే జగ్గయ్యపేట పట్టణంలోని పాతపేట ప్రాంతానికి మంచినీటి సరఫరా పునరుద్ధరించామని, 60 హెచ్‌పి మోటార్లకు సంబంధించిన మరమ్మతు పనులు, పైపులైన్ లీకేజి పనులు పూర్తిచేసి త్వరలో పట్టణమంతటా యధావిధిగా మంచినీటి సరఫరా చేస్తామని చైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. యుద్ధప్రాతిపదికన పనులు నిర్వర్తించాలని, సిఎం చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న రీతిలో వరద బాధితులను ఆదుకోవాల్సి ఉందని ఈసందర్భంగా రాజగోపాల్ అన్నారు. కాగా కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గట్టిడి దుర్గాప్రసాద్, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామం పాలేటి వరద తాకిడికి తీవ్రంగా నష్టపోగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు వారికి అవసరమైన సేవలను అందించే ప్రయత్నం చేస్తున్న ఎంఎల్‌ఏ రాజగోపాల్ వినూత్న సేవా కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. వరద ముంపుతో ఇళ్లు



మునిగిపోయి, కూలిపోయి అవస్థలు పడుతున్న కుటుంబాలు వంట చేసుకునేందుకు గ్యాస్ స్టౌవ్‌లు పనిచేయని పరిస్థితులను అధిగమించేందుకు శుక్రవారం ఉచిత ఫ్రీ గ్యాస్ స్టవ్ సర్వీస్ శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటుచేశారు. జగ్గయ్యపేట హెచ్‌పి గ్యాస్ ఆథరైజ్డ్ డీలర్, అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు

# వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

### విజయవాడ వరద బాధితుల సహాయార్థం తూర్పు గోదావరి జిల్లా దాతలు ముందుకు రావడం అభినందనీయం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 ప్రభతవార్త**

శనివారం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న వినాయక చవితి పండుగ సంధర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక , సినిమాతో గ్రాఫిక్ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరంలో వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు , జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు, జిల్లా వ్యాప్తంగా దాతలు ముందుకు వచ్చి అందచేసిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యము లేకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడీ విగ్రహాలకు



మాత్రమే పూజలు నిర్వహించాలని కోరారు.

భారతీయులు జరుపుకునే పండుగల్లో వినాయక చవితి పండుగ కి పర్యావరణం తో కూడిన ప్రత్యేకత కలిగి ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వారందరినీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు తెలిపారు.

## మత్స్యకారులకు అన్యాయం జరిగితే

# సహించేది లేదు

### జనసేన నాయకుడు బాపన్న దొర.



**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 6ప్రభాతవార్త :**

మత్స్యకారుల జీవనోపాధికి అన్యాయం జరిగితే సహించేది లేదని జనసేన సీనియర్ నాయకుడు పల్లేటి బాపన్నదొర హెచ్చరించారు. మండలంలోని పొన్నాడ శివారు కోనపాపపేటలో శుక్రవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొండంగి మండలంలో అరబిందో ఫార్మా కంపెనీకి సంబంధించి సముద్రంలోకి వేసిన పైపులైన్లు తక్షణమే తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు సముద్ర తీరంలో వేసిన పైప్ లైన్లు తొలగించాలని చేసిన ఉద్యమం ఎన్నికల ముందు నిలిపి వేసామన్నారు. ఇప్పటికైనా మత్స్యకారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అరబిందో ఫార్మా పైప్ లైన్ విషయం జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఇప్పటికే పైప్ లైన్ కారణంగా మత్స్య సంపద నశించడం, బోట్లు పాడైపోవడం, వలలు చిరిగి పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు రావడంతో మెగా కుటుంబం నుండి సుమారు రూ. 10 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ ఒక్కరే రూ. 6 కోట్ల రూపాయలు తన సొంత నిధులు కేటాయించి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తాను ముందుంటానని మరోసారి రుజువు చేసి చరిత్రలో నిలిచారన్నారు. ప్రతిపక్ష వైసిపి నాయకులు ఇంట్లో కూర్చొని విమర్శించడం మాని వరదల్లో సర్వం కోల్పోయిన వారికి సహాయ,సహకారాలు అందించాలని హితవు పలికారు. వైసిపి ఇప్పటికే భూస్థాపం అయిపోయిందని ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రానికే కాకుండా దేశానికే పెద్ద నాయకుడని, అదేవిధంగా సినీ రంగానికి కూడా కీలక హీరో అని అన్నారు.

## జిల్లాలో ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### కలెక్టరు పి. ప్రశాంతి

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగ సంధర్భంగా జిల్లా ప్రజలకి శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలకు మాత్రమే పూజలు చేసి, పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతుగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వినాయక చవితి పండుగ జరుకునే విధానంలో ప్రకృతిలో సహజంగా లభించే వాటితోనే పూజలు చేయడం పురాతనకాలం ఆచారంగా వస్తోందని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తదితర నీటిలో కరగని వాటిని ఉపయోగించి తయారు చేసిన విగ్రహాలను పూజలలో వినియోగించ వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలకి, సాధారణ ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా జిల్లా, పోలీసు యంత్రాంగం సూచనలను పాటించాలన్నారు.



## ఎంపీ పురందేశ్వరి ఆధ్వర్యంలో

## వరద బాధితులకు నిత్యావసర వస్తువులు

## రాజమహేంద్రవరం నుంచి బయలుదేరిన వాహనం

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 ప్రభతవార్త**

ఒక్కొక్కటి 2000 రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువుల కిట్లను వెయ్యి కుటుంబాలకు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి విజయవాడ వరద బాధితులకు శుక్రవారం పంపించారు. ఈమెరకు రాజమండ్రి నుండి ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువుల కిట్ల వాహనాన్ని ఎంపీ కార్యాలయం దగ్గర జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్ముల దత్తు, సీనియర్ నాయకులు కంటిపూడి సర్వారాయుడు తదితరులు జెండా



ఊపి ప్రారంభించారు., రేలంగి శ్రీదేవి, యెనుముల రంగారావు , క్షత్రియ బాల సుబ్రహ్మణ్య సింగ్ ,అడబాల రామకృష్ణ ,వీరా వీరాంజనేయులు, ఆకుల శ్రీధర్, గంగిన నారాయణరావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ పొల్యూషన్ సర్టిఫికెట్ మాత్రమే చెల్లుబాటు:

### టీఓ డి అశోక్ ప్రతాప్ రావు.



**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మోటార్ వాహనాలకు ఆన్లైన్ ద్వారా ఆదరైస్డ్ పొల్యూషన్ సెంటర్ జారీ చేసిన పొల్యూషన్ సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఇతర మేన్యువల్ పొల్యూషన్ సర్టిఫికెట్లు చెల్లుబాటు కాదని అమలాపురం డిటిఓ డి అశోక్ ప్రతాప్ రావు స్పష్టం చేశారు. కొంతమంది ఇంకా మేన్యు వల్ సర్టిఫికెట్లు తో మోటార్ వాహన దారులను మోసం చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అశోక్ ప్రతాప్ రావు హెచ్చరించారు మోటారు వాహన దారులు వాస్తవాలు గ్రహించి ఆన్లైన్ ద్వారా తమ మోటార్ వాహనాల పొల్యూషన్ సర్టిఫికెట్లు పొందాలని మాన్యువల్ సర్టిఫికెట్లు తో మోసం చేసే వారి మాయమాటలు నమ్మ వద్దని డిటిఓ హెచ్చరించారు. పక్కా ఆన్లైన్ పొల్యూషన్ సెంటర్ లోనే సర్టిఫికేట్ లు పొంది నిర్దిష్టంగా తమ రిజిస్ట్రేషన్ల చేయించుకోవాలన్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్స్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఆన్లైన్ పొందకుంటే భవిశ్యత్తు లో ప్రమాదవ సాత్తు జరిగే ఎలాంటి క్లైము లు చెల్లవని. దానివల్ల ఆయా కుటుంబాలు నష్టపోతాయని అశోక్ ప్రతాప్ రావు పేర్కొన్నారు అందరూ వాస్తవాలు గ్రహించి ఆన్లైన్ పొల్యూషన్ సర్టిఫికెట్లు పొంది జాగ్రత్త పడాలని కోరారు. మాన్యువల్ పొల్యూషన్ సర్టిఫికెట్లు తో మోసం చేసే వారి సమాచారం ఇస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిటిఓ అశోక్ ప్రతాప్ రావు తెలిపారు.

## విజయవాడ నగరంలో ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న..

### మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, కింజరపు అచ్చెన్నాయుడు,

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

విజయవాడ నగరంలో ముంపు గురైన లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలందరినీ రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో ముంపుకి గురైన లోతట్టు ప్రాంతాలను రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, కింజరపు అచ్చెన్నాయుడు, సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ వీర పాండియన్ విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ముంపు బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడలో లోతు ప్రాంతాల్లో నీటి మునిగి అనేక కుటుంబాలు వరద ముంపుకు గురయ్యారని వారందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ముంపు బాధితులను ప్రతి ఒక్కరిని



ఆదుకుంటుందని ఆ దిశగా ప్రభుత్వ సహాయ చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆదుకోవాలని లక్ష్యంతో నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యం, ఒక కిలో వంటనూనె,ఒక కిలో కందిపప్పు, ఒక కిలో పంచదార,2 కిలోల ఉల్లిపాయలు 2 కిలోల ఆలు గడ్డలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత గత ప్రభుత్వంలో బుడుమేరు ఏటిగట్లు పటిష్టకం ఏమాత్రం పట్టించుకోక పోవడం వలన నేటి ఇటువంటి విపత్కర పరిస్థితి ఏర్పడిందన్నారు. వరద ఉధృతి తగ్గిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం మూత ప్రాంతాల్లోనే అన్ని కుటుంబాలను సందర్శించి ఎన్యుమరేషన్ ప్రక్రియలు చేపట్టి నింపుబారిన పడిన కుటుంబాలన్నింటినీ ఆదుకుంటుందని మంత్రి అన్నారు.

# ప్రగతి నర్సింగ్ హెూమ్ పై దాడి

### రోడ్డు ప్రమాద ఘటనలో ఇరువర్గాల మధ్య వివాదం

### ఆసుపత్రిలోనే దాడులు, అడ్డుకున్న వైద్యులు, సిబ్బందిపైనా దాడి.

### ఆసుపత్రిలో ఫర్నిచర్ ధ్వంసం

**రావులపాలెం, సెప్టెంబరు 06 (ప్రభాతవార్త) :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని ప్రగతి నర్సింగ్ హెూమ్ ( ప్రైవేటు ఆసుపత్రి)పై శుక్రవారం సాయంత్రం కొందరు వ్యక్తులు దాడి చేసి, ఆసుపత్రి ఫర్నిచర్ ధ్వంసం చేసి భీభత్సం సృష్టించారు. ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రావులపాలెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని శుక్రవారం సాయంత్రం మరొక వ్యక్తి ఆసుపత్రికి వచ్చాడు. చికిత్స చేసేందుకు సిద్ధం సిబ్బంది ఏర్పాట్లు చేస్తుండగా కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకొచ్చిన వ్యక్తిపై దాడి చేసి కొడుతుండడంతో ఆర్థోపెడిక్ డాక్టర్ పదాల సందీప్ రెడ్డి, సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో డాక్టర్, సిబ్బందిపైనా



కూడా వారు దాడికి దిగారు. ఆసుపత్రి ఫర్నీచర్ కూడా ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. కొత్తపేట ఇంచార్జి డిఎస్పీ గోవిందరావు, రావులపాలెం టౌన్ సిఐ జేమ్స్ రత్నప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. వైద్యులకే రక్షణ లేకపోతే ఎలా అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కొత్తపేట శాఖ సభ్యులు డా.రమేష్ రెడ్డి, డా భీమారెడ్డి తదితరులు ప్రశ్నించారు.

## మట్టి ప్రతిమలనే వినియోగిద్దాం..

### పర్యావరణాన్ని కాపాడుదాం : ఎం ఎన్ వి ప్రసాద్



**కోనసీమ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 6, ప్రభాతవార్త..**

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు నిత్య పూజలు అందుకొనే గణనాథుడిని మట్టి ప్రతిమ రూపంలో పూజిద్దామని అమలాపురం జివి మాల్ భవనం అధినేత ఎం.ఎన్.వి.ప్రసాద్(బాబి) అన్నారు.జీవి మాల్ వద్ద వినాయక మట్టి ప్రతిమలను బాబి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్యకారక వస్తువులను దూరంగా పెట్టాలన్నారు. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన ప్రతిమలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని బాబి కోరారు. ఈ కార్యక్రమంలో జీవిమాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల

# అమ్మకాల జోరు..

**అంబాజీపేట,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త..**

ఈనెల 7న రానున్న గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలు కొనుగోలు చేసేందుకు భక్తులు ఆసక్తి చూపారు.అంబాజీపేట సెంటర్ తో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల దుకాణాలు కొనుగోలుదారులతో పోటెత్తాయి.అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొంతమంది ఔత్సాహికులు వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. దీంతో వ్యాపారాలు కొంతమేర మందకొడిగా సాగాయి.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

### అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీను..



**అంబాజీపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త..**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడిద శ్రీను అన్నారు. అంబాజీపేట రామ్ చరణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గణేష్ చతుర్థిని పురస్కరించుకుని గణపతి మట్టి ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న మథర్ థెరిసా విగ్రహం వద్ద రామ్ చరణ్ ఫ్యాన్స్ సమకూర్చిన వినాయక మట్టి ప్రతిమలను ప్రయాణికులకు,విద్యార్ధులకు, మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,మండల రామ్ చరణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు బోనగిరి భూషణ్, కార్యదర్శి వర్రే దుర్గ, రవణం విజయ్, సూదాబత్తుల రమేష్, నూకల గౌరీష్,యర్రా తేజో రామ్ చరణ్, పిల్లా విజయ్,పోతు సందీప్, పోతు ఫణి, ఇనుమర్తి శ్రీరామ్, ఆకుల రంగా, పళ్ళ చినబాబి, పొట్టుపోతు సాయి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు విరాళం

### కలెక్టర్ ను కలిసి చెక్కు అందించిన ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ ఎం ఎన్వి ప్రసాద్



**అమలాపురం టౌన్ సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబీ )రూ.50,000 రూపాయలు విరాళామందించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను కలిసి చెక్కును అందించారు. కలెక్టర్ వారిని అభినందించారు.

## షెకీనా ఫైత్ హెూమ్ ఆధ్వర్యంలో

# నిత్యావసర సరుకుల పంపిణీ.



**మామిడికుదురు.సెప్టెంబర్06 ప్రభాతవార్త.**

విజయవాడ వరద బాధితులకు మామిడికుదురు మండలం లోని పెదపట్నంలంక గ్రామానికి చెందిన షెకీనా ఫైత్ హెూమ్ ఆధ్వర్యంలో శుక్రవారం 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు.ఫైత్ హెూమ్ నిర్వాహకులు యింటి రాజేష్ బాబు తన సేవకులతో విజయవాడ రాజీవ్ నగర్ వడా కాలనీలోని బాధితులకు ఈ సరుకులను పంపిణీ చేశారు.యూత్ సభ్యులు అడబాల చక్ర,కోటి,యింటి దివ్య,కాకిలేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో 16 రకాల వంటకాలతో భారీ అన్న సమారాధన

**శంఖవరం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మండల కేంద్రం శంఖవరంలో గల కృష్ణాలయం వీధిలో కొలువైన శ్రీకృష్ణ భగవానుని ఆలయ ఆవరణలో శుక్రవారం 16 రకాల వంటకాలతో భారీ అన్న సమారాధన గావించారు. స్థానిక గోపాలకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో శంఖవరంలో కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత కృష్ణ భగవానునికి పూజలు గావించి, నైవేద్యాలు సమర్పించి, అన్నదానం ప్రారంభించారు. ప్రతిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ కృష్ణ భగవానుని దర్శించిన అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు. అన్న సమారాధనలో శంఖవరంతోపాటు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు బొర్రా వాసు, జట్లా శ్రీను, బొర్రా వరప్రసాద్, రౌతు శ్రీను, గోపాలకృష్ణ యువజన సంఘ సభ్యులు యిసరపు సింహాద్రి రాజు, కొల్లుబోయిన రాజు, భగవాన్, యిసరపు వరప్రసాద్, నక్కా సత్తిబాబు, బొట్టా గోపి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు భరోసా..

### ఇంటింటికి తిరిగి ఆహార పదార్థాలు పంపిణీ..



**అంబాజీపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త..**

ఆపదలో ఉన్న వారికి సాయం అందించడమే వారి లక్ష్యం. యువత తలుచుకుంటే ఏమైనా సాధించగలరని నిరూపిస్తున్నారు ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ సభ్యులు.మునుపెన్నడూ ఎరగని రీతిలో భారీగా కురిసిన వర్షాలకు,పొంగిపొర్లుతున్న కృష్ణా జలాలకు విజయవాడ నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలు జలమయమయ్యి పెద్ద ఎత్తున ప్రాణ,ఆస్తి నష్టం జరిగింది. మూగజీవాలతోపాటు, చుట్టుపక్కల ప్రాంతాలవాసులు గుక్కెడు మంచినీళ్ళ,ఆహారం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెను వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు తోడుగా మేమున్నామంటూ అంబాజీపేటకు చెందిన ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ ముందుకు వచ్చింది.వరద బాధితులకు తమ వంతుగా సాయం అందించేందుకు అంబాజీపేట నుండి గురువారం రాత్రి మినీ వ్యాన్లో ఆహార పదార్థాలు తీసుకువెళ్లి విజయవాడలో వరదల్లో చిక్కుకుపోయిన సింగ్ నగర్, వాంబే కాలనీ తదితర కాలనీ వాసులకు అందజేశారు. హెల్పింగ్ సంస్థ ఆధ్వర్యంలో వెయ్యి మందికి వాటర్ ప్యాకెట్లు,బిస్కెట్లు,పాలు, కొవ్వొత్తులు,అగ్గిపెట్టెలు, బ్రెడ్ ప్యాకెట్లను కిట్లుగా తయారుచేసి మోకాళ్ళ లోతు నీటిలో ఇంటింటికి తిరుగుతూ వరద బాధితులకు సాయం పంపిణీ చేశారు. వరద బాధితులకు సాయం అందించేందుకు సంస్థ సభ్యులకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాఘవపట్నం పంచాయతీలో

# అధికారులు సర్వే



**రౌతులపూడి, సెప్టెంబరు 6( ప్రభాతవార్త ):** మండలంలోని రాఘవపట్నం పంచాయతీ గ్రామాల్లో అధికారులు ప్రధానమంత్రి జంజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం పై సర్వే నిర్వహించారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు అందించే పథకాలనువివరించారు. సురక్షితమైనగృహాలు,స్వచ్ఛమైన తాగునీరు,పారిశుద్ధ్యం,విద్య,ఆరోగ్యం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలపై సర్వే చేశారు. ,ద బ్బాది, ధన బంధ, కొత్తూరులో ఎం డి ఓ ఎం ప్రేమ్ సాగర్, రాఘవపట్నం, చల్లూరులో వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు, సత్యవరంలో ఆర్డబ్ల్యూఎస్ జె. ఇ. గౌతమ్ కుమార్, మాతయ్యపేట, ముకులూరులో ఐసిడిఎస్ అధికారిణి సర్వేలో పాల్గొన్నారు.ఆయాగ్రామస్తుల నుండివివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపల్లి లోవరాజు, పంచాయతీ కార్యదర్శిఎం వి ఎస్. రెడ్డిపాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి...

# పర్యావరణాన్ని రక్షించండి

### ఎంపీపీ పర్వత రాజబాబు



**శంఖవరం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

గణపతి నవరాత్రులు పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని పూజించి పర్యావరణాన్ని సంరక్షించాలని శంఖవరం ఎంపీపి పర్వత రాజబాబు అన్నారు. మండల కేంద్రమైన శంఖవరంలో ఎంపీపి స్వగృహంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా మనం ఏ శుభకార్యం తలపెట్టిన తొలి పూజ విఘ్నేశ్వరునికి చేయడం సాంప్రదాయమని, వాడవాడల గణనాథుని విగ్రహాలు లేని చోటు ఉండదని, మన భారతదేశంలో అందరూ ఐక్యంగా చేసుకునే పండుగ వినాయక చవితి అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డొంకాడ గిరి, పి నానాజీ, బొమ్మిడి లిల్లిబాబు, దేవారపు బుజ్జి, పిల్లా గంగ, బోణం ఫణి, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## పూజా సామాగ్రి అమ్మకాల జోరు..



**అంబాజీపేట,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త..**

గణేష్ చతుర్థి సందర్భంగా పాలవెల్లికి కట్టుకునే పండ్లు ఫలాలు, వివిధ రకాల ఆకుపత్రి,పూలు అమ్మకాలు జోరుగా సాగాయి. పూజ గదిలో కలశ స్థాపనతో పాటు,తొమ్మిది రోజులపాటు నిత్య పూజలు అందుకునే మహాగణపతి మట్టి ప్రతిమలు కొనుగోలు చేసేందుకు భక్తులు ఆసక్తి చూపారు.అంబాజీపేట సెంటర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల దుకాణాలు,పండ్ల దుకాణాలు, ఆకుపత్రి,పూలు కొనుగోలు చేసేందుకు వచ్చిన కొనుగోలుదారులతో రహదారులు పోటెత్తాయి. రెండు రోజులుగా వాతావరణం అనుకూలించడంతో వ్యాపారాలు జోరుగా సాగాయి.అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొంతమంది ఔత్సాహికులు వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు

## ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి..



**రావులపాలెం, సెప్టెంబర్ 06, (ప్రభాతవార్త) :** వినాయక చవితిని పురష్కరించుకుని వాడవాడలా జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో వి.వి.సాయిబాబు సూచించారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిబాబు, ఇన్చార్జి తహశీల్దార్ ఎస్.జి.టి. గాయత్రి పద్మ, ఎస్సై చంటి, ఈవోపీఆర్డీ గంగుల కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ఆయా ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించేలా, వివాదాలకు తావులేని ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన సింగిల్ విండో విధానంలో ఉత్సవ కమిటీలు ముందుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు, అశ్లీల నృత్యాలు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ధవలేశ్వరం ఎస్ఏబి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

తూర్పుగోదావరి: ఎగువ నుండి వస్తున్న భారీ వరదనీరుకు ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద 12.30 అడుగులకు నీటిమట్టం చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె కాశీ విశ్వేశ్వరరావు జారీ చేశారు. బ్యారేజీ నుండి 175 గేట్లను ఎత్తి 10.52 లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు వదులుతున్నారు. 3 ప్రధాన పంట కాలువల ద్వారా 1800 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. కాగా భద్రాచలం వద్ద ఈ ఉదయం 8 గంటలకు 43.20 అడుగులకు తగ్గిన గోదావరి నీటిమట్టం.

# మట్టి విగ్రహాలే శ్రేష్ఠం...

### భాష్యం స్కూలు లో వినాయక చవితి వేడుకలు...





**కొత్తపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

పర్యావరణం కు మేలు చేసే మట్టి వినాయక ప్రతిమలే ప్రతి ఒక్కరూ వినియోగించాలని కొత్తపేట భాష్యం స్కూల్లో ప్రిన్సిపల్ లోకేశ్వరరావు పేర్కొన్నారు. భాష్యం స్కూల్ లో శుక్రవారం ముందస్తు వినాయక చతుర్థి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులందరూ ముద్దుగొలిపే సాంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షణీయంగా వేడుకలో పాల్గొన్నారు.ఉపాధ్యాయిని ల సహకారంతో విద్యార్థులు తయారు చేసిన చిన్ని చిన్ని మట్టి వినాయక ప్రతిమలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ లోకేశ్వరరావు మాట్లాడుతూ పండుగలన్నీ పర్యావరణ హితంగా, కాలుష్య రహితంగా ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.అలాంటి విషయాలను తమ విద్యార్థులకు తెలియచెప్పే ఉద్దేశ్యంతోనే ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాన్ని స్కూల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు,విద్యార్థుల తల్లిండ్రులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

**అమలాపురం రూరల్ సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

ప్రథమ పూజ్యుడు, ప్రమధ గణాలకు అధిపతి అయిన ఆ గణేషుని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వాసంశెట్టి సుభాష్ అంబేద్కర్ కోన సీమ జిల్లా, రామచంద్ర పురం ప్రజలకు వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ గణపతి యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని, ప్రతి ఇంట్లో ఆనందం వెల్లి విరియాలని వాసంశెట్టి సుభాష్ మనస్ఫూర్తిగా కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజకు వినియోగించాలని వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వినాయక ప్రసాదాలు

### తీపి ఉండ్రాళ్లు...

కావలిసినవి : బియ్యప్పిండి: 1 కప్పు, నెయ్యి: కొద్దిగా ఉప్పు, చిటికెడు



నీళ్లు : 1 కప్పు.
ఉండ్రాళ్లలో నింపడానికి... పచ్చికొబ్బరి కోరు: 1 కప్పు కొబ్బరి పొడి: 1/2 కప్పు, వేయించిన గసాలు : 1 కొద్దిగా యాలకుల పొడి: 1/2 స్పూను.

**తయారు చేసే విధానం :** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చేయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి.
ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. కప్పు నెయ్యివేసి మరిగిన తరవాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బాల్‌లాగా తయారుచేసి అందులో కొబ్బరి పాకాన్నికొద్దిగా ఉంచి మూసివేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి. వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

### కుడుములు

**కావలసిన పదార్థాలు :** నానబెట్టిన మినపప్పు:1 కప్పు ఇడ్లీరవ్వ: 2 కప్పులు, తగినంతపనస ఆకులు : కొన్ని



**తయారు చేసే విధానం :** మినపప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులనుపై పిండిని కొద్ది వేసి ఆకులతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస ఆకులతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.

### శ్రీ వినాయక వందనం !

శ్రీ గణనాయక విశ్వ వినాయక
శ్రీ గణనాయక విద్యా వినాయక
శ్రీ గణనాయక సిద్ధి వినాయక
శ్రీ గణనాయక బుద్ధి వినాయక
శ్రీ వినాయక వందనం !
శ్రీ గణనాయక జ్ఞాన వినాయక
శ్రీ గణనాయక పర్యావరణ వినాయక
శ్రీ గణనాయక కైలాస వినాయక
శ్రీ గణనాయక కరుణా వినాయక
శ్రీ వినాయక వందనం !
శ్రీ గణనాయక విఘ్న వినాయక
శ్రీ గణనాయక మట్టి వినాయక
శ్రీ గణనాయక హేరంభ వినాయక
శ్రీ గణనాయక పార్వతీ వినాయక
శ్రీ వినాయక వందనం !

**- ఎల్ ప్రఫుల్ల చంద్ర**

### తాలికలు :

**కావలసినవి :** గోధుమపిండి : 1/4 కప్పు, నీళ్లు: సరిపడినన్ని, యాలకులపొడి: చిటికెడు, బియ్యంపిండి



: ఒక కప్పు. తయారు చేసే విధానం : గోధుమ పిండి, చపాతీ పిండిలా కలుపుకొని సేమియాలా సన్నగా పాలికలు తయారుచేసుకొని వెడలానపటి పళ్లెంలో వేసుకొని ఆరనివ్వాలి. ఒక గినెనలో రెండు కప్పుల నీళ్లు పోసి తాలికలు ఉడికించాలి. తరువాత పొడిగా చేసిన బెల్లం వేసి మరికొంతసేపు ఉడికించి, తర్వాత బియ్యప్పిండి నీళ్లల్లో కలిపి మరిగే నీళ్లల్లో ఉండలు కట్టకుండా వేసుకోవాలి. కొద్దిగా ఉడికిన తరువాత యాలకుల పొడి వేయాలి.
ఇష్టమైనవారు ఇందులో పాలు కూడా పోసుకోవచ్చు.

# సర్వ దేవతల రూపం గణపయ్య





**తొండమునేకదంతమును**
**తారపు బొజ్జయు**
**వామహస్తమున్**
**మెండుగా మ్రోయు గజ్జెలును**
**మెల్లని చూపుల్**
**మందహాసమున్**
**కొండొక గుజ్జురూపమును**
**కోరిన విద్యలకెల్ల నొజ్జవై**
**యుండెడి పార్వతీతనయ !**
**ఓయి గణాధిపా! నీకు**
**మ్రొక్కెదన్.**

ఏనుగు తల ఉంటుంది. తలకు తొండం ఉంటుంది. ఆ తొండానికి ఒక దంతం ఉంటుంది. పెద్ద బొజ్జ ఉంటుంది. అందమైన చేతులు, రమ్యంగా చిరుసవ్వడి చేసే గజ్జెలు ఉంటాయి. చల్లని చూపు మందహాసంతో, కొంచెం పొట్టిగా కనిపించే ఆ దేవుడు ఎవరు ఏ విద్యలను మనసార కోరుకుంటే గురువుగా వాటిని ప్రసాదించే వాడు పార్వతీపుత్రుడు. ఆ వినాయకుడు శివుని ప్రమధగణాలకు అధిపతి. అందుకే ఓ గణాధిపా నీకు మొక్కుతున్నాం.. అంటూ ప్రార్థిస్తున్నాం. మన హిందూ సాంప్రదాయంలో ప్రతిరోజు ఏదో ఒక పండుగ ఉంటుంది. పండుగ వస్తుందంటే ముఖ్యంగా పిల్లలకు ఎంతో సంబరం. వాళ్ల ఉత్సాహం ఇంత అంతాకాదు వినాయకుని పేరు విన్న పలికిన ఏదో తెలియని శక్తి మనల్ని ఆవహించినట్టుగా అనుభూతి కలుగుతుంది.
తాము చేపట్టే ఏ కార్యక్రమమైనా సరే ఎటువంటి ఆటంకం కలగనీయడు విఘ్నేశ్వరుడు అని ప్రతిభక్తుడు నమ్ముతాడు. ఏ పూజ కానీ వ్రతం కానీ ఏ శుభకార్యం కానీ ప్రారంభించే ముందు పసుపు విఘ్నేశ్వర పూజ చేస్తాం. చివరకు వినాయక చవితి వ్రతానికి కూడా పసుపు గణపతి పూజ చేసి తీరాలి అని శాస్త్రాలు చెపుతున్నాయి. వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఒకటి. పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. 1892లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి ప్రజల మద్దతు సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం. వినాయక చవితినాడు ఉదయాన్నే మేల్కొని, అభ్యంగన స్నానమాచరించి, శుభ్రమైన దుస్తులు ధరించి వినాయకుని వ్రతమాచరించాలి. ఇంటిని శుభ్రపరచుకొని అరటి బోధలతో మండపం ఏర్పాటు చేసి పాలవెల్లి కట్టిన పీఠంపై తెల్లని వస్త్రం పరచి, మట్టి వినాయకుని ప్రతిష్టించి 21 రకాల పత్రాలతోను, షోడశోపచారాలతో పూజించాలి. వినాయకునికి పానకము, వడపప్పు, కుడుములు, మోదకాలు, కొబ్బరి, చెరకు, బెల్లం, ఉండ్రాళ్ళు, లడ్డూలు, నైవేద్యం సమర్పించాలి. వినాయకోత్పత్తి కథను అందులోని ముఖ్యమైన ఉపకథలను చదువుకుని అక్షింతలను తలపై ధరించాలి. వినాయకుడి కోసం ఏర్పాటు చేసిన గృహ మండపంలో ఆ ఇంటిలో చదువుకునే పిల్లలు ఉన్నట్లయితే వారి పాఠ్యపుస్తకాలు, నోట్సులు, పెన్నులు, పెన్సిల్లు మొదలైనవి వినాయకుని వద్ద ఉంచటం ఆనవాయితీగా వస్తున్నది.అట్టా చేయటం వల్ల పిల్లలు ఎటువంటి ఆటంకం లేకుండా చదువులో ముందుకు సాగుతారని నమ్మకం. అలాగే గృహ యజమాని వ్యాపారస్తులు అయినట్టయితే వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు సాగించే పుస్తకాలను విఘ్నేశ్వరుని ముందు ఉంచి ఎటువంటి ఆటంకాలు లేకుండా వ్యాపారం సాగాలని కోరుకుంటారు. వినాయక చవితి నాడు విఘ్నేశ్వరుడిని 21 రకాల ఆకులతో పూజిస్తారు. వినాయక చవితి అంటే ముఖ్యంగా మూడు కార్యక్రమాలు తప్పనిసరి. విగ్రహం తేవడం. మండపాల్లో పెట్టే నవరాత్రుల పాటూ పూజించడం, ఆఖరుగా నిమజ్జనం చేయడం. మనం మట్టితో చేసిన వినాయకుని ప్రతిమను మాత్రమే పూజించాలి. ఎందుకంటే మట్టితో చేసిన ప్రతిమ పంచభూతాల సమాహారం. ఆ మట్టి ప్రతిమను పూజించటం ద్వారా మనం పంచభూతాలను వాటి అధిష్టాన దేవతలను పూజిస్తున్నాం. ఇది ఇతర పదార్థాలతో చేసిన గణపతిని పూజించడం ద్వారా నెరవేరదు. వినాయకుని విగ్రహాన్ని నీళ్లలో నిమజ్జనం చేయడం ద్వారా ఆ విగ్రహంలో ఉన్న పంచ తత్వాలు క్రమంగా వాటిలో లీనం అవుతాయి. వినాయకుడంటే అందరికి ఎంత భక్తిభావమో, తన భక్తుల పట్ల గణపతికి కూడా వల్లమాలిన వాత్సల్యం ఆ స్వామి రూపం, ఆ స్వామి నామాలు మనకు ఎన్నో విషయాలను ప్రబోధిస్తాయి. భాద్రపద శుద్ధ చవితినాడు యథావిధిగా వినాయకుని పూజించి వ్రతకల్పములోని శమంత కోపాఖ్యానాన్ని విని అక్షతలు తలపై వేసుకున్న వారికి ఆరోజు చంద్ర దర్శనం అయినా కూడా అపనిందలు కలగవు అని శ్రీకృష్ణుడు చెప్పాడు. ఆ నాటి నుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రోజు దేవతలు, మహర్షులు, మనుషులు తమ శక్తి




తగినట్లుగా గణపతిని పూజించి తమ కోరికలు తీర్చుకుంటున్నారు. ఈకథను చదివిగాని, వినిగాని తలపై అక్షతలను వేసుకొని వినాయక వ్రతాన్ని ముగించాలి. చివరగా వినాయకుని ఎదుట వీలైనన్ని గుంజీలు తీసి సాష్టాంగ నమస్కారాలు చేయాలి. అలాగే గణపతి నవరాత్రుల్లో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలలో విగ్నేశ్వరుని చేతిలో ఉన్న లడ్డూలను వేలం పాట ద్వారా సొంతం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు భక్తులు. వినాయక చతుర్థినాడు సమీపంలోని వినాయక ఆలయాలను సందర్శించడం ద్వారా అష్టైశ్వర్యాలు, మానసిక సంతృప్తి లభిస్తాయి.
అలాగే ఆలయాల్లో 108 ఉండ్రాళ్లతో పూజ, గణపతి ధ్యానశ్లోకం, గరికతో గణపతి గకార అష్టోత్తరం, గణేశ నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తే వంశాభివృద్ధి, సకలసంపదలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. అలాగే మీ గృహానికి వచ్చిన ముత్తైదువులకు తాంబూలముతో పాటు గణపతి స్తోత్రమాల, గరికతో గణపతి పూజ, శ్రీ గణేశారాధన, శ్రీ గణేశోపాసన వంటి పుస్తకాలను అందజేయడం ద్వారా దీర్ఘసుమంగళీ ప్రాప్తం కలుగుతాయని అంటారు. శ్రీ గణేశోపాసన వంటి పుస్తకాలను అందజేయడం ద్వారా దీర్ఘసుమంగళీ ప్రాప్తం కలుగుతాయని అంటారు. బొజ్జ గణపయ్యకు కుడుములు, ఉండ్రాళ్లంటే మహాప్రీతి. తొల పూజ అందుకునే విఘ్నేశ్వరునికి ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి పనులకు శ్రీకారం చుడితే ఏ ఆటంకమూ రాదని చెబుతారు. ఉండ్రాళ్లు తయారుచేసి బొజ్జ గణపయ్య ఇష్టపడి తినేలా చేయండి. ఇంట్లో పూజకోసం ఏర్పాటు చేసుకున్న మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేసేవరకు, ఉదయం, సాయంత్రం రెండు పూటలా నైవేద్యం పెట్టి హారతి ఇస్తుండాలి. పూజ పూర్తయ్యాక అక్షతలు వేసి విగ్రహాన్ని కదిలించాలి. తప్పుల్ని క్షమించమని కోరుతూ పూజ ముగించాలి. ఈ చవితి రోజున చంద్రుడిని చూడడం దోషం, చవితి చంద్రుడు ఈ రోజు నుండే ఆకాశంలో విహరిస్తాడు. ఎవరైనా చంద్రుడిని పొరపాటున చూస్తే ఈ మంత్రం జపము చేయడం చాలా మంచిది.

**సింహఃప్రసేన మవదీత్, సింహో జాంబవంతాహతః**
**సుకుమారక మారోధి, స్తవహ్యేశ స్యమంతకః**
సర్వేజనా సుఖినోభవంతు.

**- రేపాక రఘునందన్**

# పాలతో అందం ఆరోగ్యం !

**పాలు పోషకాలతో నిండి ఉంటాయి చిన్నా, పెద్దా.. అందరూ క్రమం తప్పకుండా తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం.**



పాలలోని పోషకాలు మనకు శక్తితోపాటు రక్షణనూ ఇస్తాయి. మరి ఈ పాలలో ఉండే మరిన్ని సుగుణాలేంటో చూద్దామా..
పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్పరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డి, బి6 లాంటి పోషకాలుంటాయి. వీటిలోని క్యాల్షియం దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఆస్టియోపోరోసిస్ నుంచి కాపాడుతుంది. మాంస కృత్తులు కండరాలు బలపడటానికి దోహదపడతాయి.
రోజూ రాత్రిపూట గ్లాసు పాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది. కండరాలన్నీ సాంత్వన చెందుతాయి కూడా. . బరువు తాగ్గాలనుకునేవారికిపాలు చక్కటి ఎంపిక. గోరువెచ్చని పాలలో కాస్తంత పసుపు వేసుకుని తాగితే గొంతునొప్పి, జలుబు దూరమవుతాయి.
. పోషకాలుండే పాలను రోజూ రెండు పూటలా తాగితే చర్మం కాంతిమంతంగా తయారవ ుతుంది.
పాలలోని విటమిన్లు, మినరల్స్ ఒత్తిడిని తగ్గిస్తాయి. బడలికగా, అలసటగా అనిపించిన ప్పుడు ఓ గ్లాసు పాలు తాగి చూడండి. నిస్సత్తువ వెంటనే పోతుంది. క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే శరీరం డీ హైడ్రేట్ అవదు.

# నిమిషంలో మండపం అలంకరణ..







చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం.. అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈ సారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్డ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.











# కురులపై వాతావరణ కాలుష్యం

**వాతావరణ కాలుష్యం** మన కురులపై చూపే దుష్ప్రభావమెంతో ! దానితోడు రసాయనాలు ఎక్కువ. ఉండే షాంపూలను వాడితే జుట్టు మరింత పాడవుతుంది. మరేం చేద్దామంటారా? తలస్నానానికి ముందు ఈ చికిత్సలు ప్రయత్నిస్తే సరి. కప్పు నీటిలో కొన్ని వేపాకులు, 10-15 తులసి ఆకులు వేసి మరిగించాలి. గోరువెచ్చగా అయ్యాక నీటిని వడకట్టి పక్కన ఉంచాలి. ఆకులను మిక్సీ పట్టి, ఆ మిశ్రమంతో పాటు 3 స్పూన్ల కలబంద గుజ్జును ఆ నీటికి కలపాలి. ఆపై మాడు నుంచి కురుల వరకు దీన్ని పట్టించి, పావుగంట యయ్యాక తలస్నానం చేస్తే సరి.ఇది తలపై ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంతోపాటు కురులు చిట్లడాన్నీ నివారిస్తాయి.



శీకాయ, ఉసిరి ప్యాక్ కూడా కురులకు దివ్యౌషధం. అయితే దీని తయారీకి రెండు రోజులు కేటాయించాలి మరి. ఒక ఇనుప కడాయి తీసుకొని సమపాళ్లలో రెండు పొడులనూ తీసుకొని నీటిలో నానబెట్టాలి. రెండోరోజు మాడు, కురులకు పట్టించి, మృదువుగా రుద్దాలి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేసి చూడండి. మెరిసే కురులు సొంతమవుతాయి.ఇవి చుండ్రునీ నివారిస్తాయి. ముల్తానీ మట్టి మోముకి చేసే మేలెంతో మనకు తెలుసు. మాడునీ ఆరోగ్యంగా ఉంచుతుందని తెలుసా? రెండు స్పూన్ల ముల్తానీ మట్టికి మజ్జిగను కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. అయిదు నిమిషాలు పక్కన పెట్టి, తర్వాత తలకు రాసుకోవాలి.
ఆరాక చల్లని నీటితో తలస్నానం చేయాలి. జుట్టు బరకగా, పొడిబారుతున్నట్లు కనిపిస్తోంటే దీన్ని ప్రయత్నించండి. వాటికి తేమను అందించి మృదువుగా చేయడమే కాదు.. చెమట కారణంగా ఏర్పడే దురద,దద్దుర్లనూ తగ్గిస్తుంది.

# వెండి వస్తువులు కొత్తగా..

**వర్షా కాలంలో వెండి వస్తువులు నల్లగా మారే అవకాశాలు ఎక్కువ.** ఇందుకు కారణం గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే. ఇలా గాల్లోని తేమతో జరిగే రసాయనిక చర్య వల్ల వెండి నల్లగా మారిపోతుంది. ఫలితంగా అది మెరుపుని కోల్పో తుంది అందుకే వెండి వస్తువులను వీలైనంత వరకు గాలి తేమ తగలని ప్రదేశంలో భద్రపరచాలంటారు. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఒక్కోసారి ఇవి నల్లగా మారి మెరుపు కోల్పోతుంటాయి. ఇలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో తిరిగి వాటిని మెరిపించ వచ్చుంటు న్నారు నిపుణులు.



**వేడి నీళ్లతో...** వెండి నగలు, వస్తు వులపై బాగా మురికి పేరుకు పోయినప్పుడు వేడి నీళ్లతో దాన్ని సులభంగా శుభ్రం చేయచ్చు. ఇందుకోసం రెండు కప్పుల వేడి నీళ్లలో కొద్దిగా డిటర్జెంట్ పౌడర్‌ని కలపాలి. ఆ తర్వాత శుభ్రం చేయాలనుకుంటున్న వెండి వస్తువుల్ని అందులో కొద్దిగా కాసేపు ఉంచాలి. అనంతరం బయటకు తీసి, మెత్తని బ్రష్‌తో సన్నితంగా రుద్దాలి. ఆ తర్వాత పొడిగా ఉన్న మెత్తని వస్త్రంతో తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

**ఉప్పు నీళ్లతో..** కాస్త నల్లగా మారిన వెండి వస్తువుల్ని ఉప్పు నీళ్లతో సులభంగా శుభ్రం చేసుకోచ్చు. కొన్ని నీళ్లు తీసుకని అందులో కొద్దగా ఉప్పు కలపాలి. దానిలో నల్లగా మారిన వెండి వస్తువుల్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మెత్తటి బ్రష్‌తో రుద్దిదతే నలుపు పూర్తిగా వదిలిపోయి పూర్వపు మెరుపును సంతరించుకుంటాయి.

**టూత్‌పేస్ట్‌తో...** టూత్‌పేస్ట్‌లో ఉండే క్యాల్షియం వెండి వస్తువులను ధగధగలాలా చేస్తుంది. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ని తీసుకుని దాన్ని వెండి వస్తువుకు పల్చని పొరలా పూయలి. టూత్‌పేస్ట్ పూర్తిగా ఆరిపోయే దాకా ఆగాలి. ఆ తర్వాత టిష్యూ పేపర్‌తో తుడిచి నీటితో శుభ్రం చేసేయాలి. ఇలా చేస్తే వాటి మెరుపు తిరిగొస్తుంది. ఇంకా వెండి వస్తువుల నలుపు పూర్తిగా వదలకపోతే ఇది పద్ధతిని మరోసారి పాలో అయితే సరి.

# ఆరోగ్యకరమైన హద్దులు అవసరం

కచ్చితత్వంతోనూ, డిమాండింగ్‌గానూ ఉండాలి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లుగా పేరొందాలనుకునే తాపత్రయమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేక పోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి. టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నది ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగు తారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలుకుంటారు.



# తెరపైకి నందమూరి బాలకృష్ణ తనయుడు



నందమూరి కుటుంబ ప్రతిష్టాత్మక వారసత్వాన్ని కొనసాగిస్తూ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు మనవడు, నటసింహ నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ, సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హనుమాన్ విజయంతో దూసుకుపోతున్న క్రియేటివ్ మేకర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోస్ట్ ఎవైటెడ్ డెబ్యు చేస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఎం తేజస్వి నందమూరి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. అద్భుతమైన కథనంలో మన ఇతిహాసాలు ఆధారంగా రూపొందించబడే ఈ చిత్రాన్ని మోక్ష పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. మోక్షజ్ఞను కథానాయకుడిగా పరిచయం చేయడానికి బాలకృష్ణ, కుటుంబం సరైన ప్రాజెక్ట్, దర్శకుడి కోసం చూశారు. లార్జర్ దెన్ లైఫ్, విజువల్స్ వండర్స్ చిత్రాలను రూపొందించడంలో ప్రశాంత్ వర్మ తన సత్తాచాటారు. ప్రశాంత్ వర్మట్రాక్ రికార్డ్, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్, చెప్పుకోదగ్గ పాన్ ఇండియా విజయాన్ని సాధించడంతో, ప్రశాంత్ వర్మ, మోక్షజ్ఞ లాంచ్‌ప్యాడ్‌కు పర్ఫెక్ట్ ఛాయిస్ నిలిచారు. సోషియో-ఫాంటసీ కోసం ప్రశాంత్ వర్మతో కలిసి పని చేయాలనే నిర్ణయం, బాలకృష్ణ విజన్‌కి అనుగుణంగా మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశం చిరస్మరణీయంగా, మైల్ స్టోన్‌గా వుంటుంది. మోక్షజ్ఞ తన అరంగేట్రం, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ అందించడానికి శిక్షణ తీసుకున్నారు. నందమూరి అభిమానులను ప్రేక్షకులని అలరించడానికి నటన, ఫైట్లు, డ్యాన్స్‌లో ఎక్స్‌టెన్సీవ్ ట్రైనింగ్ తీసుకున్నారు. మోక్షజ్ఞ పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకుంటూ మోక్షజ్ఞ స్టైలిష్ అండ్ మోడరన్ అవతార్ ప్రజెంట్ చేసే బ్రాండ్ న్యూ స్టిల్ విడుదల చేశారు. తన మెస్మరైజింగ్ ప్రజెన్స్, ఆకర్షణీయమైన చిరునవ్వుతో కనిపించిన మోక్షజ్ఞ లుక్ అదిరిపోయింది. సోషల్‌మీడియాలో సెన్సేషనల్ వైరల్ అవుతోంది. ప్రశాంత్ వర్మ తన హీరోలను అద్భుతంగా ప్రజెంట్ చేయడంలో దిట్ట. ఈ లుక్ చూస్తుంటే మోక్షజ్ఞని అభిమానులు కోరుకునే విధంగా ప్రజెంట్ చేయబోతున్నారని అర్థమౌతోంది. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, మోక్షజ్ఞ పరిచయం చేయడం గొప్ప గౌరవం, అలాగే పెద్ద బాధ్యత. బాలకృష్ణ నాపై నాకథపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. ఈ స్క్రిప్ట్ మన ఇతి హాసాల నుండి స్ఫూర్తి పొందింది. ఇది చెప్పవలసి అద్భుతమైన కథల బంగారు గని. ఇది కూడా పివిసియులో ఒక భాగం, యూనివర్స్‌ని నెక్స్ లెవల్‌కి తీసుకెళ్తుంది. అన్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ, మోక్షజ్ఞ సినిమా లాంచ్ చేయడం ఆనందంగా వుంది. ఎస్ఎల్‌వి సినిమాలో మాకు ఈ సువర్ణావకాశం ఇచ్చిన బాలకృష్ణకి కృతజ్ఞతలు. మోక్షజ్ఞ తన అరంగ్రేట్రానికి సరిగ్గా అద్భుతమైన స్క్రిప్ట్‌తో ప్రశాంత్ వర్మ ముందుకు వచ్చారు. ఈ సినిమా పట్ల మేమంతా ఎక్సయింటింగ్‌గా ఉన్నాం. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మర్నిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం అన్నారు.

# 'సరిపోదా శనివారం' హిట్ చేసిన ప్రేక్షకులకు థాంక్‌యూ

## నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్‌బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా, ఎస్‌జె సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం విజయ వేడుక నిర్వహించింది. నిర్మాత దిల్‌రాజు దర్శకులు హను రాఘవపూడి. శివనిర్వాణ, రాహుల్ సంకృత్యాన్ అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. విజయ వేడుకలో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, ఈ రోజు ఇక్కడికి వచ్చిన నా పెద్ద ఫ్యామిలీకి లవ్‌యూ ఆల్. థాంక్‌యూ సోమచ్. ఈ రోజు ప్రతి టీం మెంబర్ మనసు విప్పి సంతోషంగా మాట్లాడుతుంటే అది నిజమైన సక్సెస్‌కి నిర్వచనం. ఈ వేడుక చూస్తుంటే మనసు నిండిపోయింది. చుట్టూ వరదలు వున్నాయి. చాలా మందికి కష్టంగా వుంది. ఇలాంటి పరిస్థితిలో సరిపోదా శనివారం ఆడియన్స్ కొంచెం రిలీఫ్ ఇచ్చింది. బయట చాలా గ్లూమీగా వుంది. కాసేపు మైండ్ దాని నుంచి తీసేయడానికి వాళ్లందరికీ కొంచెం ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చిదన్నది ఈ సినిమాకి దక్కిన బిగెగస్ట్ సక్సెస్. ఇలాంటి పరిస్థితిలో సినిమాకి బ్రహ్మరథం పట్టిన ఆడియన్స్ థాంక్‌యూ. సినిమా సక్సెస్ అవుతుందని నమ్మాను ఆ నమ్మకాన్ని నిజం చేసి చూపించారు. ఈ సినిమాకి పనిచేసిన వారందరికీ పేరు పేరున థాంక్స్. మీ అందరి కష్టం వల్లే సక్సెస్ ని ఇంత ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. శనివారం మాత్రమే రెచ్చి పోయే శనివారమోడు అంటారు. సినిమా నచ్చితే రెచ్చేపోయేవాళ్లని తెలుగు ప్రేక్షకులు అంటారు. థాంక్‌యూ సోమచ్ అన్నారు. మూవీ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, ఈ వేడుకకు విచ్చేసిన శివ, హను అన్న, రాహుల్, దిల్‌రాజుకి థాంక్‌యూ. ఈ సినిమాకోసం అందరూ అహర్నిషలు కష్టపడ్డారు. ఈ సక్సెస్ టీం అందరిది. నా డైరెక్షన్ టీం అందరికీ పేరు పేరున థాంక్‌యూ. ఎడిటర్ కార్తిక్‌కి, లిరిక్‌రైటర్ భరద్వాజ్, నిర్మాత కళ్యాన్‌కి థాంక్‌యూ. నేను రాసిన దానికంటే అద్భుతంగా పెర్ఫామ్ చేసిన నాని, సూర్య, ప్రియాంక, సాయికుమార్‌కి పేరుపేరున థాంక్‌యూ, నానితో మళ్లీ వర్క్ చేయాలని ఉంది. నాని మా అందరికీ చాలా ప్రౌడ్‌గా ఫీల్ చేయిస్తున్నారు. థాంక్‌యూ సోమచ్ అన్నారు. యాక్టర్ ఎస్జే సూర్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఎంతో ప్రేమించిన మీ గుండెల్లో చోటిచ్చిన ఆడియన్స్‌కి థాంక్స్ చెప్పడానికి ఈ వేడుకకు వచ్చాను. నన్ను తెలుగు ప్రేక్షకుల్లోకి తీసుకొచ్చిన నా డైరెక్టర్ వివేక్ ఆత్రేయకు ధన్యవాదాలు. సరిపోదా శనివారం మంచి మూవీ. అని అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం ఈ సినిమాకి అవకాశం ఇచ్చిన డివివి ఎంటర్ టైన్‌మెంట్. థాంక్‌యూ వివేక్. చారు పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుంది. నాని నా ఫేవరేట్ ఇండస్ట్రీలో 16ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు ఇంతగా సపోర్టు ఇచ్చిన ఆడియన్స్‌కు థాంక్‌యూ సోమచ్ అన్నారు. ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా ఈ సినిమా లో పనిచేసిన అందరికీ పేరు పేరున కంగ్రాట్స్. ఈ సినిమాకు గూస్‌బంప్స్ మ్యూజిక్ ఇచ్చిన జెక్స్‌కి కంగ్రాట్స్. తెలుగులో 16 ఏళ్లుగా అన్ని వేరియేషన్స్ ఇస్తున్న ఎకైక హీరో నాని. తను చాలా హార్డ్‌వర్క్ చేసిన హీరో. ప్రతి నాయకుడిగా సూర్య అద్భుతంగా నటించారు. ప్రియాంక చాలా క్యూట్‌గా చేసింది. ఈ సినిమాని తెలుగు స్టేట్స్‌లో రిలీజ్ చేయడానికి ఇచ్చిన దానయ్యకి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ హనురాఘవపూడి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇండస్ట్రీలో 16ఏళ్లు పూర్తి చేసుకున్న నానికి అభినందనలు. వివేక్ ఆత్రేయ అంటే చాలాఇష్టం, సరిపోదా శనివారంలో సీన్స్‌ని అద్భుతంగా డీల్‌చేశాడు. జెక్స్ అద్భుతమైన మ్యూజిక్‌ఇచ్చారు. టీం అందరికీ కంగ్రాట్స్ తెలిపారు. డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ మాట్లాడుతూ, ఇంత గొప్ప సక్సెస్ అందుకున్న 'సరిపోదా శనివారం' టీంకు కంగ్రాట్స్. ఈ క్రెడిట్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయకి దక్కుతుంది. ఇండస్ట్రీలో 16ఏళ్లు పూర్తిచేసుకున్న నానికి అభినందనలు. తెలుగులో నాని లాంటి నటుడు వుండడం గర్వంగా ఉంది అన్నారు. డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ, ఆడియన్స్‌కి ఇంత గొప్ప ఎంటర్ టైన్మెంట్‌ని అందిస్తూ 16 ఏళ్లు పూర్తి చేసుకున్న నానికి కంగ్రాట్స్. ఈ సినిమాలో వివేక్ ఎంత కష్టపడ్డాడోసినిమాచూస్తే అర్థంఅవుతుంది. ఈసినిమాలో పనిచేసినవారందరికీ పేరుపేరున థాంక్‌యూ అని అన్నారు.



# '35 - చిన్న కథ కాదు' కి ఫెంటాస్టిక్ రెస్పాన్స్




**నివేదథామస్,** ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రలు పోషించిన ఫీల్ గుడ్. హోల్సమ్ ఎంటర్‌టైనర్ '35- చిన్న కథ కాదు' సురేష్ ప్రొడక్షన్స్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమని రచన, దర్శకత్వం వహించారు. ఈ సినిమా ప్రిమియర్స్‌కి అద్భుతంగా రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్. హోల్సమ్ ఎంటర్‌టైన్‌తో అలరించి బ్యూటీఫుల్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈ నేపథ్యంలో హీరో విశ్వదేవ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. **'35- చిన్న కథ కాదు' ప్రిమియర్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?** ప్రిమియర్స్ నుంచి ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వచ్చింది. యూనానిమస్‌గా అందరూ సినిమా అద్భుతంగా వుందని చెప్పడం చాలా ఆనందంగా వుంది. విమర్శకులు, ప్రేక్షకుల ముక్త కంఠంతో సినిమాని ప్రశంసిస్తున్నారు. సినిమాకి అందరూ డిస్టింక్షన్ మార్కులు వేశారు. **ఈ సినిమా కోసం దాదాపు నెలరోజులు వర్క్ షాప్ జరిగిందని విన్నాం?** సినిమాలో డైలెక్ట్ ట్రైనింగ్, స్క్రిప్ట్ రీడింగ్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. క్యారెక్టర్స్‌పై ఎక్కువ చర్చించుకునేవాళ్లం. క్యారెక్టర్ ఆర్క్‌ని లోతుగా అర్థం చేసుకోవడానికి ఎక్కువ డిస్కర్షన్ చేసుకునేవాళ్లం. **కెరీర్ బిగినింగ్‌లోనే ఫాదర్ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది? స్టీరియోటైప్ అవుతుందేమో ఆలోచించారా?** స్టీరియో టైప్ అనేది ప్రతి ఇండస్ట్రీలో వుండే సమస్య. దాన్ని చేంజ్ చేయవచ్చునని నమ్ముతాను. కొత్తదనం చూపడం మన చేతుల్లో వుంటుంది. '35 - చిన్నకథ కాదు'లో నా క్యారెక్టర్ వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.

**నివేదథామస్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నివేదథామస్ చాలా సపోర్ట్ చేశారు. నేను కొత్తవాడినినే ఫీలింగ్ కలిగించలేదు. అంతా ఒక వేవ్‌లెంత్‌లో పనిచేశారు. అందుకే సినిమా అవుట్‌ఫుట్ అద్భుతంగా వచ్చింది. గౌతమీ, భాగ్యరాజ్ చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమాకి చాలా వాల్యూ యాడ్ చేశారు. **గౌతమి ఎప్పుడూ సెట్‌లో రానా ఇన్వాల్మెంట్ ఎలా ఉంటుంది?** మంచి కథను ఎంచుకోవడంలో రానా ఎక్స్‌పర్ట్. మంచి కథలు, కొత్త కథలు చెప్పాలని తపన ఆయనలో వుంటుంది.

**మీ కెరీర్‌లో '35- చిన్న కథ కాదు' ఎలాంటి అనుభూతి ఇచ్చింది?** ఇప్పటివంకు నేను చేసినవన్నీ బావున్నాయనే జోన్ లోనే చేశాను. అదిరిపోయేందనుకునే సినిమా మాత్రం '35- చిన్న కథ కాదు' నా కెరీర్‌లో అన్ని విషయంలో తృప్తినిచ్చిన సినిమా ఇది.

**ఇలాంటి సినిమాలు స్టూడెంట్స్‌కి స్పెషల్ షోలు వేస్తుంటారు. మీకు అలాంటి ప్లాన్స్ ఉన్నాయా?** సినిమా అందరికీ నచ్చుతుంది. ఆడల్ట్స్‌కి కనెక్ట్ అవుతుంది. అడల్ట్స్, పిల్లలు, గ్రాండ్‌పేరెంట్స్ కలిసి చూడాల్సినమూవీ.

# 'ది గోట్' లో నన్ను నేను రిలేట్ చేసుకునే క్యారెక్టర్




**దళపతి విజయ్,** క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్(ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఎజిఎస్ ఎంటర్ టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్, గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా ఈ సినిమా హ్యూజ్ బజ్‌క్రియేట్ చేస్తోంది. 'దిగోట్' సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**విజయ్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** విజయ్‌తో వర్క్ చేయడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. విజయ్ పాలిటిక్స్‌కి ఎంటర్ అయ్యే ముందు చేసిన లాస్ట్ సినిమా ఇది. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో స్కీన్ షేర్ చేసుకోవడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. సినిమా రిలీజ్‌కోసం చాలా ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నాను. **ఈ ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు?** -డైరెక్టర్ వెంకట్‌ప్రభు ఈ క్యారెక్టర్ కోసం అప్రోచ్ అయ్యారు. లుక్ టెస్ట్ చేసిన తర్వాత క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్ అని సెలెక్ట్ చేశారు. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?** నాది యంగ్ మోడరన్, కాలేజీ గోయింగ్ గర్ల్ క్యారెక్టర్. వెరీ ఫన్ అండ్ లవింగ్‌గా వుంటుంది. నా పర్సనల్ లైఫ్‌లో కూడా రిలేటబుల్ క్యారెక్టర్ ఇది. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్‌కి ఒక లేయర్ వుంటుంది. కథలో నా క్యారెక్టర్‌కి చాలా ఇంపార్టెన్స్ వుంటుంది. సినిమా ఎక్సయింటింగ్‌గా వుంటుంది. **మహేష్‌బాబుతో వర్క్ చేశారు. ఇప్పుడు విజయ్‌తో చేశారు. వారి మధ్య ఎలాంటి పోలికలు కనిపించాయి?** ఈ ఇద్దరితో వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఇద్దరూ చాలా క్రమశిక్షణ గల హీరోస్. సెట్స్‌లో అందరినీ సమానంగా గౌరవిస్తారు. వారితో వర్క్ చేయడం లైఫ్ టైం ఆపర్చ్యునిటీ. **గోట్‌లో స్నేహ, లైలా లాంటి సీనియర్స్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** స్నేహ, లైలా లాంటి సీనియర్స్‌తో వర్క్ చేయడం గ్రేట్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్. కెరీర్ బిగినింగ్‌లోనే ఇలాంటి అవకాశం రావడం ఆనందంగా వుంది. అందరూ నన్ను చాలా కేర్‌గా చూసుకున్నారు. **డైరెక్టర్ వెంకట్ ప్రభు గురించి?** వెంకట్ ప్రభు కూల్ పర్సన్ చిల్‌గా వుంటారు. ఆయన ఫిల్మ్‌మేకింగ్ యూనిక్‌గావుంటుంది. చాలా సపోర్టివ్‌గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ న్యూఎక్స్‌పీరియన్స్. **బ్యాక్‌టు బ్యాక్ సినిమాలు చేయడం వెనుక స్పెష్ ప్లాన్ ఉందా?** స్పెషల్ ప్లాన్ అంటూ ఏవీ లేదండి. ఇందులో 2023లో సైన్ చేసిన సినిమాలు కూడా వున్నాయి. లక్కీ భాస్కర్. మెకానిక్ రాకీ బ్యాక్ టు బ్యాక్ రిలీజ్‌కి రావడం కో ఇన్సిడెంట్. **మీ సినిమాల ఎంపిక ఎలా వుంటుంది?** స్క్రిప్ట్ మోస్ట్ ఇంపార్టెంట్. కథ నచ్చితే తర్వాత నా క్యారెక్టర్ గురించి చూస్తాను. డిఫరెంట్ క్యారెక్టర్ చేయాలని ఇష్టపడతాను. అందులో నాది వెరీ డిఫరెంట్ అవతార్.

# 'మిస్టర్ సెలబ్రిటీ' నుంచి 'గజానన' పాట

**సుదర్శన్ పరుచూరి** హీరోగా మిస్టర్ సెలబ్రిటీ అనే సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్‌కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. తాజాగా మిస్టర్ సెలబ్రిటీ నుంచి పాటను రిలీజ్ చేశారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆ వినాయకుడి నామస్మరణే వినిపిస్తోంది. వినాయకచవితి స్పెషల్ మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ హుషారైన దైవ భక్తిగల పాటను రిలీజ్ చేశారు. 'గజానన' అంటూ సాగే ఆ పాటను మంగ్లీ ఆలపించారు. గణేష్ రాసిన ఈ పాటకు వినోద్ ఇచ్చిన బాణీ హుషారుగా అనిపించింది. ఇక వినాయక చవితి నవరాత్రుల్లో ఈ పాట మార్మోగిపోయేలా కనిపిస్తోంది. గజానన అంటూ సాగే ఈ పాటలో వరలక్ష్మి శరత్‌కుమార్ వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలా రోజుల తరువాత వరలక్ష్మి శరత్‌కుమార్ ఇంత ఎనర్జీగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఈ వీడియో సాంగ్‌ని చూస్తుంటే నిజంగా ఉత్సవం జరిగినట్టు అనిపిస్తోంది. తెరపై ఈ పాట కచ్చితంగా ఓ పండుగలా ఉండబోతోందని పిస్తోంది. ఈ చిత్రాన్ని ఎన్ పాండురంగారావు, చిన్నరెడ్డయ్య సంయుక్తంగా ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన రవికిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా ఈ మూవీ నుంచి విడుదల చేసిన టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.



తారాగణం: వరలక్ష్మి శరత్‌కుమార్, సుదర్శన్ పరుచూరి, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు.

సాంకేతిక వర్గం: బ్యానర్- ఆర్‌పి సినిమాస్, నిర్మాత - చిన్న రెడ్డయ్య, ఎన్ పాండురంగారావు, రచయిత, దర్శకుడు, చెందిన రవికిషోర్, కెమెరా మెన్:శివకుమార్ దేవర కొండ.

# వరద బాధితులకు అండగా నిలుస్తాం : చిత్ర పరిశ్రమ

ఎప్పుడు ప్రకృతి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో వచ్చిన వరదల వల్ల ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. దీంతో బాధితులను ఆదుకోవడానికి సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. చిత్రపరిశ్రమలోని అన్ని విభాగాలు కలిసి సాయం చేసేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినీ పరిశ్రమ చేయబోతున్న యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, విజయవాడ, ఖమ్మంలో వరదలు వల్లచాలా మంది బాధ పడుతున్నారు. ఇలాంటి విపత్తులు ఎప్పుడు వచ్చినా సాయం చేసేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. అలాగే ఈసారి కూడా ఎలాంటి సహాయ సహకారాలు చేస్తే బాగుంటుంది అనే దానిపై చర్చించాము. ఫిల్మ్ ఛాంబర్ తరఫున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ. 25 లక్షలు. అలాగే తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరపున ఏపీకి 10లక్షలు, తెలంగాణకు 10లక్షలు, అలాగే ఫెడరేషన్ తరపున చెరో 5లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాం. రెండు రాష్ట్రాల సీంఎం రిలీఫ్‌ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ నంబర్స్ అలాగే, ఛాంబర్ నుంచి ఒక అకౌంట్ నంబర్ ఇస్తున్నాం. సహాయం ఇవ్వాలనుకునే వారు ఈ అకౌంట్స్‌కు డబ్బులు పంపించవచ్చు అని తెలిపారు. సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా మన పరిశ్రమ ఆదుకునే విషయంలో ముందుంటుంది. ఇప్పుడు కూడా సినీపరిశ్రమ అండగా ఉంటుంది. మా కుటుంబం నుంచి కోటి రూపాయలు అందిస్తున్నాం. ఎవరికీ ఎలాంటి సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అని చెప్పారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లా డుతూ, మేము ఈ స్థాయికి రావడానికి కారణం ప్రజల ఆదరణే. ఇప్పుడువాళ్లు కష్టాల్లో ఉన్నారు. ఇలాంటి సమయంలో మనం వాళ్లను ఆదుకోవాలి. అలాగే మాకు ఎప్పుడూ అండగా ఉండే ప్రభుత్వాలకు మద్దతును తెలియజేయడానికే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాం' అని చెప్పారు.






# 'ఎస్‌డిటి 18' నుంచి ఐశ్వర్యలక్ష్మి పరిచయం

**మెగా సుప్రీం హీరో సాయి** దుర్గతేజ్ స్ట్రాంగ్ కంటెంట్ సబ్జెక్టులను ఎంచుకుంటూ వరస సూపర్ హిట్స్‌తో దూసుకుపోతున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత, రోహిత్ కెపి దర్శకుడిగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత, నిర్మాతలు కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌కి ప్రాముఖ్యత ఉంది. మేకర్స్ సాయి దుర్గ తేజ్ సరసన నటించడానికి మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మిని ఎంపిక చేశారు. ఐశ్వర్య పుట్టినరోజు సందర్భంగా వసంతగా ఆమె క్యారెక్టర్‌ని పరిచయం చేశారు. ఎడారి లాంటి ల్యాండ్ స్కేప్‌లో సెట్ చేసిన పోస్టర్‌లో ఐశ్వర్య లుక్ ఆకట్టుకుంది. ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో వేసిన మ్యాసీవ్ సెట్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ హై -ఆక్టేన్, పీరియడ్ - యాక్షన్ డ్రామాలో సాయి దుర్గతేజ్ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తు న్నారు. ఈ సినిమా కోసం ఆయన సరికొత్త మేకోవర్ అయ్యారు. ఈపాన్ ఇండియా మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: సాయి దుర్గతేజ్, ఐశ్వర్యలక్ష్మి. రచన, దర్శకత్వం: రోహిత్ కె.పి.



# టిడిపి నేతలే.. ఇసుక ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారు

## - వారి వెనుక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉన్నారు : బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** బిజెపి నేత రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రస్తుతం రాయదుర్గం ఎమ్మెల్యే, టిడిపి నేత కాలవ శ్రీనివాసులుపై ఫైర్ అయ్యారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో వ్యబిచార గృహాలు మినహా అన్ని కార్యక్రమాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని మట్కా జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని, ఇసుక, ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ప్రస్తుతం స్థానిక టిడిపి నేతల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని వీటి వెనుక కాలవ శ్రీనివాసులు హస్తం ఉందని అనుమానించాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ నాయకులు శ్రీమన్నారాయణ గురువారం అనంతపురంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణను మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం అనంతపురంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఖండించడంతోపాటు స్థానిక టీడీపీనాయకులపైన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలుచేయడం చర్చనీయాంశంగా మారింది. బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ విషయంలో తాను



అడ్డు తగులుతున్నానన్న కారణంతోనే కొందరు క్రషర్స్ యజమానులతో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయించి నాపై ఆరోపణలు చేయించారన్నారు. నాపై ఆరోపనలు చేసిన శ్రీమన్నారాయణ, తనకెవరో తెలియదని, తమ ప్రాంతంలో 420 శివ అంటారని ఆయన విమర్శించారు. శ్రీమన్నారాయణ గతంలో ఐపి ఎత్తి కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, ఎందరికో మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాలవ శ్రీనివాసులు 20 కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పును తీర్చేందుకు క్రషర్స్ యజమానులంతా కప్పం చెల్లించే రీతిలో టను ్నకు 25 రూపాయలు చొప్పున అందరూ ఇవ్వాల్సిందేనని శ్రీమన్నారాయణ బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గంలో ఇసుక, ఐరన్ ఓర్ తదితర వాటిని టిడిపి వర్గీయులు అక్రమంగా తరలిస్తున్నారని వాటిని నిలుపుదల చేయకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతానని ఎవరు అడ్డు వస్తారో చూస్తానని కాపు రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఓబులాపురం మైనింగ్‌లో ఐరన్ ఓ ర్ నిల్వలను ఎవరు అక్రమంగా తరలిస్తున్నారో విచారణ చేయాలని సీబిఐ డైరెక్టర్‌కు లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లపైన, ఇప్పుడు ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో విచారణ చేయాలని సిబిఐకి ఈనెల 4వ తేదినే లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారని ఈ మధ్య కాలంలో మీడియాలో నాపైన కూడా ఆరోపనలు చేస్తూ వార్త క థనాలు రావడంతో నాపై కూడా విచారణ జరిపించాలని సిబిఐకి లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు. పేరుకు నాపై ఆరోపణలు చేస్తూ స్థానిక టిడిపి నాయకులే ఐరన్ ఓర్‌ను, స్పాంజ్ ఐరన్‌ను అక్రమంగా తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అవినీతి అక్రమాలను సీఎం చంద్రబాబునాయుడుకి,
ఇతర మంత్రులందరికీ ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వస్తున్నానని, రాష్ట్ర మంత్రుల సెల్‌ఫోన్‌లతో ఒక గ్రూపు క్రియేట్ చేసి ఆ గ్రూపులో అక్రమాల చిట్టాను తెలియజేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు. అందులో భాగంగా డి.హీరేహాల్ మండలం సిద్దాపురంకు చెందిన ఒక టిడిపి నేతతోపాటు 10 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు.



మృతుల కుటుంబాలకు పరిహారం అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇంతటి విపత్తు : మంత్రి కొల్లు రవీంద్ర

## వరద మృతుల కుటుంబాలకు పరిహారం చెక్కుల పంపిణీ

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే విజయవాడ పట్టణంతోపాటు, గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలకు ఇంతటి పెనువిపత్తు సంభవించిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. శుక్రవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి విజయవాడ రూరల్ మండలం అంబాపురం, పాతపాడు గ్రామాల్లో ట్రాక్టర్‌లపై పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. వరదల్లో మృతి చెందిన 5గురి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5లక్షల చొప్పున చెక్కులను అందచేసారు. ఈసందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బుడమేరు ఆధునికీకరణ పనులను నిలిపివేయటం వల్లే విజయవాడకు వరదముప్పు వచ్చిందన్నారు. ఇంతటి విపత్తు సంభవించినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలోనే ఉంటూ 24గంటలు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేయటంతోపాటు వరదబాధితులకు సహాయకచర్యల్లో పాల్గొన్నారని గుర్తుచేసారు. ఆయన పర్యవేక్షణలో సత్వరమే బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు పంపిణీ చేసామన్నారు. విజయవాడకు వరదముంపు నివారించేందుకు చంద్రబాబునాయుడు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ సంక్షోభాన్ని సరిచేయగల సత్తా చంద్రబాబునాయుడుకే ఉందన్న విషయం మరోసారి రుజువైందన్నారు. ఐదురోజులుగా ఇంటికి వెళ్ళకుండా విజయవాడలోనే ఉంటూ సహాయకచర్యల్లో అధికార యంత్రాగాన్ని పరుగులు పెట్టించారని తెలిపారు. వేళాపాలా లేకుండా వరదనీటిలో తిరుగుతూ ప్రజల శ్రేయస్సు కోసం చంద్రబాబు పాటుపడుతుంటే వైసిపి నాయకులు బురదరాజకీయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. వరద నీటిలో మునిగిన ప్రజలు బాధల్లో ఉంటే 16నియోజకవర్గాల్లో పోటీచేసిన వైసిపి నాయకులు ఎమయ్యారని సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేసే నాయకుడు పనికిరాని నాయకులు ఎవరో ఈపాటికే అర్ధం అయ్యిందన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు విమర్శలు కట్టిపెట్టి ప్రజలకు మేలు చేయాలని యార్లగడ్డ హితవు పలికారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకుంటున్న దాతలు భారీగా వెల్లువెత్తున్న విరాళాలు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం సహాయ నిధికి విరాళలు వెల్లువెత్తుతున్నాయి. వదర భాధితులకు సహాయం అందించేందుకు ముందుకు రావాలని సిఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుతో దాతల నుండి స్పందన పెద్ద ఎత్తున లభిస్తోంది. విజయవాడ లోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సిఎం చంద్రబాబును రాజకీయ పార్టీల నేతలు,పలు వ్యాపార సంస్థల అధినేతలు,ఉదో ్యగులు,ప్రముఖులు,కార్మిల సంఘాల నాయకులు కలిసి విరాళాలను చెక్కు ,నగదు రూపంలో అందించారు. విరాళలు అందించిన వారిలో కాటూరి సుబ్బారావు రూ.10 కోట్లు,.జాస్థి సుధా అండ్ వెంక్ ఫ్యామిలీ రూ.5కోట్లు,.శ్రీ చైతన్య శ్రీ కళ్యాణ చక్రవర్తి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్-రూ.2కోట్లు,విట్ ఛాన్సలర్ డాక్టర్ విశ్వనాథం రూ.1 కోటి 57 లక్షల 50వేలు,.మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు రూ.1 కోటి,.రవికుమార్ రెడ్డి,బసవేశ్వం రావు(సుజలాన్ అండ్ యాక్సిస్ ఎనర్జీ) రూ.కోటి,సిఎం రాజేష్,సిఎం రిత్విక్ రూ.1 కోటి,.కల్యాణదుర్గం ఎంఎల్ఏ అలిమినేని సురేంద్రబాబు రూ.50 లక్షలు,విజయవాడ క్లబ్ తరపున సెక్రటరీ పి.చంద్రశేఖరరావు,శైలేష్,రాజా రూ.50 లక్షలు టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.5 లక్షలు,11.కోటం సంధ్య రూ.5లక్షలు,సిశ్వాన్ ఇన్ ఫ్రా రూ.5లక్షలు,.వై.చలపతిరావు రూ.1లక్ష,.పర్చూరి శ్రీనివాసరావు రూ.1లక్ష,15.సిహెచ్ దీపిక రూ.1లక్ష,. ఎ.శోభారాణి రూ.50.(నగదు), స్వాతంత్ర్య సమరయోధులుసర్వోదయ ట్రస్ట్ తరపున డాక్టర్ మోహనకృష్ణ రూ.1.50 లక్షలు,18.బొప్ప అనూరాధ రూ.1లక్ష,.తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఒకరోజు మూలవేతనం..బి.అనురాధ రూ.1లక్ష,పర్చూరి అజయ్‌కుమార్ రూ.10వేలు.. సంధ్యారాణి రూ.10వేలు విరాళాలను అందించారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు వరద భాధితులకు ఆదుకునేందుకు ముందుకు వచ్చి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నందుకు దాతలకు సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# అయిదు రోజుల్లో 10 లక్షల మందికి ఆహారం అందించాం : అక్షయపాత్ర వంశీదాస ప్రభు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద భాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ,గుంటూరు అధ్యక్షులు వంశీదాస ప్రభు పేర్కొన్నారు. దివీస్ ల్యాబ్,ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో భాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు,ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్దంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా దానిని భాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10 లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

# వరదనష్టం అంచనాకు ఇంటర్ మినిస్టీరియల్ టీం

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో వరదలపై కేంద్ర హోంశాఖ ఎక్స్ వేదికగా స్పందించింది. వరద నష్టం అంచనా వేసేందుకు ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రధాన మోడీ ఆదేశాల మేరకు ఏపీ, తెలంగాణాకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొంది. వరద ప్రాంతాలకు ఇప్పటికే నిపుణుల బృందం పంపినట్లు తెలిసింది. వరదలు,డ్యాంలు,వాటి భద్రతను కేంద్ర బృందం పరిశీలిస్తుందని చెప్పింది.తెలంగాణలో 26 ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలు,2 వైమానిక దళ హెలికాప్టర్లు ఉన్నాయి. ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలు తెలంగాణలో 68 మందిని రక్షించాయి. 3,200 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. ఏపీలో 26 ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలు 8 వైమానిక దళ హెలికాప్టర్లు,3 నౌకాదళ హెలికాప్టర్లు,డోర్నియల్ ఎయిర్‌క్రాఫ్ట్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# వ్యాయామ విద్యా విభాగానికి ప్రతిష్టాత్మక గుర్తింపు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** వర్సిటీలోని వ్యాయామ విద్య విభాగానికి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గుర్తింపు లభించింది.చైనా కేంద్రంగా పనిచేసే వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలైన్స్ లో వర్సిటీ వ్యాయామ విద్యకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ తెలిపారు.చైనాలోని షాంఘై నగరానికి చెందిన ఈ సమాఖ్య ప్రపంచంలోనే 74దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాలతో సభ్యత్వం కలిగి ఉంది.వ్యాయాయిమ విద్య విభాగానికి కూడా సభ్యత్వం లభించడం శుభపరిణామం అన్నారు.తద్వారా వర్సిటీ క్రీడలు వాటి విశిష్టత ప్రపంచ నలుమూలల వ్యాపించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య



కె.గంగాధరరావు,ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు పాల్‌కుమార్‌ను అభినందించారు.క్రీడల ద్వారా రాష్ట్ర ప్రగతిని వర్సిటీ ద్వారా తెలియజేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు.కార్యక్రమంలో విదేశీ విద్యార్థుల విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి,యోగా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

# నేటినుండి వినాయక చవితి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నేటినుండి 9వ తేదీ వరకు వినాయక చవితి పండుగను వేదోక్తంగా నిర్వహించనున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలను దుర్గమ్మ ఆలయం ఉపాలయం శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఆలయంలోని శ్రీ వినాయక స్వామివార్లకు, పాతరాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి వార్ల వద్ద మృత్తికా మూర్తులను ఏర్పాట్లు చేసి అక్కడ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. త్రయాహ్నిక దీక్షాపూర్వకంగా నిర్వహించడానికి వైదిక కమిటీ సూచనలు చేసిన మేరకు నిర్వహిస్తామన్నారు. నేడు అనగా 7వ తేదీన శ్రీ శివకామ సుందరి సమేత నటరాజ స్వామివార్ల ఆలయంలోని గణేశునికి, చిన్న రాజగోపురం వద్ద వున్న శ్రీ మహా గణపతి స్వామివార్ల మందిరం వద్ద ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, విశేషపత్రిపూజ, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం జరుగుతాయనా ్నరు. 8వ తేదీ ఉదయం 8గంటల కు శ్రీ గణపతి హోమం, సాయంత్రం 4గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు మృత్తికా గణపతి వార్ల నిమజ్జనం తో ఉత్సవాలను ముగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ గణపతి, దుర్గమ్మవార్ల అనుగ్రహం పొందాలన్నారు.

# గేబియాన్ బుట్టల ద్వారా బుడమేరు గండ్లు పూడ్చుతాం : ఆర్మీ

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** బుడమేరుకు భారీగా గండ్లు పడటంతో విజయవాడ లోని పలు కాలనీలకు వరద పోటెత్తింది. యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోంది. సైన్యం కూడ రంగంలోకి దిగింది. గండ్ల వద్ద సమస్య పరిష్కరించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. బుడమేరు గండ్లను గేబియాన్ బుట్టల (ఇనుప చువ్వలతో బుట్టలా చేసి దానిని పెద్ద రాళ్ళుఇసుక బస్తాలతో నింపుతారు) ద్వారా పూడ్చాలని నిర్ణయించినట్లు సైన్యం వెల్లడించింది. బుడమేరు గండ్లు పడిన చోట్ల 10 నుండి 15 మీటర్ల వెడల్పు ఉన్నట్లు గుర్తించామని, మూడో గండి 80 నుండి 100 మీటర్ల వరకు ఉందని, వీటిని గేబియాన్ బుట్టలతో పూడ్చుతామని తెలిపారు. మొదట గేబియాన్ బుట్టలు పేర్చి తర్వాత రాళ్ళు వేస్తామ,ఇ బుట్టలను పటిష్టం చేసేందుకు 4 మీటర్ల వరకు రక్షితకట్ట నిర్మిస్తామని,గేబియాన్ బుట్టల తయారీ స్థానికంగా జరుగుతోంద,ఇ ఇసుక సంచులతో నింపి హెస్కో బుట్టకు కూడ వాడతామని,గండ్లను పూడ్చేందుకు ఆర్మీ హెచ్‌ఏడీఆర్ బృదం పనిచేస్తోందని ఆర్మీ అధికారులు తెలిపారు. మరోవైపు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఇదే గండి ద్వారా 30 నుండి 40 వేల క్యూసెక్కుల వరదనీరు విజయవాడ లోని రాయనపాడు,అజిత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాలను ముంచెత్తింది.

# విద్యార్థుల సంక్షేమమే తొలి ప్రాధాన్యత

## విద్యారంగంలోని పదేళ్ల సమస్యలను పరిష్కరిస్తున్నాం

## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## గిరిజన విద్యా సంస్థల సేవలపై మంత్రి సీతక్క విడియో కాన్ఫరెన్సు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. విద్యారంగంలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో సమస్యలను తమ ప్రభు త్వం పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అస్తిత్వానికి, అభివృద్ధికి, ఆత్మ గౌర వానికి ప్రతీకలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లు నిలవాలని ఆకాంక్షించారు. గిరిజన ఆశ్రమ పాఠశా లలు, హాస్టళ్లు, గురుకుల సంస్థల్లో, విద్యాబోధన, మౌలిక వసతులు, భోజన వసతి తదితర అంశాలపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.శరత్‌తో కలిసి మంత్రి సీతక్క సచివాలయంలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎస్‌టి గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మి, గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఐటిడిఏ పిఒలు డిప్యూటీ డైరెక్టర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, డిడిటిఓ, ఏటిడిఓ, అన్ని రకాల గిరిజన



విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌లు హాస్టల్స్ వార్డెన్లు తదితరాలు దాదాపు 850 మంది హాజరైన ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి పలు సూచనలు చేశారు. విద్యార్థులే తమ ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అన్నారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించేలా అంతా కృషి చేయాలన్నారు. పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామన్నారు. ఇంకా బోధన, ఇతర సిబ్బంది సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో టీచలర్లు, వార్డెన్లు పిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని మంత్రి సీతక్క సూచించారు. విద్యార్థులు హాస్టల్ విడిచి వాగులు, వద్దకు, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని చెప్పారు. విద్యార్థులు జ్వరం బారిన పడితే ఇంటికి పంపకుండా వసతి గృహాల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. హాస్టల్ విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకున్నప్పుడే, మీ పిల్లలను దేవుడు మంచిగా చూస్తాడన్నారు.
నాణ్యమైన వేడి భోజ నాన్ని, వేడిచేసి చల్లార్చిన తాగునీటిని విద్యార్థులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన ఆహార మెనూను వసతి గృహాల్లో తప్పకుండా అమలు పరచాలన్నారు. హాస్టల్‌కి సరుకులు సరఫరా సరిగా లేకపోతే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక పరిస్థితుల్లో విద్యార్థుల భోజన అవసరాల కోసం టీచర్లు ఖర్చు చేయాల్సి వస్తే, ఆ నిధులను ఐటిడిఎల ద్వారా ప్రత్యక్షంగా చెల్లించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నచిన్న సమస్యలను బూతద్దంలోపెట్టి చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు, ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీచర్లు, వార్డెన్లు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఉన్నతాధి కారులు ఎస్టీ విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శించాలని సూచిం చారు. ప్రతిరోజు డ్యూటీ టీచర్ ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీ సంక్షేమ శాఖ ముఖ్య మంత్రి వద్ద ఉందని,ఎస్టీ విద్యార్థుల సంక్షే మం పట్ల ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ద వహిస్తుం దన్నారు.

# విచారణ లేకుండా తహసీల్దార్లు, ఆర్డీఓలపై క్రిమినల్ కేసులు తగదు

## డిజిపిని కోరిన ట్రెసా ప్రతినిధులు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు జిల్లాలలో విధి నిర్వ హణలో వున్న తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై వరుసగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం పై రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టెసా) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, గౌతం త దితరులు శుక్రవారం నాడు డిజిపి జితేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎవరో వ్యక్తులు ఫిర్యాదు చేయగానే ఎలాంటి విచారణ లేకుండా మెజిస్ట్రేట్ హోదాలో వున్న తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై క్రిమినల్ కేసులు ఎలా పమోదు చేస్తారని వారు ప్రశ్నించారు. వనపర్తి, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, కరీంనగర్ జిల్లాలలో ఎలాంటి ము ందస్తు అనుమతి లేకుండా, కనీస విచారణ చేయకుండా తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై క్రిమినల్ కేసులు నమోదు.

# వర్షబీభత్సంతో 851 రోడ్లు, బ్రిడ్జిలు ధ్వంసం

## రోడ్ల శాశ్వత మరమ్మతుకు రూ.2,891.31 కోట్లు అవసరం

## తాత్కాలిక మరమ్మతులకు 295.55 కోట్లు

## ఆర్ అండ్ బి అధికారుల అంచనా

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు, భవనాలశాఖ ప్రధాన రహదారులు,వంతెనలు దెబ్బ తినడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ధ్వంసమైన రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలంటే రూ. 2891.31కోట్లు అవసరమవు తున్నాయని ఆర్‌అండ్‌బి అధికారులు అంచనా వేశారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.259కోట్లు అవసరం పడుతాయని మదింపుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా 851 రోడ్లు బ్రిడ్జిలు ధ్వంసం కావడంతో 585చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా తాత్కాలిక మరమ్మతులతో 455 చోట్ల పునరుద్ధరణ పనులు చేశారు. తెలంగాణలోని 32 జిల్లాలలో 2137.1కి.మి నిడివితో రోడ్ల దెబ్బతిన్నాయి. వంతెనలు,రోడ్లు 11805.6మీటర్ల నిడివిలోతుతో కోతలకు గురై కయ్యలు పడ్డాయి. జాతీయరహదారులు, రాష్ట్ర రహదారులు,జిల్లా,గ్రామీణ రహదారులు దెబ్బతినడంతో చాలా చోట్ల దారి మళ్ళించుకొని వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది.
ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 140 చోట్ల రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. 331కి.మి నిడివితో కూడిన రోడ్లు దెబ్బతిన్నాయి. అదే విధంగా 5336.52 మీటర్ల నిడివితో కలిగిన వంతెనలు,రోడ్లు కోతకు గురైనాయి. తాత్కాలిక మరమ్మతుకు రూ.8కోట్ల 67లక్షల రూపాయలు అవసరం అవుతాయి. శాశ్వత మరమ్మతుల కోసం రూ.653.97 కోట్లు అంచనా వేశారు. కరీంనగర్ జిల్లాలో 19 రహదారులు వరదలకు కోతపడి దెబ్బతిన్నాయి 52కోట్లు రూపాయలు శాశ్వత మరమ్మతుకు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు.
జమ్మికుంట నుంచి వచ్చునూరు వెళ్ళె రోడ్డు పలు చోట్లలో గండ్లు పడ్డాయి.నర్సింగాపూర్ వద్ద వంతెన చోట రహదారి దెబ్బతినగా అక్కడ మరమ్మతులుపూర్తి చేశారు. చిగురుమామిడి రేకొండ దారిలో గండ్లు పడ్డాయి .రాయపట్నం -కోదాడ రోడ్డు ధ్వంసం కావడంతో అధికారులు తాత్కాలిక మర్మతు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలకు ఏజన్సీలోని అనేక మండలాల రహదారులు కోతకు గురైనాయి. ఆదిలాబాద్ జిల్లాలో 22 రోడ్లు వంతెనలు కొట్టుకుపోయాయి. 116.4 కి.మి నిడవితో రోడ్లు దెబ్బతిన్నాయి. 179కోట్ల రూపాయలు శాశ్వత మరమ్మతకు అంచనావేశారు. ఉట్నూర్ మండలం శ్యాంపూర్ నుంచి లక్షట్‌పేట్‌కు వెళ్ళే రహదారి కోతకు గురవడంతో ఏడు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. ఇంద్రవెల్లికి వెళ్ళె వడ్గాం రోడ్ 15ఏళ్ళక్రితం వేయగా మొన్నటి వర్షంకు పూర్తిగా దెబ్బతిన్నది ద్విచక్రవాహనాలు కూడా వెళ్ళలేని విధంగా ధ్వంసమైంది.
సూర్యపేటలో 47 రోడ్లు,వంతెనలు దెబ్బతినగా శాశ్వత మరమ్మతులకు 94.65కోట్లు రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని అధికారులు అంచనవేశారు. మహబూబాబాద్ లో దెబ్బతిన్న 45రోడ్లు వంతెన మరమ్మతుకు99.67కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆర్‌అండ్‌బి అధికారులు ప్రభుత్వంకు నివేదించారు. భద్రాద్రి కొత్తగూడెంలో 30 చోట్ల ధ్వంసం జరగగా 176కి.మి నిడివి తో కూడిన రహదారులకు మర్మమ్మతులు జరపడానికి రూ. 85.38కోట్లు అవుతాయి.
రాజన్నసిరిసిల్లలో 79.56కోట్ల రూపాయలు శాశ్వత మరమ్మతుకు నిధులు కావాలిన ప్రభుత్వంకు నివేదించారు. మంచిర్యాలలలో రూ.102.96కోట్లు, నాగంకర్నూల్‌లో 173.62కోట్లు, నారాయణపేటలో 117.17 కోట్లు కామారెడ్డిలో రూ. 118.35కోట్లు, గద్వాలలలో 146.06కోట్లు, వరంగల్ 148.52, రోడ్లశాశ్వత మరమ్మతుకు నిధులు అవసరమవుతాయి.

# పంటలో 33 శాతం నష్టం జరిగితేనే పరిహారం

## మార్గదర్శకాల్లో స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని ఇప్పటికే సర్కార్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పంట నష్ట పరిహారానికి సంబంధించి తాజాగా వ్యవసాయ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. వర్షాలు, వరదల కారణంగా 33 శాతం మేర పంట నష్టం సంభవిస్తేనే పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఈ మార్గర్శకాల్లో వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేసిన అధికారులు 33 శాతం లేక అంతకన్నా ఎక్కవ నష్టం జరిగిన పంటల వివరాలతో కూడిన జాబితాను రూపొందిచాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంభవించిన నష్టాలను కూడా వ్యవసాయ శాఖ అధికారులే అంచనా వేయాల్సి ఉంటుందన్నారు.
పంటల నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి అంచనా వేస్తే, వాటిని డీఏవోలు విధిగా నిర్ధారించాలని తేల్చిచెప్పారు. ప్రతీ మండలంలోనూ క్షేత్ర స్థాయిలో 25 శాతం సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారులు వేసిన పంట నష్టం అంచాలను ధృవీకరిం చాలన్నారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతీ మండంలో పంట నష్టం జరిగిన భూముల్లో 5 శాతం మేర క్షేత్ర స్థాయిలో నిర్ధారించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

# పారాలింపిక్స్‌లో భారత్ పతకాల పంట





## హైజంప్‌లో పసిడితో మెరిసిన ప్రవీణ్
## జూడోలో గంట మోగించిన పార్మర్
## భారత్ ఖాతాలో 26కు చేరిన పతకాలు

**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్-2024లో భారత్ పతకాల మోత మోగిస్తోంది. హై జంప్ టి64 విభాగంలో భారత్ ఖాతాలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ గెలుపుతో ఆరో స్వర్ణం చేరింది. దీంతో పారా ఒలింపిక్స్‌లో భారత్ 6 పసిడి పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక ఈ పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ కైవసం చేసుకున్న పతకాల సంఖ్య 26కి చేరింది. ఇందులో 6 స్వర్ణ పతకాలు, 9 రజతపతకాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక టోక్యోలో రజతానికి పరిమితమైన ఉత్తరప్రదేశ్ పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ ప్యారిస్‌లో మాత్రం పొరపాట్లకు తావివ్వ లేదు. శుక్రవారం నాటి ఈవెంట్లో 21 ఏళ్ల ప్రవీణ్ అత్యుత్తమంగా 2.08 మీటర్ల దూరం దూకి గోల్డ్ మెడల్ ఖాయం చేసుకున్నాడు. 2.06 మీటర్లతో రెండో స్థానంలో ఉన్న అమెరికాకు చెందిన డెరెక్ లాక్సిడెంట్, 2.03 మీటర్లతో మూడో స్థానంలో ఉన్న ఉజ్బెకిస్తాన్ పారా అథ్లెట్ తెముర్బెక్ గియాజోవ్‌లను వెనక్కి నెట్టి ప్రవీణ్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుని పారా విశ్వ క్రీడ వేదికపై త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించాడు. ప్రవీణ్ సాధించిన స్వర్ణంతో ప్యారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హర్విందర్ సింగ్, పారా అథ్లెటిక్స పురుషుల క్లబ్‌త్రోలో ధరంబీర్ ఉన్నారు. మరోవైపు పారాలింపిక్స్‌లో చరిత్రలో పురుషుల జూడోలో భారత్ తొలి పతకం నెగ్గింది. పురుషుల 60 కేజీల జే 1విభాగంలో భారత్ పారా అథ్లెట్ కపిల్‌పార్మర్ అద్భుతన ప్రదర్శనతో కాంస్యం దక్కించుకున్నాడు. బ్రాంజ్ మెడల్ ఈవెంట్‌లో కపిల్ కేవలం 33 సెకన్లలోనే ప్రత్యర్థి బ్రెజిల్‌కు చెందిన డి ఒలివెరా పనిపట్టాడు. ప్రత్యర్థి వీపు మ్యాట్‌కు తగిలేలా పడేసి కపిల్ విజేతగా నిలిచి భారత్ తరపున జూజోలో పతకం నెగ్గిన తొలి అథ్లెట్‌గా చరిత్ర సృష్టించాడు.



## హాకీ ఛాంపియిన్స్ ట్రోఫీకి భారత్ రెడీ
### చైనా వేదికగా 8 నుండి 17 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో కాంస్య పతకంతో మెరిసిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఈ నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకూ చైనా వేదికగా పురుషుల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024 జరగనుంది. ఈ టోర్నీలో ఆతిధ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, దక్షిణ కొరియా, జపాన్‌లు పాల్గొననున్నాయి. ఈ నెల 8వ తేదీన చైనాతో జరిగే తొలి మ్యాచ్‌లో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. అలాగే 9వ తేదీన జపాన్, 11న మలేషియాతో, 12న కొరియాతో, 14న పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఈ నెల 17న ఫైనల్ జరగనుంది. కాగా ఈ టోర్నీ కోసం 18 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టు పయనమైంది. దీనికి సంబంధించిన జట్టు సభ్యులను ఇప్పటికే హాకీ ఇండియా ప్రకటించింది. ఈ జట్టులో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం దక్కింది. సీనియర్ ప్లేయర్స్ అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్థిక్ సింగ్‌లకు ఈ టోర్నీ నుండి విశ్రాంతినిచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌తో వీడ్కోలు కలిపిన స్టార్ గోల్ కీపర్ శ్రీజేశ్ స్థానంలో కిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాలు ఎంపికయ్యారు. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన జట్టులోని 10 మంది ఆటగాళ్లకు ఈ టోర్నీలో మళ్లీ అవకాశం దక్కింది.



## డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో.. నీరజ్ ఇన్, నదీమ్ ఔట్

**న్యూఢిల్లీ:** బ్రస్సెల్స్ డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు భారత్ బల్లెం వీరుడు, ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా అర్హత సాధించాడు. ఈ పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఇక నీరజ్ గాయం కారణంగా జ్యూరిచ్ డైమండ్ లీగ్‌కు దూరంగా ఉన్నప్పటికీ 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. ఈ జాబితాలో గ్రెనడా ఆటగాడు అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 21 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. చెక్ రికపబ్లిక్‌కుచెందిన జాకుబ్ వడ్లెజ్ 16 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అదేవిధంగా మోల్డోవాకు చెందిన ఆండ్రియన్ మర్దారే 13 పాయింట్లు, జపాన్‌కు త్రోయర్ రొడెరిక్ జెంకీ డీన్ 12 పాయింట్లతో టాప్-6లో చోటు దక్కించుకున్నారు. అయితే ఈ డైమండ్ లీగ్ పోటీలకు ప్యారిస్ ఒలింపిక్స్ బంగారు విజేత, పాకిస్థాన్ స్టార్ జావెలిన్ రతోయర్ అర్షద్ నదీమ్ అర్హత సాధించా లేకపోయాడు.

# ఈ క్రికెటర్లు చాలా రిచ్ గురూ



## సొంత ఫ్లైట్స్‌తోనూ శ్రీమంతులు
## వరల్డ్ రిచ్ క్రికెటర్లలో తొలి మూడు స్థానాల్లో భారత్ స్టార్లు

**న్యూఢిల్లీ:** క్రికెటర్ అంటేనే కోట్ల రూపాయల సంపాదన. అదే గుడ్ విల్ ఉన్న ఆటగాడు అయితే వారి ఆదాయం గురించి చెప్పక్కర లేదు. ఇక భారత్ దేశంలో క్రికెట్ స్టార్‌ల సంపాదన చూస్తే కళ్లు తిరుగుతాయి. భారత్ క్రికెట్ బోర్డు నుండి వేతనాలు, ఐపీఎల్ ఫీజులు, అడ్వర్టైజ్‌మెంట్లు, బ్రాండ్ ఎండార్స్‌మెండ్‌లతో సంపాదన భారీగా ఉంది. ఖరీదైన బంగ్లాలు, రిసార్ట్స్‌లు, కోట్ల రూపాయల విలువైన కార్లతో లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారు. అంతేకాదు కొందరు క్రికెటర్లు అయితే సొంతంగా ప్రైవేట్ ఫ్లైట్స్‌ను సమకూర్చుకున్నారు. మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంత్సరానికి గాను విరాట్ కోహ్లీ దేశంలో అత్యధికంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించిన క్రికెటర్‌గా నిలిచాడు. రెండో ప్లేస్‌లో రూ.38 కోట్లతో ఎంస్‌ధోనీ, రూ.28 కోట్లతో మూడో స్థానంలో సచిన్ టెండూల్కర్, రూ.23 కోట్లతో తర్వాత గంగూలీ, రూ.13 కోట్ల రూపాయలను హార్దిక్ పాండ్యా, రూ.10 కోట్లు రిషబ్ పంత్ పన్ను కింద చెల్లించారు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెట్లర్ల జాబితాలో భారత్ క్రికెటర్లు తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. వారిలో సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే రిచెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నారు. సుదీర్ఘ కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించి, క్రికెట్ గాడ్‌గా సచిన్ టెండూల్కర్ పేరు సంపాదించాడు. అతనికి సొంతంగా ఒక ప్రైవేట్ జెట్ కూడా ఉంది. ఈ జెట్ విలు రూ.250 కోట్లుగా ఉంది. ఇక రెండో స్థానంలో ఉన్న ధోనీ ఇండియాకు మూడు ఐసిసి ట్రోఫీలు అందచేసిన ఏకైక కెప్టెన్‌గా ఉన్నాడు. ఇతనికి సొంతంగా రూ.110 కోట్ల విలువైన ప్రైవేటు జెట్ ఉంది. ఇక రన్ మెషీన్‌గా పేరొందిన విరాట్ కోహ్లీ ప్రపంచంలోని ధనవంతులైన క్రికెటర్లలో మూడో స్థానంలో ఉన్నాడు. అతడు ప్రస్తుతం ఏటా సచిన్, ధోనీ కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడు. అతని వద్ద ఖరీదైన కార్లు, ప్రైవేట్ జెట్ ఉన్నాయి. అతడి జెట్ విలువ రూ.120 కోట్లు. కాగా కపిల్ దేవ్‌కు క్రికెట్ చరిత్రలో గొప్ప ఆల్ రౌండర్‌గా గుర్తింపు ఉంది. 1983లో ఇండియాకి తొలి సారి ప్రపంచ కప్‌ను అందించాడు. స్వాతంత్ర్యానంతరం ప్రైవేటు జెట్‌ను కొనుగోలు చేసిన మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇతని వద్ద ఉన్న ప్రైవేట్ జెట్ విలు రూ.110 కోట్లు. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యా దేశంలో అత్యంత ధనిక క్రికెటర్లలో ఒకడుగా ఉన్నాడు. ఇతని వద్ద రూ.40 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ ఉంది.

## బుచ్చిబాబు టోర్నీలో ఫైనల్స్‌కు హైదరాబాద్



**న్యూఢిల్లీ:** తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఆతిధ్య తమిళనాడు ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో ముగిసిన సెమీ ఫైనల్లో హైదరాబాద్ జట్లు 64 పరుగులు తేడాతో విజయం సాధించింది. దులీప్ ట్రోఫీ-2024 కోసం హైదరాబాద్ జట్టు రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ ఈ మ్యాచ్‌కు దూరం కాగా, రాహుల్ సింగ్ జట్టును నిపిస్తున్నాడు. మూడు విభాగాల్లో సమిష్టిగా రాణించిన హైదరాబాద్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 260 పరుగులు లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 68.2 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (5/62), అనికేత్‌రెడ్డి (4/59)లు ప్రెసిడెంట్స్ ఎలెవన్ పతనాన్ని శాసించగా, రోహిత్ రాయుడు ఓ వికెట్ తీశాడు. ప్రెసిడెంట్ ఎలెవన్ బ్యాటర్లలో రాధాకృష్ణ 40 పరుగులు, మాధవ ప్రసాద్ 39 పరుగుల టాప్ స్కోరర్లుగా నిచిలిచారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 313 పరుగులు చేసింది. హిమతేజ 91 పరుగులతో తృటిలో శతకాం చేజార్చుకోగా, నితేశ్ కణ్ణా 59 పరుగులు, సీవీ మిలింద్ 58 పరుగులతో హాఫ్ సెంచరీలు చేసి తమ సత్తా చాటారు. తనయ్ గ్యాగరాజన్ 40 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 9వ వికెట్‌కు 54 పరుగులు జోడించాడు. అనంతరం తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 100.4 ఓవర్లలో 327 పరుగులు చేసింది. 14 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకుంది. రితిక్ ఈశ్వరన్ 100 సెంచరీలు చేయగా, విమల్ 75 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (7/95) ఏడు వికెట్లతో సత్తా చాటగా, సీవీ మిలింద్ (2/59) వికెట్ల తీశాడు. 14 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ 81 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగకుల డిక్లేర్ చేసింది. రోహితన రాయుడు 104 బంతుల్లో 61 పరుగులు, సీవీ మిలింద్ 53 పరుగులతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కాగా ఈ నెల 8వ తేదీన ప్రారంభమయ్యే ఫైనల్లో హైదరాబాద్ చత్తీస్‌గఢ్‌తో తలపడనుంది.

# చందాకొచ్చర్ దంపతులకు సుప్రీం నోటీసులు


**ముంబై, సెప్టెంబర్ 6:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. చందాకొచ్చర్ దంపతుల అరెస్టు అక్రమం అంటూ గతేడాది బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అనంతరం ఈ విషయంపై సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సిబిఐ అప్పీల్‌ను స్వీకరిస్తూ ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియచేయాలంటూ న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, పివి సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కొచ్చర్ దంపతులకు తాజాగా నోటీసులు జారీచేసింది. ఈయేడాది ప్రారంభంలో ఇదే కేసులో విడియోకాన్ గ్రూప్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్‌కు బెయిల్ మంజూరు చేసినందుకు వ్యతిరేకంగా వీరిపై ఏజెన్సీ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు తెలిపింది. విడియోకాన్ గ్రూప్ కంపెనీకు 2012లో మంజూరు చేసిన రుణాల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు చందా కొచ్చర్ దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అప్పుడు బ్యాంకు సిఇఒ హోదాలో ఉన్న ఆమె రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయగా, అది నిరర్ధక ఆస్తిగా మారడంతో ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. విడియోకాన్‌కు మంజూరు రుణంలో కోట్లాది రూపాయలకు దీపక్ కొచ్చర్ నిర్వహించే న్యూపవర్‌లో విడియోకాన్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్ పెట్టుబడులుగా పెట్టినట్లు పేర్కొంది. ఈ కేసులో



చందా కొచ్చర్ దంపతులు మోసం, అక్రమాలకు పాల్పడ్డారని సిబిఐ అభియోగాలు మోపింది. ఐపిసి, మనీ లాండరింగ్ నియంత్రణ చట్టం నిబంధనల కింద చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్‌తో పాటు విడియోకాన్ గ్రూపునకు చెందిన వేణుగోపాల్ ధూత్, న్యూపవర్ రెన్యూవబుల్స్, సుప్రీమ్ ఎనర్జీ, విడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్, విడియోకాన్ ఇండస్ట్రీస్‌లపై ఎఫ్‌ఐఆర్‌ను సిబిఐ నమోదు చేసింది.

## బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ అభయహస్తం..

**ముంబై, సెప్టెంబర్ 6:** భారత బిలియనీర్ గౌతమ్ అదానీ సంస్థ పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌తో వాణిజ్యం చేస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం ఆ దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంలోనూ అదానీ గ్రూప్ అండగా ఉంటుందని కీలక ప్రకటన వెలువరించింది. అదానీ పవర్ సంస్థ బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం విదితమే. అయితే ప్రస్తుతం ఆ దేశం నుంచి రావాల్సిన చెల్లింపు బకాయిలు దాదాపు 800 మిలియన్ డాలర్లకు చేరుకున్నప్పటికీ, నిరంతరాయంగా సరఫరా కొనసాగిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చిందని వెల్లడైంది. అయితే బకాయిల చెల్లింపులను వేగవంతం చేయాలని అదానీపవర్ బృందం ప్రస్తుత బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ క్రమంలో ప్లాంట్‌ను నిర్మించడంలో చేసిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి రుణదాతల నుంచి పెరుగుతున్న ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు గ్రూప్ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియచేసింది. ఈ క్రమంలో ఆలస్యం కారణంగా వచ్చే వడ్డీతో పాటు చెల్లింపులు త్వరలో క్లియర్ అవుతాయని అదాని గ్రూప్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి అదానీ గ్రూప్ జార్ఖండ్‌లోని అదానీ పవర్ 1,600 మెగావాట్ల గొడ్డ ప్లాంట్ బంగాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బిపిడిబి)తో 100 శాతం సరఫరా ఒప్పందాన్ని కొనసాగిస్తున్న విషయం విదితమే. దీని నుంచి సగటున నెలవారీ 90 నుంచి 100 మిలియన్ డాలర్లు విలువైన విద్యుత్ పంపిణీ కొనసాగుతోంది. కంపెనీ గతంఒ అధికారంలో ఉన్న షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో గొడ్డ పాంట్ల నుంచి 1చ496 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి నవంబర్ 2017లో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం విదితమే. అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న గొడ్డ పవర్ ప్లాంట్ దాదాపు 2 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏర్పాటు చేయబడింది. ఇది ఇండియాలో మొట్టమొదటి కమీషన్డ్ ట్రాన్స్‌నేషన్ పవర్ ప్రాజెక్ట్. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన విద్యుత్‌లో 100శాతం మరొక దేశానికి సరఫరా చేయబడుతోంది. అదానీపవర్ ఈప్లాంటులో జూన్ 2023 నుంచి ఉత్పత్తిని ప్రారంభించిబంగ్లాదేశ్‌కు నిరంతరాయంగా సరఫరాకు కొనసాగిస్తోంది.



## రెండో అతిపెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** భారత్‌లో 5జి స్మార్ట్‌ఫోన్ల వినియోగం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. తాజాగా విడుదలైన డేటా ప్రకారం భారత్ ప్రపంచంలోనే రెండో అతి పెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా నిలిచింది. అగ్రరాజ్యం అమెరికాను దాటి ఈ ఘనతను సాధించడం విశేషం. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 5జి స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో చైనా మొదటి స్థానంలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 32శాతం వాటాను కలిగి ఉండగా, భారత్ 13శాతం వాటాను కలిగి ఉందని నివేదిక తెలిపింది. జాబితాలో 10శాతం మార్కెట్ వాటాతో అమెరికా మూడవ స్థానానికి పడిపోయింది. కంపెనీల వారీగా ఆపిల్, శాంసంగ్ గ్లోబల్ 5జి హ్యాండ్‌సెట్ షిప్‌మెంట్‌లలో ముందున్నాయి. మొత్తం 5జి స్మార్ట్‌ఫోన్లలోఆపిల్ కంపెనీ 25శాతం వాటాను కలిగి ఉంది. ప్రధానంగా ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల అగ్రగామిగా ఉన్నాయి. తర్వాత శాంసంగ్ 5జి హ్యాండ్‌సెట్‌లలో 21శాతం కంటే ఎక్కువ వాటాతో రెండోస్థానంలో ఉంది. ముఖ్యంగా గెలాక్సీ ఎ సిరీస్, ఎస్24సిరీస్ ఎక్కువ షిప్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి. బడ్జెట్ ధరల్లో 5జి హ్యాండ్‌సెట్‌లు లభిస్తుండడంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ విభాగంలో అధిక వృద్ధిని సాధించాయి.




## సెబి చీఫ్‌పై కాంగ్రెస్ మరో సంచలన ఆరోపణ


# వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** సెక్యూరిటీస్ అండ్ఎక్స్చేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించిన కాంగ్రెస్, ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారమని దుయ్యబట్టింది. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. ఇది కేవలం సొంత ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాదు. అవినీతికి సంబంధించిన కేసు. సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, ముంబైలోని ఓ ప్రాపర్టీని 208-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థ అద్దెకు ఇచ్చారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబి దర్యాప్తు చేస్తున్న ఓ కంపెనీకి క్యారల్ ఇన్ఫో అనుబంధ సంస్థగా ఉన్న ఈ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధవి మొత్తంగా రూ.2.16 కోట్లు పొందారు అని మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా ఆరోపణలు చేశారు. సెబీకి సమగ్రత, జవాబుదారీతనం పతనమైందనడానికి ఇంత కంటే ఏం ఆధారాలు కావాలని కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేష్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబి సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబి ఛైర్ పర్సన్‌గా నియమితులయ్యారు. 2017 వరకు సెబిలో చేరినప్పటి నుంచి, ఇప్పటి వరకు ఐసిఐసిఐ బ్యాంకు అధికారి హోదాలో జీతభత్యాలు అందుకున్నారని తెలిపింది. సెబి సభ్యురాలిగా ఉన్న ప్పుడు ఐసిఐసిఐబ్యాంకుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుపుతూనే, అదేబ్యాంకు నుంచి ఆదాయం పొందారన్న విషయం ప్రధాని మోడీకి తెలుసా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రశ్నించారు. అయితే 2013 అక్టోబర్ 31న బుచ్ పదవీ విరమణ చేసిన తర్వాత నుంచి ఆమెకు పదవీ విరమణ ప్రయోజనాలు మినహా ఎటువంటి వేతన చెల్లింపులు చేయలేదని ఐసిఐసిఐ బ్యాంకు స్పష్టం చేసింది.




## రూ.5లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు ఆద్యంతం ఒత్తిడికి గురయ్యాయి. మరి కొన్ని గంటల్లో వెలువడబోయే అమెరికా ఉద్యోగ డేటాపై దృష్టిసారించిన ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా వరుసగా మూడోరోజు సూచీలు నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకుపైగా కుంగిపోగా, నిఫ్టీ 2,900 మార్క్‌ను కోల్పోయింది. ఫలితంగా దాదాపు రూ.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్ ఉదయం 82,171 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి 1,017 పాయింట్లు నష్టపోయి 81,183 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 292 పాయింట్ల నష్టంతో 24,852 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటామోటార్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, గ్రాసిమ్ ఇండియా, కోల్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, దివీస్ ల్యాబ్స్, ఎల్అండ్‌టి, హీరోమోటార్ కార్ప్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.13 డాలర్ల వద్ద ముగిసింది.



## వొడాఫోన్ ఐడియా కొత్త టార్గెట్ ధర ఇదే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లో పెన్నీ స్టాక్స్ పై పెట్టుబడి పెట్టాలనుకునే ఇన్వెస్టర్ల సంఖ్య ఎల్లప్పుడు అధికంగానే ఉంటుంది. ఈ క్రమంలో చాలా మంది తమ పోర్ట్‌ఫోలియోలో వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు స్థానం కల్పించేందుకు అవకాశాలను పరిశీలిస్తూనే ఉన్నారు. ఈక్రమంలోనే కంపెనీ షేర్ల భవిష్యత్తుపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ నివేదిక వచ్చేసింది. భారతీయ టెలికం రంగంలో ఒకప్పుడు వెలుగు వెలిగిన వొడాఫోన్ ఐడియాలు అంబానీకి చెందిన జియో రాకతో కుదేలైన విషయం విదితమే. ఈక్రమంలో టెలికం ఆపరేటర్ కంపెనీ వొడాఫోన్ ఐడియా షేర్లకు సంబంధించి పెద్ద అప్‌డేట్ వచ్చింది. గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ శాచ్ వొడాఫోన్ ఐడియాపై తాజాగా నివేదికను విడుదల చేసింది. బ్రోకరేజ్ అంచనాల ప్రకారం రానున్న కాలంలో టెలికం స్టాక్ ధర 83శాతం భారీ క్షీణతను చూడొచ్చని వెల్లడించింది. అంటే రానున్న కాలంలో స్టాక్ ఒక్కోటి రూ.2.5స్థాయికి చేరుకోవచ్చని చెప్పింది. ఈ నివేదిక తర్వాత స్టాక్ ధర ఇంట్రాడేలో దాదాపు 12 శాతం క్షీణతను చూసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు ఇతర ప్రత్యర్థుల కంటే విలువలో అత్యధికంగా 24 సార్లు అధికంగా ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. వొడాఫోన్ ఐడియా బలహీనమైన వృద్ధి, తక్కువ మార్జిన్లు, సహచరులతో పోలిస్తే తక్కువ బలమైన బ్యాలెన్స్ షీట్ కారణంగా ఈ ప్రీమియం కోసం బ్రోకరేజ్ సంస్థ ఎటువంటి సమర్థనను చూడలేదు. అయితే కంపెనీలో ఇటీవలి మూలధన వృద్ధి సానుకూలంగా ఉందని, అయితే దాని మార్కెట్ వాటా క్షీణతను ఆపడం అసాధ్యమని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది. గోల్డ్‌మాన్ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో మార్కెట్ వాటాలో 300 బేసిస్ పాయింట్లు తగ్గుదలని అంచనా వేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.